ninadam.in
# నినాదం
నిఖార్సైన జర్నలిజం

శనివారం
1.11.2025
సంపుటి : 22
సంచిక : 40
పేజీలు : 12 + 24
వెల : రూ. 6/-

Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Warangal, Nizamabad, Nalgonda, Mahabubnagar, Khammam, Karimnagar, Hyderabad, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## తిరుమలలో మరోమారు చిరుత కలకలం

### అప్రమత్తంగా ఉండాలని టిటిడి అధికారుల హెచ్చరిక



**తిరుమల:** తిరుమలలో మరోమారు చిరుత కలకలం రేపింది. దీంతో అప్రమత్తంగా ఉండాలని టిటిడి అధికారుల హెచ్చరిక చేశారు. తిరుమల శ్రీవారి మెట్టు మార్గంలో చిరుతపులి సంచారం కలకలం రేపింది. శ్రీనివాసమం గాపురం నుంచి తిరుమలకు వెళ్లే మార్గంలో ఇది కనిపించింది. 150వ మెట్టు వద్ద రోడ్డు దాటుతున్న చిరుతను చూసి భక్తులు కేకలు వేశారు. ➤ 2వ పేజిలో..

### తుపాన్ గురించి మాట్లాడే

# అర్హత లేదు

- విపత్తు పరిశీలన అంటే రెడ్ కార్పెట్ వేసుకుని తిరగడం కాదు
- జగన్‌కు ఘాటు సమాధానం ఇచ్చిన మంత్రి గొట్టిపాటి



**అమరావతి, (నినాదం):** మొంథా తుఫాన్ బాధితుల గురించి మాట్లాడే.. అర్హత మాజీ సీఎం జగన్‌కు లేదని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ విమర్శించారు. విపత్తు పరిశీలన అంటే రెడ్ కార్పెట్ వేసుకుని తిరిగిన జగన్‌కు ఏం తెలుస్తుందని ఎద్దేవా చేశారు. తుఫాను వల్ల పెద్ద ఎత్తున ప్రాణ నష్టం జరగలేదన్నది జగన్ బాదేమో అని ఘాటు వ్యాఖ్యలు చేశారు. ముందస్తు చర్యల్లో భాగంగా సీఎం చంద్రబాబు సూచనల మేరకు విద్యుత్ శాఖ అప్రమత్తమైందని గొట్టిపాటి తెలిపారు. తుఫాన్ సమయంలో ఏ ఒక్కరికీ ప్రాణ నష్టం జరగకూడదనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేసిందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. దాదాపు 1500 మంది విద్యుత్ శాఖ సిబ్బందిని ముందస్తు చర్యల్లో భాగంగా ప్రభావిత ప్రాంతాలకు పంపించినట్లు పేర్కొన్నారు.

## సభ్య సమాజం తలదించుకునేలా...!

- మరో కొడుకుతో సంసారం కోసం కోడలిపై ఒత్తిడి
- ఇంట్లోనే నిర్బంధించి చిత్రహింసలు
- పోలీసుల రంగప్రవేశంతో గుట్టు బట్టబయలు




**ఏలూరు:** సభ్యసమాజం తలదించుకునేలా చేసిందో కుటుంబం. భార్యా, భర్తల బంధానికి విలువ లేదా అని అనిపించేలా వ్యవహరించింది. ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెంలో ఓ మహిళను అత్తింటి వాళ్లు వేధించిన తీరు తెలిస్తే మాత్రం షాక్ అవ్వాల్సిందే. జంగారెడ్డిగూడెంలో అమానుష ఘటన చోటు చేసుకుంది. భర్త సోదరుడిని సుఖ పెట్టాలని వివాహితను అత్తామామలు, తోడికోడలు వేధింపులకు గురిచేసారు. రెండేళ్ల క్రితం రంజిత్ కుమార్ అనే వ్యక్తితో మహిళకు వివాహం జరిగింది. వీరికి ఏడాది కొడుకు ఉన్నాడు. ➤ మిగతా 2వలో..

# చరిత్ర సృష్టిద్దాం రండి

### పటేల్ భారత్ చరిత్ర సృష్టించారు - జయంతి వేడుకల్లో ప్రధాని మోడీ



**గాంధీనగర్:** చరిత్ర రాయడంలో సమయం వృథా చేయకూడదని, దానిని సృష్టించాలని సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ విశ్వసించారని, అందుకే ఆయన దేశాన్ని ఏకం చేశారని ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. దానికి తగ్గట్టే భారతదేశాన్ని ఏకంచేసి ఆయన చరిత్ర సృష్టించారని మోడీ కొనియాడారు. గుజరాత్‌లో ఐక్యతా విగ్రహం వద్ద పటేల్ 150వ జయంతి వేడుకల్లో ప్రధాని మోడీ పాల్గొని ప్రసంగించారు.స్వాతంత్య్రం తర్వాత 550 సంస్థానాలను ఏకం చేసి అసాధ్యమైన పనిని సుసాధ్యం చేశారు. ఆయనకు ఏక్ భారత్, శ్రేష్ఠ భారత్ దార్శనికత అత్యంత ముఖ్యమైంది. దానిని మేం సమర్థిస్తాం అని అన్నారు. స్వాతంత్య్ర, గణతంత్ర దినోత్సవాల మాదిరిగానే ఏక్తా దివస్‌ను జరుపుకొంటున్నాం. భారతీయులంతా ఐక్యంగా ఉండాల్సిన అవసరం ఉంది. విభజన శక్తులకు దూరంగా ఉండాలి. దేశ సమగ్రతకు ➤ 2వ పేజిలో..

## నిర్దిష్ట లక్ష్యాలకు అనుగుణంగా

# అమరావతి



- సకాలంలో నిర్మాణాలు పూర్తి కావాల్సిందే
- నిర్మాణ పనుల్లో నాణ్యతతో పాటు, వేగం పెంచాలి
- రిటర్నబుల్ ప్లాట్ల రిజిస్ట్రేషన్లపై రైతులకు వెంటనే న్యాయం
- సిఆర్‌డిఎపై సమిక్షలో సిఎం చంద్రబాబు దిశానిర్దేశం

రాజధాని నిర్మాణ పనులు జాప్యం లేకుండా జరగాలని, నిర్దేశించుకున్న లక్ష్యానికి నిర్మాణాలు పూర్తి కావాలని సీఎం చంద్రబాబు అన్నారు. ఉండవల్లిలోని క్యాంపు కార్యాలయంలో సీఆర్డీఏపై సీఎం సమీక్ష నిర్వహించారు. నిర్దిష్ట సమయంలోగా భవనాల పనులు పూర్తి చేయాల్సిందేనని స్పష్టం చేశారు. నిర్మాణ పనుల్లో వేగంతోపాటు నాణ్యతా ప్రమాణాలు పక్కాగా పాటించాలన్నారు. పనుల పురోగతిపై 15 రోజులకు ఒకసారి సమీక్ష నిర్వహిస్తానన్నారు. రిటర్నబుల్ ప్లాట్ల రిజిస్ట్రేషన్లపై రైతులకు ఇబ్బందులు రాకూడదని తెలిపారు. ఇంకా 2,471 మంది రైతులకు రిజిస్ట్రేషన్ చేయాల్సి ఉందని అధికారులు తెలిపారు.

**అమరావతి, (నినాదం):** సాంకేతిక, రైతుల వ్యక్తిగత అంశాల వల్ల రిజిస్ట్రేషన్లు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. త్వరలోనే రాజధాని రైతులతో సమావేశమవుతానని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు తెలిపారు. రాజధానిలో పచ్చదనం, సుందరీకరణ, పరిశుభ్రతకూ ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. రాజధానిలో గార్డెనింగ్, బ్యూటిఫికేషన్‌లో రాజీ పడొద్దన్నారు. ప్రైవేట్ సంస్థల నిర్మాణాలు కూడా ఐకా నిక్ మోడల్‌లో ఉండేలా చూడాలని సూచించారు. అమరా వతికి వరల్డ్‌క్లాస్ సిటీలుక్ రావాలంటే హైరైజ్ బిల్డింగులు ఉండా లని, ఆ దిశగా నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. కొన్ని సంస్థలు.. వర్క్ ఫోర్స్.. మెషినరీ.. పూర్తి స్థాయిలో కేటాయిం చలేదన్నారు.. ఇలా ఉన్న సంస్థలు తమ పనితీరు మెరుగు పరుచు కోవలని సూచించారు.. ఇక, రిటర్నబుల్ ప్లాట్ల విషయంలో రైతులను ఇబ్బంది పెట్టవద్దని స్పష్టం చేశారు సీఎం చంద్రబాబు.. త్వరలో రాజధాని రైతులతో సమావేశం అవ్వనున్నట్టు వెల్లడించారు.. రాజధాని రైతులతో త్వరలో సమావేశం అవుతా.. రైతులను ఇబ్బంది పెట్టవద్దని స్పష్టం చేశారు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.. కాగా, గతంలో అమరావతిలోని సీఆర్డీయే కార్యాల యాన్ని ప్రారంభించిన సమయంలో రైతులతో సమావేశమైన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతులు భూములిచ్చి రాజధాని నిర్మాణానికి సహకరించారని గుర్తు చేసిన విషయం విదితమే.. ఇక, రాజధాని రైతులకు రిటర్నబుల్ ప్లాట్ల కేటాయింపు.. వాటి రిజిస్ట్రేషన్ విషయంలో.. కొందరు పనిగట్టుకుని తప్పుడు ప్రచారం చేస్తున్నారని.. సోషల్ మీడియాలో ప్రభుత్వంపై ఇష్టమైన రీతిలో పోస్టులు పెడుతున్నారని.. ఈ మధ్యే మంత్రి నారాయణ మండిపడ్డారు.. రైతులకు న్యాయం చేస్తామని.. వీలైనంత త్వరలో వారికి రిటర్నబుల్ ప్లాట్లు ఇస్తాం మని మంత్రి నారాయణ స్పష్టం చేసిన విషయం విదితమే..

### తుఫాన్ బాధితులందరికీ

## తక్షణ సాయం



కాకినాడ జిల్లా కలెక్టర్, అధికారుకు పవన్ ఆదేశం

➤ మిగతా 2వలో..

### ఒంగోలు పట్టణ వ్యాపారుల

## లబోదిబో

వరదలతో పూర్తిగా కొట్టుకుపోయిన సరుకు

ఆదుకోవాలని ప్రభుత్వానికి వేడుకోలు



**ఒంగోలు, (నినాదం):** మొంథా తుపాను ప్రభావంతో కురిసిన భారీ వర్షాలు ఉమ్మడి ప్రకాశం జిల్లాను అతలాకుతలం చేశాయి. అన్నదాతలతో పాటు, సామాన్యులు కూడా దెబ్బతిన్నారు. ముఖ్యంగా వీధి వ్యాపారుల అవస్థలు చెప్పలేం. ఒక్కొక్కరిదీ ఒక్కో దీనగాధగా ఉంది. చిరు వ్యాపారులను తుఫాన్ వర్షం నిలువునా ముంచింది. జిల్లా కేంద్రం ఒంగోలు నగరంలో ➤ మిగతా 2వలో..

### ఏపిలో ఎన్టీఆర్ వైద్యసేవలు

# పునరుద్ధరణ

- మంత్రి సత్యకుమార్‌తో చర్చలు సఫలం
- తక్షణం 250 కోట్లు విడుదలకు అంగీకారం



**అమరావతి, (నినాదం):** ప్రైవేటు ఆస్పత్రుల అసోసియేషన్‌తో ఏపీ ప్రభుత్వం జరిపిన చర్చలు సఫలమయ్యాయి. ఆందోళన విర మించిన యాజమాన్యాలు.. రాష్ట్ర వ్యాప్తంగా ఎన్టీఆర్ వైద్యసేవల పునరుద్ధరణకు అంగీ కారం తెలిపాయి. వెంటనే మరో రూ.250 కోట్ల బకాయిల చెల్లింపునకు ప్రభుత్వం అంగీకరించింది. ప్రైవేటు ఆస్పత్రుల అసోసి యేషన్ ప్రతినిధులతో ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ శుక్రవారం సమావే శమయ్యారు. నవంబర్ చివరికల్లా పెండింగ్ బకాయిలు మొత్తం ఒకే విడతలో చెల్లిస్తామని హామీ ఇచ్చారు. బకాయిల చెల్లింపుపై మంత్రి స్పష్టమైన హామీ ఇవ్వడంతో వైద్యసే వల పునరుద్ధరణకు యాజమాన్యాలు అంగీకరిం చాయి. బకాయిలు చెల్లించాలన్న డిమాండ్‌తో గత 20 రోజులుగా ప్రైవేట్ నెట్‌వర్క్ ఆసు పత్రులు సమ్మె చేస్తున్నాయి. ప్రభుత్వం ప్రాథమి కంగా రూ.250 కోట్ల బకాయిలు విడుదల చేసింది. దశల వారీగా మిగిలిన బకాయిలూ చెల్లిస్తామని ప్రకటించింది. అయినా సమ్మె కొనసాగించడంతో మొత్తం బకాయిలు వన్ టైం ➤ మిగతా 2వలో..

### కృష్ణానదిలో పెరుగుతున్న

## వరద ప్రవాహం

ప్రజలను అప్రమత్తం చేసిన అధికారులు



**విజయవాడ, (నినాదం):** కృష్ణానదిలో వరద ప్రవాహం గంట గంటకు పెరుగుతోంది. ప్రకాశం బ్యారేజ్ వద్ద ప్రస్తుతం ఇన్‌ఫ్లో, ఔట్‌ఫ్లో రెండూ సమానంగా ఉండి భారీ నీటి ప్రవాహం కొనసాగుతోంది. తాజా వివరాల ప్రకారం, ➤ మిగతా 2వలో..

### చిత్తూరు మేయర్

# దంపతుల హత్య

### దోసులకు ఉరిశిక్ష విధిస్తూ కోర్టు సంచలన తీర్పు



**చిత్తూరు, (నినాదం):** చిత్తూరు మేయర్ కఠారి అనురాధ, మోహన్ దంపతుల హత్య కేసులో కోర్టు సంచలన తీర్పు వెలువరించింది. ఐదుగురు దోషులకు ఉరిశిక్ష ఖరారు చేస్తూ తీర్పు వెలువరించింది. సుమారు పదేళ్ల క్రితం 2015 నవంబరు 17న అప్పటి చిత్తూరు మేయర్ కఠారి అనురాధ, మోహన్ దంపతుల హత్య జరిగింది. నగర పాలక సంస్థ కార్యాలయంలోనే ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ కేసులో ఐదుగురు నిందితుల ప్రమేయం ఉందని చిత్తూరులోని ➤ మిగతా 2వలో..

# చంద్రబాబును చూసి నేర్చుకో

- తుఫాన్ సమయంలో ఇలాగేన వ్యవహరించేది
- గతంలో ఇస్తామన్న సాయం ఎందుకు ఇవ్వలేదు
- మైనార్టీ ఓట్లకోసమే అజార్‌కు పదవి
- బిజెఎల్‌పి నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి విమర్శలు

**హైదరాబాద్, (నినాదం):** తెలంగాణ రాష్ట్రమంతా మొంథా తుఫాన్‌లో అల్లకల్లోలం అవుతోందని.. ఈ క్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి ఏం చర్యలు చేపట్టారని బీజేపీ శాసనసభాపక్షనేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి ప్రశ్నించారు. మొంథా తుఫాన్ చర్యలపై ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడిని చూసి రేవంత్‌రెడ్డి నేర్చుకోవాలని ఎద్దేవా చేశారు. తెలంగాణలో ఏప్రిల్, మేలో కూడా అకాల వర్షాలు కురిశాయని.. ఆ సమయంలో పంట నష్టం జరిగితే సీఎం రేవంత్‌రెడ్డి రూ. 10 వేలు పరిహారం ఇస్తామని చెప్పారని.. ఇంకా ఎందుకు ఇవ్వలేదని నిలదీశారు. కేవలం పేపర్ స్టేట్‌మెంట్ మాత్రమే ఇస్తున్నారని.. ఆచరణలోకి ఎందుకు తీసుకురావడం లేదని ప్రశ్నల వర్షం కురిపించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని బీజేపీ కార్యాలయంలో మహేశ్వర్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. తుఫాను, వర్షం తదితర విపత్కర పరిస్థితులపై అధికారులతో లెక్కలు తెప్పించుకోవడం.. తర్వాత గాలికి వదిలేయడం రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి పరిపాటిగా మారిందని విమర్శించారు. రేవంత్‌రెడ్డి సీఎం అయ్యాక.. ఎన్ని ఎకరాలకు పరిహారం ఇచ్చారో శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రజలని, రైతులని ఆదుకోవాలనే ఆలోచన రేవంత్‌రెడ్డికి అయ్యారు. తడిసిన ధాన్యంతో కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఎంత దుర్మార్గమైన పాలన జరుగుతుందో ఇంత కంటే నిదర్శనం ఏం కావాలని ప్రశ్నించారు. మొసలి కన్నీళ్లు కార్చి.. గాలి మోటార్లలో సీఎం రేవంత్‌రెడ్డి తిరుగుతున్నారని ఆక్షేపించారు ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి. జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికలో ➤ మిగతా 2వలో..



# తెలంగాణ రైతులపై మొంథా దెబ్బ



- కొట్టుకు పోయిన కల్లాల్లో ఆరబోసిన ధాన్యం
- కోయని వరి చేలన్నీ నీట మునిగన దృశ్యం
- గోడదెబ్బ..చెంపదెబ్బలా రైతుల పరిస్థితి

**వరంగల్/కరీంనగర్, (నినాదం):** మొంథా తుఫాన్ ప్రభావంతో తెలంగాణ వ్యాప్తంగా రైతులు తీవ్రంగా నష్టపోయారు. పలుచోట్ల ఆరబోసిన ధాన్యం కొట్టుకుపోయింది. అలాగే పలుచోట్ల పంటలు నీట మునిగాయి. గోడదెబ్బ చెంపదెబ్బలా రైతుల పరిస్థితి దయనీయంగా ఉంది. ప్రభుత్వానికి అందిన వ్యవసాయ శాఖ ప్రాథమిక నివేదిక ప్రకారం.. రాష్ట్రవ్యాప్తంగా సుమారు ఐదు లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయి.పంజా విసిరిన మొంథా తుఫాన్ దాటికి తల్లడిల్లుతున్న అన్నదాతలను, నిరాశ్రయులను ప్రభుత్వం ఆదుకోవాలని మండల ప్రజలు అర్థిస్తున్నారు. మూడు, నాలుగు నెలలు కష్టపడి పెంచి పెద్ద ➤ మిగతా 2వలో..

## తిరుమలలో మరోమారు చిరుత కలకలం

సులభ్ కార్మికుల సమాచారంతో అటవీ శాఖ అధికారులు ఘటనా స్థలికి చేరుకున్నారు. చిరుత సంచారం ఉన్నట్లు నిర్ధారించారు. భద్రతా చర్యల్లో భాగంగా 800వ మెట్టు వద్ద, శ్రీవారి మెట్టు ప్రారంభ ప్రాంతంలో భక్తులను తాత్కాలికంగా నిలిపివేశారు. ప్రస్తుతం భక్తులను 100-150 మందిని గుంపులుగా మాత్రమే అనుమతిస్తున్నారు. అటవీ అధికారులు చిరుతను గుర్తించేందుకు ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. భక్తులు జాగ్రత్తగా ఉండాలని.. సిబ్బందితో సమన్వయం చేసుకుని మెట్టు మార్గం ద్వారా తిరుమల చేరాలని సూచించారు. చిన్నపిల్లలను చేత పట్టుకొని వెళ్లాలన్నారు.

## ఎపిలో ఎన్టీఆర్ వైద్యసేవలు పునరుద్ధరణ

సెటిల్‌మెంట్ కింద నవంబర్ చివరికల్లా చెల్లించాలని నిర్ణయించింది. మొత్తంగా ప్రభుత్వ ఆస్పత్రుల అసోషియేషన్‌తో రాష్ట్ర ప్రభుత్వం జరిపిన చర్చలు సఫలమయ్యాయి. ఈ క్రమంలో సమ్మె విరమించాలని ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ కింద ఉన్న స్పెషాలిటీ ఆసుపత్రుల అసోసియేషన్ నిర్ణయించింది. వైద్య సేవా పథకం కింద సేవలన్నింటినీ పున: ప్రారంభిం చాలని నిర్ణయించినట్లు అసోసియేషన్ ప్రకటించింది. నవంబర్ 15లోపు 250 కోట్ల రూపాయలు విడుదల చేసేందుకు ప్రభుత్వం అంగీకరిం చిందని అసోషియేషన్ వెల్లడించింది. అన్ని బకాయిల పరిష్కారానికి ఒకేసారి సెటిల్‌మెంట్ విధానానికి ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చిందని పేర్కొంది. ఈ నిర్ణయాలు ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంలో ఆరోగ్య వ్యవస్థను మరింత బలోపేతం చేస్తాయని అసోసియేషన్ పేర్కొంది. ఈ మేరకు ఏపీ స్పెషాలిటీ ఆసుపత్రుల అసోసియేషన్ ప్రకటనను విడుదల చేసింది. తమ సమస్యల పరిష్కారానికి చొరవ చూపిన సీఎం చంద్ర బాబు, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, ట్రస్ట్ వైస్ ఛైర్మన్ సుధాకర్, ఆరోగ్య శాఖ ప్రధాన కార్యదర్శి, ఆర్థిక శాఖ ప్రధాన కార్య దర్శి, వైద్య సేవ ట్రస్ట్ సీఈవోకు అసోసియేషన్ కృతజ్ఞతలు తెలియజేసింది.

## కృష్ణానదిలో పెరుగుతున్న వరద ప్రవాహం

బ్యారేజ్ వద్ద ఇన్‌ఫ్లో, ఔట్‌ఫ్లో రెండూ 5,38,867 లక్షల క్యూసెక్కులుగా నమోదయ్యాయి. పరిస్థితిని సమీక్షిస్తున్న అధికారులు రెండవ ప్రమాద హెచ్చరిక జారీ చేసే అవకాశం ఉందని సూచించారు. విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ మాట్లాడుతూ, కృష్ణా నదిలో వరద ఉధృతి పెరుగుతున్న నేపథ్యంలో పరీవాహక ప్రాంతాల ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలి. పొంగిపొర్లే వాగులు, కాలువలు దాటే ప్రయత్నం చేయరాదు. లోతట్టు ప్రాంత ప్రజలు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కృష్ణా నది పరివాహక ప్రాంతాల్లో వాగులు, వంకలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. ముఖ్యంగా గుంటూరు, కృష్ణా, నంద్యాల జిల్లాల్లో రోడ్డు రవాణా అంతరాయాలు చోటుచేసుకుంటున్నాయి. అధికారులు వరద ప్రభావిత మండలాల్లో ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలను సిద్ధంగా ఉంచారు. వాతావరణ శాఖ హెచ్చరికల ప్రకారం, వచ్చే 24 గంటల్లో కూడా కృష్ణా పరివాహక ప్రాంతాల్లో మోస్తరు నుండి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున వరద పరిస్థితి కొనసాగవచ్చని అంచనా వేస్తున్నారు. ప్రజలు అధికారుల సూచనలు పాటించి, అప్రమత్తంగా ఉండాలని విపత్తుల నిర్వహణ విభాగం విజ్ఞప్తి చేసింది.

## తుపాన్ గురించి మాట్లాడే అర్హత లేదు

నష్టం జరిగిన 24 గంటల్లోనే విద్యుత్ వ్యవస్థను పునరుద్ధరించామని తెలిపారు. దాదాపు 13వేల విద్యుత్ స్తంభాలు, 3 వేల కిలోమీటర్ల మేర కండక్టర్లు, 3 వేల మేర ట్రాన్స్‌ఫార్మర్లు దెబ్బతిన్నాయని మంత్రి వెల్లడించారు. వ్యవసాయ, ఆక్వాకు సంబంధించి వాలిపోయిన విద్యుత్ స్తంభాలు వంటివి మరో 48 గంటల్లో పునరుద్ధరించేందుకు చర్యలు చేపడుతున్నట్లు మంత్రి రవికుమార్ తెలిపారు. కొన్ని చోట్ల గాలుల వేగం ఎక్కువగా ఉన్నందునే విద్యుత్ సరఫరాను నిలిపివేసినట్లు చెప్పారు. తుఫాన్ సమయంలో విద్యుత్ సిబ్బంది కూడా ప్రాణాలు పణంగా పెట్టి నిర్విరామంగా పని చేశారని గుర్తు చేశారు. ఈ మేరకు ప్రతీ ఒక్క విద్యుత్ సిబ్బందికి మంత్రి గొట్టిపాటి రవికుమార్ మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేశారు.

## సభ్య సమాజం తలదించుకునేలా...!

అయితే గత కొన్ని రోజులు ఓ విషయంపై అత్తమామలతో పాటు తోటి కోడలు కూడా మహిళను చిత్రహింసలు పెడుతున్నారు. భర్త సోదరుడితో మరొక వారసుడికి జన్మనివ్వాలంటూ ఇబ్బందులకు గురిచేస్తున్న పరిస్థితి. అయితే ఇందుకు వివాహిత ఒప్పుకోలేదు. దీంతో ఆగ్రహం వ్యక్తం చేసిన అత్తింటి వాళ్లు.. వివాహితను దాదాపు 10 రోజులు గదిలో నిర్బంధించారు. మహిళతో పాటు ఏడాది కొడుకును కూడా గదిలో బంధించారు. బంధించిన గదికి కరెంట్ , బాత్రూమ్, త్రాగు నీరు , తిండి లేకుండా అత్తింటి వారు అతి దారుణంగా ప్రవర్తించారు. మహిళకు జరుగుతున్న అన్యాయంపై హ్యూమన్ రైట్స్ స్టేట్ వైస్ చైర్ పర్సన్ మండెం లక్ష్మి, సభ్యులకు సమాచారం అందింది. బాధితురాలికి మద్దతు తెలుపుతూ ఇంటి ముందు మహిళా సంఘాలు టెంట్ వేసి నిరసనకు దిగాయి. సమాచారం అందిన వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని కుటుంబసభ్యులను పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## తుఫాన్ బాధితులందరికీ తక్షణ సాయం

**అమరావతి:** మొంథా తుఫానుతో నష్టపోయిన ప్రతి ఒక్కరికీ న్యాయం చేయాలని అధికారులకి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ దిశానిర్దేశం చేశారు. కాకినాడ జిల్లా కలెక్టర్, వివిధ శాఖల అధికారులతో ఏపీ సచివాలయంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పవన్ కల్యాణ్ శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తుఫాను అనంతర ఉపశమన చర్యలపై అధికారులకి కీలక ఆదేశాలు జారీ చేశారు డిప్యూటీ సీఎం. కాకినాడ జిల్లా పరిధిలో పంట నష్టం, ఆస్తి నష్టం అంచనాలని పకడ్బందీగా రూపొందించాలని మార్గనిర్దేశర చేశారు. అలాగే, పిఠాపురం నియోజకవర్గంలో వరద ప్రభావిత పరిస్థితిపై ఆరా తీశారు పవన్ కల్యాణ్. కాకినాడ జిల్లా తీర ప్రాంత గ్రామాల రక్షణపై బృహత్ ప్రణాళిక రచించాలని సూచించారు. పంట నష్టపోయిన ప్రతి రైతుకీ న్యాయం జరగాలని ఆదేశించారు. ఏలేరు కాలువ గట్టు పటిష్ఠతకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని ఆజ్ఞాపించారు. మల్లవరం పత్తి రైతులకు న్యాయం చేయాలని పవన్ కల్యాణ్ సూచించారు.

## మొంథా తుపాన్‌తో రూ.5,244 కోట్ల మేర నష్టం

కేంద్రానికి రాష్ట్రప్రభుత్వం నివేదిక అందచేత

అమరావతి: ఏపీలో 'మొంథా' తుపాను బీభత్సంతో వాటిల్లిన నష్టంపై కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమిక నివేదిక అందించింది. మొత్తం రూ.5,244 కోట్ల మేర నష్టం వాటిల్లినట్లు వెల్లడించింది. తుపాను ప్రభావిత ప్రాంతాల పరిశీలనకు కేంద్ర బృందాలను పంపాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రానికి తక్షణ సాయం చేయాలని కోరారు. 249 మండలాల పరిధిలో 1,434 గ్రామాలు, 48 పట్టణాలపై తుపాను ప్రభావం పడినట్లు ప్రాథమిక నివేదికలో పేర్కొన్నారు.

# ప్రపంచ పర్యాటక కేంద్రంగా ఎపి

### 4నుంచి 6 వరకు లండన్ పర్యటన - రాష్ట్ర మంత్రి కందుల దుర్గేష్ వెల్లడి

**అమరావతి:**ప్రపంచ పర్యాటక యవనికపై ఏపీని నిలబెడుతామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి కందుల దుర్గేష్ వ్యాఖ్యానించారు. నవంబరు 4వ తేదీ నుంచి 6 వ తేదీ వరకు లండన్ లో పర్యటిస్తున్నట్లు తెలిపారు. నవంబర్ 2వ తేదీన లండన్ పర్యటనకు బయలు దేరుతున్నట్లు చెప్పుకొచ్చారు. వరల్డ్ ట్రావెల్ మార్కెట్ (డబ్ల్యూటీఎం)-2025 ప్రదర్శనలో పాల్గొంటున్నట్లు వివరించారు. లండన్ పర్యటనలో 30 మంది విదేశీ ప్రతినిధులతో ఏపీ పర్యాటక రంగ అభివృద్ధిపై చర్చలు జరుపుతామని వెల్లడించారు మంత్రి కందుల దుర్గేష్. శుక్రవారం మీడియాతో మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడారు. ఏపీని ప్రపంచ పర్యాటక గమ్యస్థానంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా విదేశీ పర్యటన ఉంటుందని పేర్కొన్నారు. డబ్ల్యూటీఎం వేదికగా ఏపీ స్టాల్‌ను ఏర్పాటు చేసి రాష్ట్ర పర్యాటక ప్రదేశాలకు ప్రాచుర్యం కల్పిస్తామని తెలిపారు. లండన్ పర్యటనలో భాగంగా పలు దేశాల్లో పర్యాటక రంగం ఎలా అభివృద్ధి చెందుతున్నదో అధ్యయనం చేస్తామనిపేర్కొన్నారు మంత్రి కందుల దుర్గేష్. ఏపీ పర్యాటకానికి అంతర్జాతీయ స్థాయి గుర్తింపు తీసుకువచ్చేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పుకొచ్చారు. ఏపీకి ప్రపంచ వ్యాప్తంగా ఉన్న పర్యాటకులు పెద్ద సంఖ్యలో రాష్ట్రానికి తరలి వచ్చేందుకు కృషి చేస్తామని వివరించారు. ఏపీ పర్యాటక రంగాన్ని విశ్వవ్యాప్తం చేయడం వల్ల విదేశీ పర్యాటకుల తాకిడి పెరిగి పర్యాటక రంగం అభివృద్ధి చెందుతుందని ఉద్ఘాటించారు. తద్వారా ఏపీలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు సైతం పెరుగుతాయని భావిస్తున్నామని మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు.

## ఏ శాఖ ఇచ్చినా సంతోషమే

- మంత్రి పదవి ఇచ్చినందుకు కృతజ్ఞతలు
- తనపై ఆరోపణలు ఏవీ రుజువు కాలేదు
- కిషన్ రెడ్డికి నా గురించి సరిగా తెలియదు
- మీడియాతో మంత్రి అజారుద్దీన్

**హైదరాబాద్:** మంత్రిగా తనకు అవకాశం దక్కినందుకు చాలా సంతోషంగా ఉందని అజారుద్దీన్ అన్నారు. ఈ మేరకు కాంగ్రెస్ అధిష్ఠానానికి, సీఎం రేవంత్‌రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన అనంతరం మీడియాతో అజారుద్దీన్ మాట్లాడారు. భాజపా, భారత రాష్ట్ర సమితి నేతలు తనపై చేస్తున్న విమర్శలపై స్పందించారు. నాపై వచ్చినవన్నీ ఆరోపణలు మాత్రమే. భాజపా, భారత రాష్ట్ర సమితి నేతల విమర్శలు సరైనవి కావు. నా గురించి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి పూర్తిస్థాయి అవగాహన లేదు. నాపై ఉన్న ఒక్క కేసులోనూ నేరం రుజువు కాలేదు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ గెలుస్తుంది. మంత్రిగా నాకు అవకాశం కల్పించారు.. నాకు ఏ శాఖ ఇచ్చినా ఇబ్బంది లేదని అజారుద్దీన్ అన్నారు.తెలంగాణ మంత్రిగా కాంగ్రెస్ నేత అజారుద్దీన్ శుక్రవారం ప్రమాణస్వీకారం చేశారు. ఈ మేరకు అజారుద్దీన్‌తో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు హాజరయ్యారు. మంత్రివర్గంలో అజారుద్దీన్ చేరికతో తెలంగాణ కేబినెట్ మంత్రుల సంఖ్య 16కి చేరింది. అయినా తెలంగాణ కేబినెట్‌లో ఇంకా 2 బెర్తులు ఖాళీగా ఉన్న విషయం తెలిసిందే.. ఈ సందర్భంగా నూతన మంత్రి అజారుద్దీన్‌కి సీఎం రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపి మంత్రివర్గంలోకి ఆహ్వానం పలికారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు పట్టించుకోవాల్సిన అవసరం లేదని తేల్చి చెప్పారు. తనకు ఎవరి సర్టిఫికెట్ అవసరం లేదన్నారు. తన మంత్రి పదవికి, జూబ్లీహిల్స్ ఎన్నికలకు ముడి పెట్టొద్దని పేర్కొన్నారు. రెండింటినీ వేర్వురుగా చూడాలని కోరారు. తానేంటో ప్రజలందరికీ తెలుసని ధీమా వ్యక్తం చేశారు. తనకు ఏ శాఖ ఇచ్చినా న్యాయం చేస్తానని అజారుద్దీన్ స్పష్టం చేశారు. మంత్రి వర్గ విస్తరణపై గత కొన్ని రోజులుగా ఏఐసీసీలో కసరత్తు జరిగింది. ప్రస్తుతం రాష్ట్ర కేబినెట్‌లో 15 మంది ఉండగా.. మరో ముగ్గురికి మంత్రి పదవులు ఇచ్చేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అయితే.. రాష్ట్రంలో ఎప్పుడు కేబినెట్ ఏర్పడినా.. ముస్లిం మైనార్టీకి ఒక మంత్రి పదవి ఉండేది. కాంగ్రెస్ పార్టీ తరఫున చాలా మంది ముస్లిం మైనార్టీలు ఎన్నికల్లో పోటీ చేసినప్పటికీ ఈసారి ఎక్కడా గెలవలేదు. దీంతో ఆ వర్గానికి చెందిన అజారుద్దీన్‌కు రాష్ట్ర ప్రభుత్వం కేబినెట్‌లో స్థానం కల్పించింది.

## తెలంగాణలో పలువురు ఐఎఎస్‌ల బదిలీ

హైదరాబాద్: తెలంగాణలో పలువురు ఐఏఎస్ అధికారులు బదిలీ అయ్యారు. ఎనిమిది మంది ఐఏఎస్ అధికారుల్ని బదిలీ చేస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు ఉత్తర్వులు జారీ చేశారు. అభివృద్ధి సంక్షేమ పనుల అమలు విభాగం ప్రత్యేక కార్యదర్శిగా సైదులుకు అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు విడుదల చేసింది.ఫ్లాగ్‌షిప్ అభివృద్ధి, సంక్షేమ పనుల అమలు విభాగం ప్రత్యేక సీఎస్‌గా సవ్యసాచి ఘోష్ నియమితులయ్యారు. అలాగే, సంక్షేమశాఖ ప్రత్యేక సీఎస్‌గానూ ఆయన కొనసాగనున్నారు. గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి, కమిషనర్‌గా అనితా రామచంద్రన్‌కు అదనపు బాధ్యతలను ప్రభుత్వం అప్పగించింది. రవాణాశాఖ కమిషనర్‌గా కె.ఇలంబర్తిని నియమించిన ప్రభుత్వం.. పశు సంవర్ధక శాఖ కార్యదర్శిగా అదనపు బాధ్యతలను ఆయనకు అప్పగించింది. మెట్రోపాలిటన్ అర్బన్ డెవలప్‌మెంట్ కార్యదర్శి బాధ్యతలు సీఎస్ వద్దే ఉంచింది. జీఏడీ కార్యదర్శిగా ఇ.శ్రీధర్‌కు అదనపు బాధ్యతలు ఇచ్చింది. టీజీ ఆయిల్‌ఫెడ్ ఎండీగా యాస్మిన్ బాషాకు అదనపు బాధ్యతలు అప్పగించిన సర్కార్.. ఎస్సీ అభివృద్ధి శాఖ కమిషనర్‌గా జి.జితేందర్‌రెడ్డిని నియమించింది. అలాగే, ఎస్సీ సహకార సంస్థ ఎండీగా ఆయనకు అదనపు బాధ్యతలను అప్పగించింది.

### టీటీడీ పరకామణి చోరీ కేసుపై
## హైకోర్టులో విచారణ

**అమరావతి:** టీటీడీ పరకామణి చోరీ కేసు పై ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో శుక్రవారం విచారణ జరిగింది. ఈ క్రమంలో కౌంటర్ దాఖలు చేయాలని ప్రతివాదులకి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. న్యాయస్థానం నోటీసులు జారీ చేసిన వారిలో దేవాదాయ శాఖ ముఖ్యకార్యదర్శి, లీగల్ సర్వీసెస్ అథారిటి మెంబర్ సెక్రటరీ, తిరుపతి మండల లీగల్ సర్వీసెస్ అథారిటీ ఛైర్మన్, సీఐడీడీజీ, టీటీడీ ఈవో, సీవీఎస్ఓ, తిరుపతి వన్ టౌన్ పోలీస్‌స్టేషన్ ఎస్‌హెచ్ఓ, పరకామణి అప్పటి అసిస్టెంట్ విజిలెన్స్ సెక్యూరిటీ అధికారి సతీష్ కుమార్, నిందితుడు పీవీ రవికుమార్ ఉన్నారు. అయితే తదుపరి విచారణని నవంబరు 17వ తేదీకి న్యాయస్థానం వాయిదా వేసింది. పరకామణి చోరీ కేసులో లోక్ అదాలత్ ఇచ్చిన ఉత్తర్వుల చట్టబద్ధతను తేల్చే వ్యవహారాన్ని న్యాయమూర్తులు జస్టిస్ రఘునందనరావు, జస్టిస్ సుభేందులకు చీఫ్ జస్టిస్ అప్పగించారు. పరకామణి చోరీ కేసుపై రాజీ, ఇతర అంశాలపై తాను ఇచ్చిన ఉత్తర్వులను సీజే ముందు ఉంచాలని గతంలో సింగిల్ జడ్జ్ ఆదేశించిన విషయం తెలిసిందే.

### వరదలో కొట్టుకుపోయిన
## యువతి మృతదేహం లభ్యం
### కన్నీరుమున్నీరైన కుటుంబ సభ్యులు

**జనగామ:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మొంథా తుపాను ప్రభావంతో భారీ వర్షాలు కురిశాయి. కుండపోత వర్షాలతో రాష్ట్రం తడిసి ముద్దయింది. భారీ వరదలతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. కుంటలు, చెరువులు నిండిపోయి ఉధృతంగా ప్రవహించాయి. ఈ క్రమంలోనే జనగామ జిల్లా స్టేషన్‌ఘన్‌పూర్ మండలం తిమ్మంపేట శివారులో వరదల్లో గురువారం ప్రేమ జంట గల్లంతయ్యింది. బోళ్లమత్తడి వద్ద ప్రేమికులు బరిగెల శివకుమార్, బక్క శ్రావ్య బైక్‌తో సహా నీటిలో కొట్టుకుపోయారు. ప్రవాహంలో కొట్టుకుపోతున్న శివకుమార్ చెట్టు కొమ్మను పట్టుకుని బయటపడగా.. శ్రావ్య గల్లంతయ్యింది. వరదల్లో గల్లంతైన యువతి మృతదేహం శుక్రవారం లభ్యమయింది. జిల్లాలోని శంకర్ తండా సమీపంలోని కుంటలో శ్రావ్య మృతదేహాన్ని స్థానికులు గుర్తించారు. అక్కడికి చేరుకున్న పోలీసు అధికారులు.. మృతదేహాన్ని స్వగ్రామం దమన్నపేటకు తరలించారు. దీంతో ఆ గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది. ప్రియురాలి మృతితో ప్రియుడి రోదించిన తీరు అందరినీ కంటతడి పెట్టించింది. యువతి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు.

## కొట్టుకుపోయిన మొత్తం ధాన్యం
### ఆదుకోవాలంటున్న రైతాంగం

**కరీంనగర్:** సైదాపూర్ లో కురిసిన భారీ వాన రైతులకు కన్నీరు మిగిల్చింది. పట్టణంలోని ఎల్లమ్మ గుడి సమీపంలోని ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద రైతులు వడ్లు పోశారు. అయితే బుధవారం అర్ధరాత్రి వరకు భారీ వర్షం కురిసింది. దీంతో వెంకేపల్లి తుమ్మల చెరువు మత్తడి ఎక్కువ కావడంతో కట్టు కాలువలో ప్రవాహం పెరిగింది. వరద ఉధృతికి కట్టు కాలువ రెండు చోట్ల తెగిపోయింది. ఒక్కసారిగా వరద నీరు రావడంతో సైదాపూర్ కొనుగోలు కేంద్రం వద్ద పోసిన సుమారు 200 ట్రిప్పుల వడ్లు నీట మునిగాయి. ప్రవాహం ఎక్కువ కావడంతో పెద్ద మొత్తంలో వడ్లు కొట్టుకు పోయాయి. కాగా కట్టు కాలువ తెగడంతో వెంకేపల్లి, సైదాపూర్, జాగిరిపల్లి గ్రామాలలో వందలాది ఎకరాల్లో వరి పంట నీట మునిగింది. కట్టు కాలువ మమ్ముల్ని నట్టేట ముంచిందని రైతులు కన్నీటి పర్యంతమవుతున్నారు. పట్టణంలో 202 మిల్లి మీటర్ల వర్షం నమోదుకావడంతో కల్వర్టుల వద్ద వరద నీటికి సైదాపూర్-హుజురాబాద్ మధ్య రాకపోకలు నిలిచిపోయాయి.

# తెలంగాణ రైతులపై మొంథా దెబ్బ

చేసిన పొలాలు చేతికందే దశలో ఒక్క వర్షం అతలాకుతలం చేసింది. రెండు మూడు రోజుల్లో వరి కోయడానికి సిద్ధంగా ఉన్న రైతులను తుఫాను నిండా ముంచింది. కురిసిన భారీ వర్షంతో పొలాలు కింద పడిపోయి మడికట్లలో నీళ్లు నిలిచిపోయి గొలుసు మొత్తం వాలిపోయింది. ఎక్కడో చోట తప్ప దాదాపు అన్ని పొలాలు నేలవాలాయి. వరి కోయని రైతుల పరిస్థితి ఒకలా ఉంటే కోసిన రైతుల కన్నీటి వ్యథ మరో తీరు ఉన్నది. అమ్ముకునేందుకు కళ్ళాల్లో పోసి ఆరబోసిన తరుణంలో వర్షం రావడంతో తడిసి ముద్దయిపోయాయి. వర్షం వస్తుందన్న సమాచారంతో రాశులుగా పోసినప్పటికీ భారీ వర్షానికి తడిసి పోయాయి. మరోవైపు కల్లాల నుంచి నీళ్లు బయటకు పోలేని పరిస్థితుల్లో పూర్తిగా నీటిమట్ట మయ్యాయి. భారీ వర్షాలకు కుంటలు, వాగులు పొంగిపొర్లడంతో పలు గ్రామాలకు రాకపోకలు బంద్ అయ్యాయి. కల్వర్టులు ఉప్పొంగడంతో ఎక్కడి వారు అక్కడే నిలిచి పోయారు. అత్యధికంగా వరంగల్ జిల్లాలో పంట నష్టం చోటు చేసుకోగా, ఖమ్మం, సూర్యాపేట, నల్గొండ జిల్లాల్లోనూ రైతులు భారీగా నష్టపోయారు. తుఫాను కారణంగా ప్రధానంగా వరి, పత్తి పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. 2.80 లక్షల ఎకరాల్లో వరి పంట, 1.50 లక్షల ఎకరాల్లో పత్తి, 4 వేల ఎకరాల్లో మొక్కజొన్న, 3 వేల ఎకరాల్లో మిరప, వేల ఎకరాల్లో ఉద్యాన పంటలు దెబ్బతిన్నాయని వ్యవసాయశాఖ అధికారులు అంచనా వేశారు. రాష్ట్ర ప్రభుత్వం నష్టపరిహారంపై సమగ్ర నివేదిక సిద్ధం చేసేందుకు సూచనలు జారీ చేసినట్లు సమాచారం. మరోవైపు.. మొంథా తుఫాను ఎఫెక్ట్ తో ఆర్ అండ్‌బీ రోడ్లు 334 లోకేషన్స్‌లో 230 కి.మీ దెబ్బతిన్నాయని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. రోడ్లు భవనాలు శాఖ పూర్తి అప్రమత్తంగా ఉందని వెల్లడించారు. దెబ్బతిన్న, కోతకు గురైన రోడ్లు, బ్రిడ్జిలు,కాజ్‌వేల తాత్కాలిక పునరుద్ధరణకు సుమారు రూ. 7కోట్లు, శాశ్వత పునరుద్ధరణకు రూ. 225 కోట్ల వరకు ఖర్చు అవుతుందని అధికారులు అంచనాలు రూపొందించినట్లు స్పష్టం చేశారు. తుఫాన్ వల్ల అకాల వర్షాలతో ఉమ్మడి నల్గొండ వ్యాప్తంగా రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. వరి, పత్తి పంటలు పెద్ద ఎత్తున దెబ్బతిన్నాయని తెలిపారు. మొంథా తూఫాన్ హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం పై పంజా విసిరింది. రాష్ట్రం లోనే అత్యధికంగా బుధవారం 41.2 సెం.మీ. వర్షపాతం నమోదైంది. దీంతో భీమదేవరపల్లి మండలంలోని చెరువులు, వాగులు, వంకలు పొంగి పొర్లాయి. దాదాపు గ్రామాల్లోని అన్ని చెరువులు, కుంటలు నిండుకు న్నాయి. దశాబ్దాల క్రితం వరకు కూడా ముత్తారం చెరువు నిండ లేదని, ఇప్పుడే చెరువు నిండి మత్తడి పోస్తుందని గ్రామస్తులు చెబుతున్నారు.కొత్తపల్లిలో చెరువు తెగడంతో పోలీసులు, అధికారులు సహాయ సహకారాలు అందించారు. కాగా కొత్తకొండ చెరువు పెద్ద ఎత్తున మత్తడి పోయడంతో, చెరువు కట్ట తెగిపోయే ప్రమాదం ఉందని అధికారులు పర్యవేక్షిస్తున్నారు. చేతికొచ్చిన మరి పంట నీట మునిగిందని, కోసిన వరి ధాన్యం తడిసి ముద్దయిందని చాలా చోట్ల రైతులు కన్నీరు పెట్టుకున్నారు. మండలంలో సుమారు 6030 ఎకరాలు వరి పంట దెబ్బతిందని, 3290 మంది రైతులు రోడ్డున పడ్డారని వ్యవసాయ అధికారుల అంచనా.

కొత్తకొండ గట్లనర్సింగాపూర్, కొత్తకొండ మల్లారం గ్రామా ల్లో ప్రధాన రహదారులు తెగిపోవడంతో రాకపోకలు నిలిచిపోయాయి. యాభై ఏండ్ల తరువాత ఇంత స్థాయిలో వర్షం పడిందని స్థానికులు చెబుతున్నారు. బొల్లోనిపల్లి గ్రామం జలదిగ్బంధంలో ఉంది. దాదాపు 25 కుటుంబాల్లో ఇళ్లలోకి నీరు పెద్ద ఎత్తున చేరుకోవడంతో ప్రమాదం ఏర్పడింది. దీంతో పోలీసులు, రెవెన్యూ అధికారులు గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రం, ప్రభుత్వ పాఠశాలలో పునరావాసం కల్పించారు. తుఫాన్ దాటికి మండలంలో రెండు ట్రాన్స్‌పార్మర్స్, 26 విద్యుత్ స్తంభాలు దెబ్బతిన్నట్లు విద్యుత్ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. కొప్పూరులో ఒక ఆవు, రెండు దూడలు, మల్లారం గ్రామంలో రెండు ఆవులు మృతి చెందాయి. మండలంలోని 94 చెరువులు, కుంటలు ప్రమాదంలో ఉన్నట్లు రెవెన్యూ అధికారులు భావిస్తున్నారు. తిమ్మాపూర్ మండలంలోని రామకృష్ణ కాలనీ శివారులో కుంట కింద ఏర్పాటు చేసిన వెంచర్ వల్ల రైతుల పంట పొలాలు నీట మునిగాయి. వెంచర్ ఏర్పాటు చేసిన తర్వాత కుంట మత్తడి వెళ్లేందుకు చిన్న మోరీ లాగా ఏర్పాటు చేశారు. అయితే బుధవారం రాత్రి కురిసిన భారీ వర్షంతో వచ్చిన వరద వెళ్లేందుకు మార్గం లేకపోవడంతో సమీప పొలాలన్నీ మునిగిపోయాయి. దీంతో తీవ్ర స్థాయిలో నష్టం వాటిల్లినట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తిమ్మాపూర్ నుంచి పోరండ్ల, వచ్చునూర్ నుంచి జోగుండ్ల, పోలంపల్లి నుంచి మొగిలిపాలెం వెళ్లే రోడ్లలో వచ్చే వరద కల్వర్టుల వద్ద భారీగా వస్తున్నడంతో రాకపోకలు నిలిచిపోయాయి. ఈ నేపథ్యంలో హై లెవెల్ వంతెనలు ఏర్పాటు చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## ఒంగోలు పట్టణ వ్యాపారుల లబోదిబో

ఊహించని విధంగా భారీఎత్తున వరద నీరు ముంచెత్తడంతో తీవ్ర నష్టం వాటిల్లింది. కిరణా సామగ్రి విక్రయదారులు, దర్జీలు, తినుబండరాలు అమ్మేవారు, మోటారు మెకానిక్‌లు ఇలా చేతివృత్తులదారులందరూ తీవ్రంగా నష్టపోయారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని వారంతా విజ్ఞప్తి చేస్తున్నారు. అల్పపీడనం, అనంతరం మొంథా తుపాను ప్రభావంతో గత పది రోజులుగా కురిసిన భారీ వర్షాలతో వ్యాపారాలు అంతంతమాత్రంగా సాగాయి. వర్షాలకు జన సంచారం తగ్గి అమ్మకాలు సాగక చిరు వ్యాపారులకు పూట గడవని పరిస్థితి నెలకొంది. తొలుత ఎలాంటి వరద లేకపోవడంతో ఎప్పుడూ వచ్చే మాదిరి వరద నీరు వచ్చి పోతుందని పెద్దగా జాగ్రత్తలు తీసుకోలేదు. చాలామంది సామగ్రి సర్దుకోలేదు. చాలామంది దుకాణం ఒకచోట, నివాసం మరోచోట ఉండటంతో సామగ్రిని భద్రపరచుకోలేకపోయారు. భారీఎత్తున వరద నీరు చుట్టుముట్టేయడంతో దుకాణాల్లో నీరు చేరింది. దీంతో సామగ్రి పూర్తిగా తడిసిపోయి ఎందుకూ పనికిరాకుండాపోయాయి.వరదతో దుకాణంలో బురద మేటలు వేసిందని, దీంతో తీవ్రంగా నష్టపోయినట్లు వివరించారు. వస్తువులను తయారు చేసే చిన్న ఖార్ఖానాలను వరద నీరు ముంచెత్తడంతో వారంతా నష్టపోయారు. ప్రధానంగా ఒంగోలు నగరంలోని పోతురాజు కాలువను ఆనుకుని ఉన్న కాలనీల్లో చిరు వర్తకులకు తీవ్ర నష్టం ఎదురైంది. నష్టాన్ని పరిశీలించి తమకు సాయం చేయాలని వారంతా కోరుతున్నారు. ఒంగోలు నగరం మొంథా దెబ్బకు జలవిలయాన్ని సృష్టించంది. నగరం మొత్తం నీట మునిగింది. దీంతో చిన్నాచితక వ్యాపారాలు చేసేవారి సామాగ్రి నీట మునిగిపోవడం లేదా కొట్టుకుపోవడం జరిగింది. బలరాం కాలనీకి వెళ్లే దారిలో వంతెన వద్ద సమోసాలు హోల్‌సేల్‌గా విక్రయించే దుకాణంలో పిండి బస్తాలు తడిచిముద్దయి పనికి రాకుండాపోయాయి. ఇదే ప్రాంతంలో పాత సామగ్రి కొనుగోలు దుకాణంలోని మొత్తం సరకు కొట్టుకుపోయినట్లు వ్యాపారి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎప్పుడు వర్షం కురిసినా మోకాలి లోతున నీళ్లు వస్తుంటాయని, ఆమేర జాగ్రత్త పడతామని ఈసారి ఊహించని విధంగా వరద ముంచేసిందని ఓ కిరాణా వ్యాపారి వాపోయారు. ఇటీవల కాలంలో ఇంత వరద తామెప్పుడూ చూడలేదని పలువురు కన్నీటిపర్యంతమయ్యారు.

## చంద్రబాబును చూసి నేర్చుకో

మైనార్టీ ఓట్ల కోసం సీఎం రేవంత్‌రెడ్డి ఆడుతున్న ఆటని తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని చెప్పుకొచ్చారు. అజారుద్దీన్ క్రికెటర్‌గా మ్యాచ్ ఫిక్సింగ్‌కి పాల్పడ్డారనే ఆరోపణలు ఉన్నాయని.. ఆయనతో మంత్రిగా ఎలా ప్రమాణ స్వీకారం చేయించారని ప్రశ్నల వర్షం కురిపించారు. గో సంరక్షకులను తుపాకీతో కాలిస్తే ఇంకా చర్యలు ఎందుకు తీసుకోలేదని ప్రశ్నించారు. సీఎం వెనుక మజ్లిస్ అధినేత అసదుద్దీన్ ఒవైసీ ఉన్నారని ఆరోపించారు. అసదుద్దీన్ డి ఫాక్టో సీఎంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్, మజ్లిస్ ఆడుతున్న నాటకాలని ప్రజలు గమనిస్తున్నారని చెప్పుకొచ్చారు. మంత్రులు మల్లు భట్టి విక్రమార్క, శ్రీధర్ బాబు రాజ్యాంగాన్ని ఇద్దరే చదివినట్లున్నారని విమర్శించారు. ఒక వర్గం మెప్పు కోసం కాంగ్రెస్ చేసే ప్రయత్నం చట్ట వ్యతిరేకమని ఆక్షేపించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో నవీన్ యాదవ్‌కి మజ్లిస్ మద్దతు ఇచ్చిందని గుర్తుచేశారు. ఈ ఎన్నికలో ఎంఐఎం అభ్యర్థిని ఎందుకు నిలబెట్టలేదని నిలదీశారు. అజారుద్దీన్‌కి ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే కాకముందే మంత్రి పదవిని అసదుద్దీన్ ఇప్పించుకున్నారని విమర్శించారు. హిందువులను విస్మరించిన సీఎం రేవంత్‌రెడ్డి మైనార్టీ నేతలకి పట్టం కడుతున్నారన్ని ÷ర్ అయ్యారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో హిందువులే కాంగ్రెస్‌కి దిమ్మ తిరిగే తీర్పు ఇవ్వబోతున్నారని ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి హెచ్చరించారు.

## చిత్తూరు మేయర్ దంపతుల హత్య

ఆరో అదనపు జిల్లా సెషన్స్ కోర్టు న్యాయమూర్తి ఎన్.శ్రీనివాసరావు ఇటీవల తీర్పు ఇచ్చారు. ఈ మేరకు న్యాయస్థానంశుక్రవారం వారికి ఉరిశిక్ష ఖరారు చేసింది. ఈ కేసులో తొలుత 23 మందిని నిందితులుగా పేర్కొన్నారు. కాసరం రమేష్(ఏ22) తనకు కేసుతో సంబంధం లేదని పిటిషన్ దాఖలు చేయగా అతడి పేరును తప్పిస్తూ న్యాయస్థానం ఉత్తర్వులు ఇచ్చింది. ఎస్.శ్రీని వాసాచారి(ఏ21) కేసు విచారణ సాగుతుండగానే మృతిచెందారు. దాంతో 21 మంది నిందితులుగా ఉన్నారు. ఇందులో మేయర్ భర్త మోహన్ మేనల్లుడు శ్రీరామ్ చంద్రశేఖర్ అలియాస్ చింటూ(ఏ1), గోవింద స్వామి శ్రీనివాసయ్య వెంకటాచలపతి అలియాస్ వెంకటేష్(ఏ2), జయప్రకాష్‌రెడ్డి అలియాస్ జ యారెడ్డి(ఏ3), మంజునాథ్ అలియాస్ మంజు(ఏ4), మునిరత్నం వెంకటేష్ (ఏ5)లు దోషులుగా తేలారు. దీంతో వారికి ఉరిశిక్ష విధించింది. దోషుల్లో ఏ1గా ఉన్న చింటూ రూ.70లక్షల పరిహారం చెల్లించాలని న్యాయస్థానం ఆదే శించింది. కఠారి అనురాధ, మోహన్ వారసులకు రూ.50లక్షలు, గాయపడిన వేలూరి సతీష్ కుమార్ నాయుడికి రూ.20లక్షలు చెల్లించాలని స్పష్టం చేసింది. టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడిగా ఉన్న కఠారి మోహన్‌కు చింటూ మేన ల్లుడు. వారి మధ్య వ్యక్తిగత, ఆర్థిక, రాజకీయ విభేదాలు తలెత్తాయి. ఈ నేపథ్యంలో మేయర్‌గా ఉన్న అనురాధ, మేనమామ మోహన్‌ను అడ్డు తొలగించుకోవాలని చింటూ నిర్ణయించుకున్నాడు. 2015 నవంబరు 17న చింటూ, మరో నలుగురు బురఖాలు ధరించి తుపాకులు, కత్తులతో చిత్తూరు నగరపాలక సంస్థ కార్యాలయంలోకి ప్రవేశించారు. కఠారి అనురాధపై చింటూ, మరికొందరు తుపాకులతో కాల్పులు జరపగా ఆమె అక్కడే నేలకొరిగారు. పక్క గదిలో ఉన్న కఠారి మోహన్‌ను కత్తులతో నరికారు. కొన ఊపిరితో ఉన్న మోహన్ వేలూరు సీఎంసీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ అదే రోజు మరణించారు. మేయర్ దంపతులను చంపే క్రమంలో అక్కడే ఉన్న వేలూరి సతీష్ కుమార్ నాయుడినీ చంపేందుకు మంజునాథ్(ఏ4) యత్నించడంతో అప్పట్లో హత్యాయత్నం కేసు కూడా నమోదు చేశారు. ఇందులోనూ నేరం రుజువైంది. హంతకులకు ఆయుధాలు సమకూర్చడం, ఆశ్రయం ఇవ్వడం, ధనసాయం చేశారని మిగిలిన 16 మందిపై పోలీసులు అభియోగం మోపగా విచారణలో రుజువు కాలేదు. దీంతో వారిని నిర్దోషులుగా పేర్కొన్నారు. పదేళ్లకు తీర్పు వచ్చిన ఈ కేసులో ఏకంగా 352 వాయిదాలు పడ్డాయి. 130 మంది సాక్షులను విచారించారు. ఏ3, ఏ4గా ఉన్న జయప్రకాష్‌రెడ్డి, మంజునాథ్.. అరెస్టు అయినప్పటి నుంచి జైలులోనే ఉన్నారు. ఉరిశిక్ష ఖరారైన నేపథ్యంలో దోషులకు వైద్య పరీక్షలు నిర్వహించి కడప జైలుకు తరలించనున్నారు.

## చరిత్ర సృష్టిద్దాం రండి

నక్సలిజం ముప్పుగా పరిణమించింది. నక్సల్స్ ఏరివేత కోసం ఎన్నో ఆపరేషన్స్ చేశాం. నక్సలిజం మూలాలను సమూలంగా పెకిలిస్తాం. కశ్మీర్ మొత్తాన్ని భారత్‌లో కలపాలని పటేల్ ఆకాంక్షించారు. దానిని నెహ్రూ గౌరవించలేదు. పటేల్, అంబేద్కర్‌ను కాంగ్రెస్ అవమానించింది. ఆయన దూరదృష్టిని మరిచిపోయిందని అన్నారు. కాంగ్రెస్ చేసిన తప్పు వల్లే కశ్మీర్‌లో కొంత భాగాన్ని పాకిస్థాన్ ఆక్రమించింది. దానివల్ల కశ్మీర్, దేశంలో అశాంతి నెలకొంది. ఉగ్రవాదాన్ని దాయాది దేశం పెంచి పోషించింది. ఇంత జరిగినా ఉగ్రవాదుల ముందు కాంగ్రెస్ తలవంచింది. ఆపరేషన్ సిందూర్ ద్వారా భారత్ బలాన్ని ప్రపంచం మొత్తం చూసింది. మన దేశం నిజమైన బలం ఏంటో ఆ ఉగ్రవాదులకు తెలిసింది. దేశ ఐక్యతను బలోపేతం చేసే చర్యలను ప్రోత్సహించాం. ఆయన ఆకాంక్షలను మేం గౌరవించాం. అక్రమ వలసదారులపై చర్యలు తీసుకుంటుంటే కొందరికి బాధగా ఉంటుంది. దేశం నుంచి చొరబాటుదారులను తరిమికొట్టాలని ప్రతిజ్ఞ చేద్దాం అని మోదీ పిలుపునిచ్చారు. పటేల్ జయంతి సందర్భంగా ప్రత్యేక నాణెం, స్టాంపు విడుదల చేశామని వెల్లడించారు. పటేల్ జయంతి సందర్భంగా ఏక్తా దివస్‌ను పురస్కరించుకొని ప్రత్యేక పరేడ్ ఏర్పాటుచేశారు. ఇందులో సైనిక దళాల కవాతు ఆకట్టుకుంది.

దేవాదాయ ధర్మాదాయ శాఖ, తెలంగాణ ప్రభుత్వం

**శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానము**

పెద్ద చింతరేవుల గ్రామం, ధరూర్ మండలం, జోగులాంబ గద్వాల్ జిల్లా

బహిరంగ వేలము ప్రకటన తేది: 29.10.2025 బుధవారం

Lr. No.EO/SAST/PCRL/2025 తేదీ: 29.10.2025

[illegible] తేది: 11.11.2025 మంగళవారం ఉ.11.00 గం.లకు శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం కార్యాలయంలో నిర్వహించబడును. [illegible] తేది: 11.11.2025 మంగళవారం ఉ.10.00 గం.ల లోపు [illegible]

| క్ర.సం. | వేలము పాట వివరాలు | కాల పరిమితి | డిపాజిట్ |
|---|---|---|---|
| 1. | [illegible] | 01.01.2026 నుండి 31.12.2026 వరకు | రూ.1,00,000/- |
| 2. | కొబ్బరి చిప్పల సేకరణ హక్కు | 01.01.2026 నుండి 31.12.2026 వరకు | రూ.50,000/- |
| 3. | [illegible] | 01.01.2026 నుండి 31.12.2027 వరకు | రూ.50,000/- |

Executive Officer, Sri Anjaneya Swamy Devasthanam, Pedda Chinthareva(u)la, Dharur(M), Jogulamba Gadwal Dist. 9177190299, 9640884983, 9848053070.

సం/- కార్యనిర్వహణ అధికారి

DIPR RO No 9881-PP/CL/Advt/2025-26, Dt: 30/10/2025

IN THE COURT OF THE HON'BLE MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL-CUM-V ADDITIONAL DISTRICT JUDGE, RANGA REDDY DISTRICT, AT: L.B.NAGAR

M.V.O.P.NO.102 OF 2025

BETWEEN:
RAVISHAKER TIWARI And another ...PETITIONERS
AND
INTERCITY TRANSPORT COMPANY And others ... RESPONDENTS

To
R-1 INTERCITY TRANSPORT COMPANY Rep by Solipuram Venkat Reddy, Aged about 43 years, Occ: Business, R/o H.No.23-98/2, Annapurna Nilayam, Madhuranagar, Shamshabad, Ranga Reddy District - 501 216

NOTICE

The Petitioner herein had filed the above petition for compensation under Section 166 of the M.V.Act, 1989 and Rule 475/1B of A.P.M.V.Rules, 1989, against the Respondents which includes you. The Hon'ble Court was pleased to order for publication of this notice for your appearance in the above OP and the matter is posted to 28.11.2025 at 10.30 a.m. and therefore you may appear before this Hon'ble Court either personally or through your authorized counsel or otherwise the matter will be adjudicated in due process of Law.

Hence, this Notice.

[BY ORDER OF THE COURT]
Sd/-
G.RATHNAM REDDY,
Advocate,
#11-6-227, Pochamma Bagh,
Beside GHMC Office, Saroornagar,
Ranga Reddy District. Cell No.9912658814
WEdit with WPS Office

## సెపీఎం కళాశాలలో జాతీయ సమైక్యత దినోత్సవం

వరంగల్, అక్టోబర్ 31 (నినాదం): వరంగల్ లోని సెపీఎం సీనియర్ గవర్నమెంట్ కళాశాలలో ఎన్ సీసీ విద్యార్థులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది జాతీయ సమైక్యత దినోత్సవాన్ని పురస్కరించుకొని భారతదేశం యొక్క ఐక్యత, సమగ్రత గురించి ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి. ధర్మారెడ్డి మాట్లాడుతూ జాతీయ సమైక్యత దినోత్సవం సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మదినం గుర్తుగా ప్రతి ఏటా అక్టోబర్ 31 దేశ వ్యాప్తంగా జరుపుకోవడం జరుగుతుందని, పటేల్ భారతదేశం స్వాతంత్ర్యం పొందిన తర్వాత 500 కంటే ఎక్కువ దేశీయ సంస్థానాలను ఒకే దేశంగా ఏకం చేయడంలో కీలక పాత్ర పోషించారన్నారు. శక్తివంతమైన దేశంగా నిలబడిందని అందుకే ఆయనను భారత ఏకతా శిల్పి అని పిలుస్తారని కొనియాడారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ సేవలను స్మరించుకుంటూ దేశ ఐక్యత, శాంతి, సౌభ్రాతృత్వాన్ని కాపాడుకోవాలని సంకల్పించుకోవాలని పిలుపునిచ్చారు. డాక్టర్ వర్ధమాన్, డాక్టర్ విజయపాల్ రెడ్డి, ఎన్ సీసీ అధికారి కెప్టెన్ డాక్టర్ సతీష్ కుమార్, సూపరింటెండెంట్ శ్రీనివాస్, అధ్యాపకులు, ఎన్ సీసీ విద్యార్థులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## దేశ ఐక్యతకు ప్రతీక వల్లభభాయ్ పటేల్



హైదరాబాద్, అక్టోబర్. 31 (నినాదం): సర్దార్ వల్లభభాయ్ పటేల్ 150వజయంతి సందర్భంగా ఈ రోజు గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి, టీపీయూ రాష్ట్ర అధ్యక్షులు మోతె శోభన్ రెడ్డితో కలిసి తార్నాకలోని డిప్యూటీ మేయర్ క్యాంప్ కార్యాలయంలో సర్దార్ వల్లభభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ, "సర్దార్ వల్లభభాయ్ పటేల్ భారతదేశ ఐక్యతకు ప్రతీక. ఆయన చూపిన దారి మనకు నేటికీ మార్గదర్శకంగా ఉంది. ఆయన ఆదర్శం స్ఫూర్తిగా తీసుకొని దేశ సేవలో భాగస్వాములు కావాలి" అని అన్నారు. దేశ సమైక్యత, సామాజిక ఐక్యత బలపడేందుకు సర్దార్ పటేల్ చేసిన త్యాగాలను గుర్తు చేసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. టీపీయూ రాష్ట్ర అధ్యక్షులు మోతె శోభన్ రెడ్డి మాట్లాడుతూ, "సర్దార్ పటేల్ లేకపోతే భారత దేశం ఒకటిగా ఉండేది కాదు. ఆయన నాయకత్వం దేశ చరిత్రలో బంగారు అక్షరాలతో నిలిచిపోయింది" అన్నారు. ప్రజలందరూ ఆయన ఆలోచనలను జీవితంలో ఆచరించాలని కోరారు. ఈ సందర్భంగా సర్దార్ పటేల్ విగ్రహానికి పుష్పార్చన చేసిన అనంతరం స్వాతంత్య్ర సమరయోధుల సేవలను స్మరించుకున్నారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## మహిళా సాధికారతకు మార్గదర్శకురాలు ఇందిరా గాంధీ



హైదరాబాద్, అక్టోబర్. 31 (నినాదం) : మాజీ ప్రధాన మంత్రి ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా ఈ రోజు గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి, టీపీయూ రాష్ట్ర అధ్యక్షులు మోతె శోభన్ రెడ్డితో కలిసి తార్నాకలోని డిప్యూటీ మేయర్ క్యాంప్ కార్యాలయంలో ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ, "ఇందిరా గాంధీ గారు దేశ ప్రగతికి, మహిళా సాధికారతకు మార్గదర్శకురాలు. ఆమె చూపిన ధైర్యం, నాయకత్వం నేటికీ అందరికీ స్ఫూర్తిదాయకం. దేశ అభివృద్ధి, ఐక్యత కోసం ఆమె చేసిన కృషిని ఎప్పటికీ మరువలేము" అని అన్నారు. మోతె శోభన్ రెడ్డి మాట్లాడుతూ, "ఇందిరా గాంధీ త్యాగం, సేవలను ప్రతి భారతీయుడు గౌరవంగా గుర్తు చేసుకోవాలి. ఆమె చూపిన మార్గంలో నడవడం నిజమైన నివాళి అవుతుంది" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు, టీపీయూ నాయకులు, కార్యకర్తలు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## తహశీల్దార్ కార్యాలయంలో ఇసుక వేలం పాట

జమ్మికుంట, అక్టోబర్31 (నినాదం) : జమ్మికుంట మండలంలో అక్రమంగా తరలిస్తున్న ఇసుక ను వేలంపాటలో 4,25,000 రూపాయలకు దక్కించుకున్నట్టు జమ్మికుంట తహశీల్దార్ సత్య ప్రసాద్ రెడ్డి తెలిపారు. శుక్రవారం తహశీల్దార్ మాట్లాడుతూ... గత కొన్ని రోజులుగా అక్రమంగా ఇసుక తరలిస్తున్న 600 ట్రాక్టర్ లు, 2 మినీ టిప్పర్ లు, 1టిప్పర్ ల ఇసుకను జమ్మికుంట పోలీసులు పట్టుకొని తహశీల్దార్ కి అప్పగించగా, అట్టి ఇసుక కుప్పలను శుక్రవారం ఉదయం 11 గంటలకు తహశీల్దార్ కార్యాలయంలో ఒకే లాటుగా వేలం వేశారు. ఈ వేలంలో 8 మంది పాల్గొనగా వేలం పాటలో [illegible] గ్రామానికి చెందిన గుర్రపు శ్రీనివాస్ అత్యధికంగా రూ.4,25,00 పాట పాడి వేలంలో ఇసుకను దక్కించుకున్నారని తెలిపారు.





**హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్**

HINDUJA HOUSING FINANCE

నమోదిత కార్యాలయం: 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై-600015,
CIN U65922TN2015PLC100093, www.hindujahousingfinance.com

అనుబంధము-IV-ఎ [(రూల్ 8(6)లోని నిబంధనలను చూడుము)] ఇ-వేలం కమ్ అమ్మకం కొరకు బహిరంగ ప్రకటన (అనుబంధము-IV-ఎ) [రూల్ 8(6)]

[illegible] క్రింద తెలిపిన ఋణ ఖాతాలు/ ప్రాస్పెక్ట్ నెంబర్లలో చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింద జారీ చేసిన నోటీసుకు అనుగుణంగా దిగువ ఆస్తులను స్వాధీనం చేసుకున్నారు. బకాయి మొత్తాన్ని రాబట్టుకోవడానికి క్రింద తెలిపిన ఆస్తులను "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే & అక్కడ ఏముందో అది" ప్రాతిపదికన విక్రయించెదరు. వెబ్‌సైట్ www.bankeauctions.com లో ఇచ్చిన ఇ-వేలం ప్లాట్‌ఫారం ద్వారా దిగువ సంతకముదారుచే అమ్మకం నిర్వహించబడును.

| క్ర.సం. | ఋణగ్రహీత(లు)/సహ-ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) | డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం: | స్వాధీనతా తేది | రిజర్వు ధర | ఆస్తి తనిఖీ తేది |
|---|---|---|---|---|---|
| 1 | 1. కుమారి సువర్ణ వరాల, 1-52, కరీంనగర్, అర్బన్, కరీంనగర్, తెలంగాణ, ఇండియా- 505001 ....ఋణగ్రహీత, 2. శ్రీ వరాల తిరుపతి, 1-52, కరీంనగర్, అర్బన్, కరీంనగర్, తెలంగాణ, ఇండియా- 505001 ....సహ-ఋణగ్రహీత మరియు ఇంకా ఇక్కడ కూడా కుమారి సువర్ణ, శ్రీ వరాల తిరుపతి, సర్వే నెం. 318/ఎ, ఇంటి నెం. 37/2, ఆరేపల్లి, కరీంనగర్- 505001, అర్బన్, కరీంనగర్, తెలంగాణ, ఇండియా- 505001. ఋణ ఖాతా నెం. AP/WGL/KRNR /A000000777. | 25-02-2025 & రూ. 20,89,693/- (రూపాయలు ఇరవై లక్షల ఎనభై తొమ్మిది వేల ఆరు వందల తొంభై మూడు మాత్రమే) బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 10,000/- | 06-06-2025 / తేది 22-10-2025 నాటికి మొత్తం బకాయిలు రూ. 22,13,170/- (రూపాయలు ఇరవై రెండు లక్షల పదమూడు వేల నూట డెబ్బై మాత్రమే) | రూ. 32,12,800/- / బయానా (ఇఎండి) రూ. 3,21,280/- | 25-11-2025 బయానా చివరి తేది: 03-డిసెంబర్-2025న సా. 5 గంలు ఇ-వేలం తేది/సమయం: 05-డిసెంబర్-2025న 11:00 గంలు-13:00 గంలు |
| | స్థిరాస్తి/సెక్యూర్డ్ ఆస్తి వివరణ: కరీంనగర్ జిల్లా, కరీంనగర్ మం॥, కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్, కరీంనగర్ టౌన్, ఆరేపల్లి, బ్లాక్ నెం. 01 వద్ద సర్వే నెం. 318/^A లో 121.00 చ॥గ॥లు లేదా 101.64 చ॥మీ॥ల భూమి విస్తీర్ణములో 441.00 చ॥అ॥ల ప్లింత్ ఏరియా కలిగిన ఆర్.సి.సి. గృహము ఇంటి నెం. 1-37/2 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: వరాల రాజు & మల్లేశం భూమి, పడమర: డి-94 కెనాల్, ఉత్తరం: డి-94 కెనాల్, దక్షిణం: 20 అడుగుల వెడల్పు రోడ్డు. | | | | |
| | చెల్లింపు పద్ధతి: అన్ని చెల్లింపులు "హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరున కరీంనగర్ వద్ద చెల్లుబాటగునట్లు తీసిన డిమాండ్ డ్రాఫ్ట్ రూపములో లేదా RTGS/NEFT ద్వారా జరపాలి. ఖాతాల వివరాలు దిగువ విధంగా ఉన్నవి. ఎ) ఖాతా పేరు: హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, బి) బ్యాంక్ పేరు: హెచ్‌డిఎఫ్‌సి, సి) ఖాతా నెం. HHFLTDAPWGLKRNRA777, డి) IFSC Code: HDFC0004989. | | | | |
| 2 | 1. శ్రీ ఎర్రన్నగారి వినయ రెడ్డి ....ఋణగ్రహీత, 2. శ్రీమతి ఎర్రన్నగారి లత ....సహ-ఋణగ్రహీత, ఇంటి నెం. 1-95, తోగుట మం॥, వేములఘాట్, సిద్దిపేట పిన్ 502301, తోగుట, రూరల్, సిద్దిపేట, తెలంగాణ, ఇండియా -502301. ఋణ ఖాతా నెం. AP-WGL-KRNR-A000000466 & AP/WGL/SDPH/A000000112. | 31.12.2024 & రూ. 42,15,811/- (రూపాయలు నలభై రెండు లక్షల పదిహేను వేల ఎనిమిది వందల పదకొండు మాత్రమే) బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 10,000/- | 16-04-2025 / తేది 22-10-2025 నాటికి మొత్తం బకాయిలు రూ. 44,84,457/- (రూపాయలు నలభై నాలుగు లక్షల ఎనభై నాలుగు వేల నాలుగు వందల యాభై ఏడు మాత్రమే) | రూ. 49,36,700/- / బయానా (ఇఎండి) రూ. 4,93,670/- | 25-11-2025 బయానా చివరి తేది: 03-డిసెంబర్-2025న సా. 5 గంలు ఇ-వేలం తేది/సమయం: 05-డిసెంబర్-2025న 11:00 గంలు-13:00 గంలు |
| | స్థిరాస్తి/సెక్యూర్డ్ ఆస్తి వివరణ: సబ్ జిల్లా సిద్దిపేట, రిజిస్ట్రేషన్ జిల్లా సిద్దిపేట పరిధి, సిద్దిపేట జిల్లా, మండల పరిషత్ ఆర్ సిద్దిపేట, సిద్దిపేటమున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో (కోడ్ నెం. 502103), ప్రశాంత్‌నగర్ పి.ఎం. గ్రా॥, హైదరాబాద్ ఏరియా లోకాలిటీ, సిద్దిపేట మెయిన్ రోడ్, ప్రశాంత్ నగర్ వద్ద సర్వే నెం. 1644 లో 160.48 చ॥గ॥లు లేదా దానికి సమానమైన 160.48 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ఇంటి ప్లాట్ నెం. 15 కలిగిన ఆరఅన్‌సిసి రూఫ్ భవనం, గ్రౌండ్ ఫ్లోర్‌లో 160.48.60 చ॥అ॥లు మరియు ఆర్‌సిసి రూఫ్ టాయిలెట్స్ ప్లింత్ ఏరియా 160.48.00 చ॥అ॥లు గల ఆర్‌సిసి రూఫ్ భవనము యావదాస్తి. ఆస్తి సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం: 16, దక్షిణం: ప్లాట్ నెం: 14, తూర్పు: 24 అడుగుల వెడల్పు రోడ్డు, పడమర: ఇతర స్థలాలు | | | | |
| | చెల్లింపు పద్ధతి: అన్ని చెల్లింపులు "హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరున కరీంనగర్ వద్ద చెల్లుబాటగునట్లు తీసిన డిమాండ్ డ్రాఫ్ట్ రూపములో లేదా RTGS/NEFT ద్వారా జరపాలి. ఖాతాల వివరాలు దిగువ విధంగా ఉన్నవి. ఎ) ఖాతా పేరు: హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, బి) బ్యాంక్ పేరు: హెచ్‌డిఎఫ్‌సి, సి) ఖాతా నెం. HHFLTDAPWGLKRNRA466, డి) IFSC Code: HDFC0004989. | | | | |
| 3 | 1. శ్రీ సల్లపెల్లి అనిరుద్ ....ఋణగ్రహీత, 2. శ్రీమతి సల్లపెల్లి సరోజన ....సహ-ఋణగ్రహీత, 19-7-216, స్వతంత్ర చౌక్, రామగుండం, గోదావరిఖని, అర్బన్, రామగుండం, తెలంగాణ, ఇండియా -505209. ఋణ ఖాతా నెం. AP/WGL/KRNR/A000000864 | 25-02-2025 & రూ. 14,34,045/- (రూపాయలు పద్నాలుగు లక్షల ముప్పై నాలుగు వేల నలభై ఐదు మాత్రమే) బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 10,000/- | 12-06-2025 / తేది 22-10-2025 నాటికి మొత్తం బకాయిలు రూ. 15,65,912/- (రూపాయలు పదిహేను లక్షల అరవై ఐదు వేల తొమ్మిది వందల పన్నెండు మాత్రమే) | రూ. 15,98,800/- / బయానా (ఇఎండి) రూ. 1,59,880/- | 25-11-2025 బయానా చివరి తేది: 03-డిసెంబర్-2025న సా. 5 గంలు ఇ-వేలం తేది/సమయం: 05-డిసెంబర్-2025న 11:00 గంలు-13:00 గంలు |
| | స్థిరాస్తి/సెక్యూర్డ్ ఆస్తి వివరణ: సబ్ జిల్లా రామగుండం, రిజిస్ట్రేషన్ జిల్లా కరీంనగర్ పరిధి, పెద్దపల్లి జిల్లా, రామగుండం మం॥, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్, జనగాం రెవెన్యూ గ్రా॥, గోదావరిఖని, లక్ష్మినగర్ ఇంటర్నల్ రోడ్డు వద్ద సబ్ రిజిస్ట్రార్ ఎపల్లి, మొత్తం ప్లాట్ ఏరియా 60.00 చ॥గ॥లు లేదా 50.22 చ॥మీ॥లు, ఖాళీ భూమితో గ్రౌండ్ ఫ్లోర్ ప్లింత్ ఏరియా 327.75 చ॥అ॥లు మరియు మొదటి అంతస్తు ప్లింత్ ఏరియా 327.75 చ॥అ॥లు గల ఆర్‌సిసి రూఫ్ ఇంటి నెం. 19-7-216 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: పోలంపలి శంకరయ్య గృహము ఇంటి నెం. 19-7-175, దక్షిణం: రోడ్డు, తూర్పు: కూర్మ శంకరయ్య గృహము ఇంటి నెం. 19-7-217, పడమర: పుట్ల శ్రీనివాస్ గృహము ఇంటి నెం. 19-7-215/1 | | | | |
| | చెల్లింపు పద్ధతి: అన్ని చెల్లింపులు "హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరున కరీంనగర్ వద్ద చెల్లుబాటగునట్లు తీసిన డిమాండ్ డ్రాఫ్ట్ రూపములో లేదా RTGS/NEFT ద్వారా జరపాలి. ఖాతాల వివరాలు దిగువ విధంగా ఉన్నవి. ఎ) ఖాతా పేరు: హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, బి) బ్యాంక్ పేరు: హెచ్‌డిఎఫ్‌సి, సి) ఖాతా నెం. HHFLTDAPWGLKRNRA864, డి) IFSC Code: HDFC0004989. | | | | |
| 4 | 1. శ్రీ పెంట శ్రీనివాస్ ....ఋణగ్రహీత, 2. శ్రీమతి పెంట సుమలత ....సహ-ఋణగ్రహీత, ఇంటి నెం. 6-5-131, విద్యానగర్, సిరిసిల్ల, విద్యానగర్, సిరిసిల్ల, ఆర్‌టిఎ ఆఫీస్ దగ్గర, సిరిసిల్ల, అర్బన్, సిరిసిల్ల, తెలంగాణ, ఇండియా - 505301. ఋణ ఖాతా నెం. AP/KRM/VMLD/A000000071 & AP/KRM/VMLD/A000000224. | 25-02-2025 & రూ. 10,32,047/- (రూపాయలు పది లక్షల ముప్పై రెండు వేల నలభై ఏడు మాత్రమే) బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 10,000/- | 13-06-2025 / తేది 22-10-2025 నాటికి మొత్తం బకాయిలు రూ. 10,90,999/- (రూపాయలు పది లక్షల తొంభై వేల తొమ్మిది వందల తొంభై తొమ్మిది మాత్రమే) | రూ. 14,35,400/- / బయానా (ఇఎండి) రూ. 1,43,540/- | 25-11-2025 బయానా చివరి తేది: 03-డిసెంబర్-2025న సా. 5 గంలు ఇ-వేలం తేది/సమయం: 05-డిసెంబర్-2025న 11:00 గంలు-13:00 గంలు |
**మణుగూరు అక్టోబర్ 31 (నినా దం):** సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా మణు గూరు పోలీసుల ఆధ్వర్యంలో శుక్రవారం రన్ ఫర్ యూనిటీ ర్యాలీలో పెద్ద ఎత్తున యువకులు విద్యార్థులు పత్రిక విలేకరులు పాల్గొన్నారు. రన్‌ఫర్ యూనిటీ సందర్భంగా మణుగూరులోఆర్టీసీ బస్టాండ్ నుండి అంబేద్కర్ విగ్ర హం వరకు భారీ ర్యాలీగా రన్‌చేస్తూ ర్యాలీని ముగించారు. మణుగూరు డిఎస్పి రవీంద్రారెడ్డి మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ ఈ దేశానికి రాష్ట్రానికి అందించిన సేవలు చిరస్మరణీయంగా ఉంటాయని ఆయన అన్నారు. దేశంలోనే పోరాట యోధుడిగా సంకల్ప లక్ష్యంతో పని చేసే ఆయన భారతదేశంలోని ఉక్కు మనిషిగా పేరు ప్రతిష్టలు సాధించుకున్నారని ఆయన అన్నారు. భారతదేశంలోనే సంస్థానాలు విలీనం చేయడంలో కీలకపాత్ర పోషించిన సర్దార్ వల్లభాయ్ పటేల్ కృషి ఎన్నటికి మర్చిపోలేము అనిస్పష్టం చేశారు. అప్పట్లో దేశంలో హైదరాబాదు జన్ గడ్ లాంటి సంస్థానాలను భారత్లో విలీనం చేసిన గొప్ప సంకల్పయోధుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ అని ఆయన అన్నా రు. 1931 భారత జాతీయ కాంగ్రెస్ మహాసభకు అధ్యక్ష వహించి భారత రాజ్యాంగంలో అంబేద్కర్‌తో కలిసి రాజ్యాంగం రచించడంలో ప్రముఖ పాత్ర వహించిన వల్లభాయ్ పటేల్ ఉక్కు మనిషిగా పేరు పేరు గావించడం జరిగిందనిఆయన అన్నారు. అప్పట్లో దేశంలో ఉప ప్రధాన మంత్రిగా కేంద్ర హోం మంత్రిగా పదవులు నిర్వహించి ప్రాథమిక హక్కుల కమిటీ హక్కుల చైర్మన్గా వ్యవహరించాడు అని ఆయన పేర్కొన్నారు. స్వాతంత్రం అనంతరం దేశంలో జరిగిన అల్లర్లను ఎంతో చాకచక్యంగా అప్పటి ప్రధానమంత్రి నెహ్రూ లాంటి వారి



ఆధ్వర్యంలో అణిచి వేసి ఉక్కుమనిషిగా పేరు పొందాడన్నారు. ఆయన 1950 డిసెంబర్ 15వ తారీఖున మరణించగా 1991 ఆయనకు భారతరత్న బిరుదును ప్రకటించడం జరిగిందని ఆయన అన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ విద్యావంతుడు ఇతర దేశాల్లో బారిష్టర్ లా కోర్సులు చదివి అహ్మదాబాద్ లో న్యాయవాది వృత్తి కూడా చేశాడని ఆయన అన్నారు. ఆ తర్వాతనే బ్రిటిష్ పాలకుల అరాచకానికి స్పందించి నెహ్రూ గాంధీ లాంటి నేతలతో కలిసి బ్రిటిష్ సైన్యంపై పోరాటం నిర్వహించారనిఅని పేర్కొన్నారు. ర్యాలీ సంద ర్భంగా మణుగూరు సబ్ డివిజనల్ పోలీస్ అధికారులైన ఏడూల బయ్యారం సిఐ వెంకటేశ్వర్లు, అశ్వాపురం అశోక్ రెడ్డి ఎస్ఐలు పోలీస్ సిబ్బంది మణుగూరు పత్రిక విలేకరుల బృందం తదితరులు పాల్గొన్నారు.

# వైద్య కళాశాలలో పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

### కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శంకర్

**ఖమ్మం ప్రతినిధి, అక్టోబర్ 31:(నినాదం) :** నవంబర్ 13 లోపు వైద్య కళాశాలలో పోస్టుల భర్తీకి దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శంకర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కాంట్రాక్ట్/గౌరవ వేతనం పద్ధతిలో ప్రభుత్వ వైద్య కళాశాలలో ఖాళీగా ఉన్న 12 ప్రొఫెసర్, 26 అసోసియేట్ ప్రొఫెసర్,8అసిస్టెంట్ ప్రొఫెసర్,36 సీనియర్ రెసిడెంట్, 2 ఐసియూ స్పెషలిస్ట్ పోస్టులను భర్తీ చేయుటకు నిర్ణ యించడం జరిగిందని అన్నారు.ఆసక్తి గల అభ్యర్థులు ఆన్ లైన్, ఆఫ్‌లైన్ పద్ధతులలో నవంబర్ 4 నుంచి నవం బర్ 13లోపు దరఖాస్తులు సమర్పించాలని, నవంబర్ 15 న ఇంటర్వ్యూ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.పోస్టులకు సంబంధిం చిన నియమ, నిబం ధనలు, అర్హతలు ఖమ్మం జిల్లా వెబ్‌సైట్ https://khammam.telangana.giv.in వైద్య కళాశాల వెబ్సైట్ https://gmckhammam.org నందు పరిశీలించాలని ప్రిన్సిపాల్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

### తుఫాన్‌కు గురైన పంట పొలాలను

# పరిశీలిస్తున్న డాక్టర్ తుమ్మల



**ఖమ్మం, అక్టోబర్ 31(నినాదం):** తుఫాన్ గురైన పంట పొలాలను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు డాక్టర్ తుమ్మల యుగంధర్ పరిశీలించారు. శుక్రవారం ఖమ్మం నియోజవర్గ పరిధిలోని రఘునాదపాలెం మండలం మంచుకొండ గ్రామంలో ఇటీవల తుఫాన్ కి గురైన పత్తి పంటలను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాల ప్రకారం పరిశీలనకు రావడం జరిగిందని అన్నారు. వారి వెంట మార్కెట్ యార్డ్ చైర్మన్ యరగర్ల హనుమంతరావు, దీప్ల నాయక్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ఖమ్మంలో హత్య

# రాజకీయాలు సరికావు

## నామ నాగేశ్వరరావు

### సీపీఎం నేత సామినేని రామారావు హత్యపై ఖండన..!

**ఖమ్మం, అక్టోబర్ 31 (నినాదం):** మధిర నియోజకవర్గం చింతకాని మండలం పాతర్లపాడు గ్రామంలో సీపీఎం సీనియర్ నేత సామినేని రామారావు దారుణ హత్యకు గురికావడం పట్ల బిఆర్ఎస్ పార్టీ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు తీవ్రంగా ఖండించారు.ప్రశాంతంగా ఉన్న ఖమ్మం జిల్లాలో ఇటువంటి హత్య రాజకీయాలు ఆందోళన కరమని ఆయన పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో విభిన్న అభిప్రా యాలు సహజమే కానీ, వాటిని హింసతో ఎదుర్కోవడం ప్రమాదకరమని నామ అన్నారు. ఈఘటనకు బాధ్యులైన వారిని వెంటనే పట్టుకొని చట్టపరంగా కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర చర్యలు తీసుకోవాలని నామ నాగేశ్వర రావు కోరారు.సామినేని రామా రావు మృతి పట్ల ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలిపారు.



# ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలలోనే విక్రయించండి..

## ఎమ్మెల్యే జారె ఆదినారాయణ



**దమ్మపేట,అక్టోబర్ 31(నినాదం):** మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రం (ఖరీఫ్ 2025-26)ను స్థానిక శాసనసభ్యులు జారెఆదినారాయణ ముఖ్య అతిథిగా హాజరై శుక్రవారం ప్రారంభించారు.ఆయన మాట్లాడుతూ రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, రైతు కష్టపడి పండించిన ప్రతిగింజను ప్రభుత్వం తగిన మద్దతు ధరకు కొనుగోలు చేస్తుందని తెలిపారు. సన్న రకం వరి ధాన్యానికి క్వింటాకు 500 బోనస్ అందజేస్తుందన్నారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందకుండా తమ పంటను సమీప కొనుగోలు కేంద్రాలకు తీసుకు రావాలని సూచించారు. మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేంద్రాల ద్వారా రైతులకు తగిన సదుపాయాలు కల్పించబడతా యని ధాన్యం తూకం చెల్లింపులు పారదర్శకంగా జరుగు తాయని పేర్కొన్నారు. దళారులచేతిలో మోసపోవద్దని సందర్భంగా తెలియజేశారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌వాసం రాణిశ్రీను, మండల నాయకులు చిన్నంశెట్టి యుగంధర్, ఏఎంసీ మాజీ చైర్మన్ కొయ్యల అచ్యుతరావు, కక్కిరాల రమేష్, కేవీ సత్యనారాయణ, పగడాల రాంబాబు, టౌన్ అధ్యక్షులు చిన్నంశెట్టి చిట్టిబాబు, అన్నవరపు నాగేంద్ర, మార్కెట్ కమిటీ సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ పై అవగాహన




**కల్వకుర్తి, అక్టోబర్ 31 (నినాదం) :** కల్వకుర్తి ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాల విద్యార్థులకు టాస్క్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన కెరీర్ గైడెన్స్ ప్రోగ్రామ్ విజయవంతం అయింది.తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్) సంస్థ ప్రతినిధులు విద్యార్థులకు కెరీర్ అవకాశాలు,స్కిల్ డెవలప్మెంట్,ఉద్యోగావకాశాలపై విస్తృతఅవగాహన కల్పించారు.అలాగే విద్యార్థులకు రిజ్యూమ్ తయారీ, ఇంటర్వ్యూ ప్రిపరేషన్, కమ్యూనికేషన్ స్కిల్స్, టెక్నికల్ స్కిల్స్ వంటి అంశాలపై మార్గదర్శకత్వం అందించారు. విద్యార్థులు తమ ప్రతిభను మెరుగుపరచుకొని భవిష్యత్తులోమంచి ఉద్యోగాలను పొంది, తల్లిదండ్రులకు కళాశాలకు మంచి పేరు తేవాలని సూచించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులకు ఇలాంటి కార్యక్రమాలు వారి కెరీర్ ప్లానింగ్‌లో ఎంతో ఉపయోగపడతాయ న్నారు. టాస్క్ సంస్థకు ధన్యవాదాలు తెలుపుతూ, విద్యార్థుల భవిష్యత్తు అభివృద్ధికి ఇలాంటి కార్యక్రమాలను మరిన్ని నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నేలకొండపల్లి మార్కెట్‌యార్డులో మోగా హెల్త్ క్యాంపు..

**పాలేరు అక్టోబర్. 31.( నినాదం):** శుక్రవారం నేలకొండపల్లి మార్కెట్ యార్డులో పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో సందర్భంగా ఖమ్మం రూరల్ సబ్ డివిజన్ వారి ఆధ్వర్యంలో నేలకొండపల్లి లో మార్కెట్ యార్డులో రక్తదాన శిబిరం ఏర్పాటు తలసేమియా వ్యాధితో బాధపడుతున్న బాధితుల కోసం మోగా బ్లడ్ క్యాంప్ శిబిరానికి ముఖ్యఅతిథిగా ఖమ్మం సిపి సునీల్ దత్ ఏసిపి,తిరుపతి రెడ్డి,సిఐ సంజీవ్ , నేలకొండపల్లి ఎస్సై సంతోష్,నేలకొండపల్లి మండల మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో 1360 మంది రక్తదానం చేసారు రక్తదానం చేసిన రక్తదాతలకు సిపి సునీల్ దత్ ఎస్సై సంతోష్ నేలకొండపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు సిపి, తిరుపతి రెడ్డి చేతుల మీదుగా సర్టిఫికెట్లు అందించారు, అనంతరం సునీల్ దత్,మాట్లాడుతూ బ్లడ్ డొనేట్ చేసిన ప్రతి ఒక్కరినీ అభినందించారు ఇలాంటి కార్యక్రమాలు యువకులు ప్రతి ఒక్కరు చేయాలి



సేవాకార్యక్రమాలు చేయాలని పిలుపునిచ్చారు రక్తదానం చేసిన రక్తదాతలను అభినందించారు ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శాఖమూరి రమేష్,మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కోర్లకుంటా నాగేశ్వర రావు ఎంపీటీసీ, బొడ్డు బొందయ్య జానకి రామయ్య నేలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నెల్లూరి భద్రయ్య,కుక్కల హన్మంతరావు,వేగినాటి లక్ష్మీనర్సయ్య, మాజీ సర్పంచ్ మామిడి వెంకన్న కడియాల శ్రీనివాస్ రావు యువజన నాయకులు కొమ్మూరి నరేష్, కట్టేకోల నాగార్జున,గుండా బ్రహ్మం, సిపిఎం,



పార్టీ సీనియర్ నాయకులు ఏటుకూరి రామారావు, మండ కార్యదర్శి కేవి రెడ్డి యడవల్లి సైదులు, దరవత్ బాలజీ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, గుద్ది మళ్ళ మదు,అడపాల రామారావు, మానుకోండి వెంకటేశ్వరరావు, మస్తాన్, బచ్చలకూర నాగరాజు, ఎస్.కె, మదర్,దోసిన లక్ష్మయ్య, నాగప్రసాద్,అరెకట్ల గురవయ్య,బుక్య రవి, నర్రా పూర్ణ,తెజవత్ నరేష్, వడ్డే జగన్,కృష్ణ మూర్తి, గుద్ది మళ్ళీ మదు, వెంకన్న హరిష్, భాస్కర్, లక్ష్మీనారాయణ,మండల వివిధ స్వచ్ఛంద సంస్థలు, రాజకీయ పార్టీ నాయకులు కార్యకర్తలు ఈ బ్లడ్ డొనేషన్ రక్తదానం చేసారు.

# రామారావు హత్య..

## తీవ్ర దిగ్భ్రాంతిని గురిచేసింది: డిప్యూటీ సీఎం

**మధిర, అక్టోబర్ 31 (నినాదం):** మధిర నియోజకవర్గంలోని చింతకాని మండలం పాతర్లపాడు గ్రామంలో శుక్రవారం ఉదయం సిపిఎం పార్టీ సీనియర్ నేత సామినేని రామారావు హత్యకు గురికావడంపై డిప్యూటీ సీఎం తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. దోషులను చట్టపరంగా కఠినంగా శిక్షిస్తామని డిప్యూటీ సీఎం తెలిపారు. కలుషిత హింస రాజకీయాలకు తావు లేదని డిప్యూటీ సీఎం అన్నారు శాంతి భద్రతలపై ఖమ్మం పోలీస్ అధికారులను హెచ్చరించి క్లూస్ టీం, డాగ్స్, సైబర్ టీం, ఆధునిక సాంకేత పరిజ్ఞానం వంటి అన్ని మార్గాలను ఉపయోగించి దోషులను వెంటనే అరెస్టు చేయాలని ఆదేశించారు. సామినేని రామారావు కుటుంబానికి ప్రగాఢ సానుభూతి మరియు సంతాపాన్ని తెలియజేశారు రామారావు కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని, పూర్తిస్థాయిలో ఆదుకుంటామని భరోసా ఇచ్చారు డిప్యూటీ సీఎం. ఆదేశాలు అందిన వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీస్ కమిషనర్ సునీల్ దత్ క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్, బృందాలతో పాటు ప్రత్యేక టీం తో విచారణ నిర్వహిస్తున్నారు. ప్రత్యేక టీం లను ఏర్పాటు చేసి నిందితులను పట్టుకుంటామని కమిషనర్ ఆఫ్ పోలీస్ వెల్లడించారు.



నినాదం
నిఖార్సైన జర్నలిజం



# నిర్దిష్ట లక్ష్యాలకు అనుగుణంగా అమరావతి

**సకాలంలో నిర్మాణాలు పూర్తి కావాల్సిందే..**

**సిఆర్‌డిఎపై సమీక్షలో**

**సీఎం చంద్రబాబు దిశానిర్దేశం**



**అమరావతి, అక్టోబర్31(నినాదం):** రాజధాని నిర్మాణ పనులు జాప్యం లేకుండా జరగాలని, నిర్దేశించుకున్న లక్ష్యానికి అనుగుణంగా పూర్తి కావాలని సీఎం చంద్రబాబు అన్నారు. ఉండవల్లిలోని క్యాంపు కార్యాలయంలో సీఆర్డీఏపై సీఎం సమీక్ష నిర్వహించారు. నిర్దిష్ట సమయంలోగా భవనాల పనులు పూర్తి చేయాల్సిందేనని స్పష్టం చేశారు. నిర్మాణ పనుల్లో వేగంతోపాటు నాణ్యతా ప్రమాణాలు పక్కాగా పాటించాలన్నారు. పనుల పురోగతిపై 15 రోజులకు ఒకసారి సమీక్ష నిర్వహిస్తానన్నారు. రిటర్నబుల్ ప్లాట్ల రిజిస్ట్రేషన్లపై రైతులకు ఇబ్బందులు రాకూడదని తెలిపారు. ఇంకా 2,471 మంది రైతులకు రిజిస్ట్రేషన్ చేయాల్సి ఉందని అధికారులు తెలిపారు. సాంకేతిక, రైతుల వ్యక్తిగత అంశాల వల్ల రిజిస్ట్రేషన్లు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. త్వరలోనే రాజధాని రైతులతో సమావేశమవుతానని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు తెలిపారు. రాజధానిలో పచ్చదనం, సుందరీకరణ, పరిశుభ్రతకూ ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. రాజధానిలో గార్డెనింగ్, బ్యూటిఫికేషన్‌లో రాజీ పడొద్దన్నారు. ప్రైవేట్ సంస్థల నిర్మాణాలు కూడా ఐకానిక్ మోడల్‌లో ఉండేలా చూడాలని సూచించారు. అమరావతికి వరల్డ్‌క్లాస్ సిటీ లుక్ రావాలంటే హైరైజ్ బిల్డింగులు ఉండాలని, ఆ దిశగా నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. కొన్ని సంస్థలు.. వర్క్ ఫోర్స్.. మెషినరీ.. పూర్తి స్థాయిలో కేటాయించలేదన్నారు.. ఇలా ఉన్న సంస్థలు తమ పనితీరు మెరుగు పరుచుకోవాలని సూచించారు.. ఇక, రిటర్నబుల్ ప్లాట్ల విషయంలో రైతులకు ఇబ్బంది పెట్టవద్దని స్పష్టం చేశారు సీఎం చంద్రబాబు.. త్వరలో రాజధాని రైతులతో సమావేశం అవుతున్నట్టు వెల్లడించారు.. రాజధాని రైతులతో త్వరలో సమావేశం అవుతా.. రైతులను ఇబ్బంది పెట్టవద్దని స్పష్టం చేశారు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.. కాగా, గతంలో అమరావతిలోని సీఆర్డీయే కార్యాలయాన్ని ప్రారంభించిన సమయంలో రైతులతో సమావేశమైన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతులు భూములిచ్చి రాజధాని నిర్మాణానికి సహకరించారని గుర్తు చేసిన విషయం విదితమే.. ఇక, రాజధాని రైతులకు రిటర్నబుల్ ప్లాట్ల కేటాయింపు.. వాటి రిజిస్ట్రేషన్ విషయంలో.. కొందరు పనిగట్టుకుని తప్పుడు ప్రచారం చేస్తున్నారు.. సోషల్ మీడియాలో ప్రభుత్వంపై ఇష్టమైన రీతిలో పోస్టులు పెడుతున్నారని.. ఈ మధ్యే మంత్రి నారాయణ మండిపడ్డారు.. రైతులకు న్యాయం చేస్తామని.. వీలైనంత త్వరలో వారికి రిటర్నబుల్ ప్లాట్లు ఇస్తాం మని మంత్రి నారాయణ స్పష్టం చేసిన విషయం విదితమే..

# చిత్తూరు మేయర్ దంపతుల హత్య

**దోషులకు ఉరిశిక్ష విధిస్తూ కోర్టు సంచలన తీర్పు**



**చిత్తూరు, అక్టోబర్31 (నినాదం):** చిత్తూరు మేయర్ కఠారి అనురాధ, మోహన్ దంపతుల హత్య కేసులో కోర్టు సంచలన తీర్పు వెలువరించింది. ఐదుగురు దోషులకు ఉరిశిక్ష ఖరారు చేస్తూ తీర్పు వెలువరించింది. సుమారు పదేళ్ల క్రితం 2015 నవంబరు 17న అప్పటి చిత్తూరు మేయర్ కఠారి అనురాధ, మోహన్ దంపతుల హత్య జరిగింది. నగర పాలక సంస్థ కార్యాలయంలోనే ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ కేసులో ఐదుగురు నిందితుల ప్రమేయం ఉందని చిత్తూరులోని ఆరో అదనపు జిల్లా సెషన్స్ కోర్టు న్యాయమూర్తి ఎన్.శ్రీనివాసరావు ఇటీవల తీర్పు ఇచ్చారు. ఈ మేరకు న్యాయస్థానంశుక్రవారం వారికి ఉరిశిక్ష విధించింది. ఈ కేసులో తొలుత 23 మందిని నిందితులుగా పేర్కొన్నారు. కాసరం రమేష్(ఏ22) తనకు కేసుతో సంబంధం లేదని పిటిషన్ దాఖలు చేయగా అతడి పేరును తొలగిస్తూ న్యాయస్థానం ఉత్తర్వులు ఇచ్చింది. ఎస్.శ్రీనివాసాచారి(ఏ21) కేసు విచారణ సాగుతుండగానే మృతిచెందారు. దాంతో 21 మంది నిందితులుగా ఉన్నారు. ఇందులో మేయర్ భర్త మోహన్ మేనల్లుడు శ్రీరామ్ చంద్రశేఖర్ అలియాస్ చింటు(ఏ1), గోవింద స్వామి శ్రీనివాసయ్య వెంకటాచలపతి అలియాస్ వెంకటేష్(ఏ2), జయప్రకాష్‌రెడ్డి అలియాస్ జయారెడ్డి(ఏ3), మంజునాథ్ అలియాస్ మంజు(ఏ4), మునిరత్నం వెంకటేష్(ఏ5)లు దోషులుగా తేలారు. దీంతో వారికి ఉరిశిక్ష విధించింది. దోషుల్లో ఏ1గా ఉన్న చింటూ రూ.70లక్షలు పరిహారం చెల్లించాలని న్యాయస్థానం ఆదేశించింది. కఠారి అనురాధ, మోహన్ వారసులకు రూ.50లక్షలు, గాయపడిన వేలూరి సతీష్ కుమార్ నాయుడికి రూ.20లక్షలు చెల్లించాలని స్పష్టం చేసింది. టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడిగా ఉన్న కఠారి మోహన్‌కు చింటూ మేనల్లుడు. వారి మధ్య వ్యక్తిగత, ఆర్థిక, రాజకీయ విభేదాలు తలెత్తాయి. ఈ నేపథ్యంలో మేయర్‌గా ఉన్న అనురాధ, మేనమామ మోహన్‌ను అడ్డు తొలగించుకోవాలని చింటూ నిర్ణయించుకున్నాడు. 2015 నవంబరు 17న చింటూ, మరో నలుగురు బురఖాలు ధరించి తుపాకులు, కత్తులతో చిత్తూరు నగరపాలక సంస్థ కార్యాలయంలోకి ప్రవేశించారు. కఠారి అనురాధపై చింటూ, మరికొందరు తుపాకులతో కాల్పులు జరపగా ఆమె అక్కడే నేలకొరిగారు. పక్క గదిలో ఉన్న కఠారి మోహన్‌ను కత్తులతో నరికారు. కొన ఊపిరితో ఉన్న మోహన్ వేలూరు సీఎంసీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ అదే రోజు మరణించారు. మేయర్ దంపతులను చంపే క్రమంలో అక్కడే ఉన్న వేలూరి సతీష్ కుమార్ నాయుడిని చంపేందుకు మంజునాథ్(ఏ4) యత్నించడంతో అప్పట్లో హత్యాయత్నం కేసు కూడా నమోదు చేశారు. ఇందులోనూ నేరం రుజువైంది. హంతకులకు ఆయుధాలు సమకూర్చడం, ఆశ్రయం ఇవ్వడం, ధనసాయం చేశారని మిగిలిన 16 మందిపై పోలీసులు అభియోగం మోపగా విచారణలో రుజువు కాలేదు. దీంతో వారిని నిర్దోషులుగా పేర్కొన్నారు. పదేళ్లకు తీర్పు వచ్చిన ఈ కేసులో ఏకంగా 352 వాయిదాలు పడ్డాయి. 130 మంది సాక్షులను విచారించారు. ఏ3, ఏ4గా ఉన్న జయప్రకాష్‌రెడ్డి, మంజునాథ్.. అరెస్టు అయినప్పటి నుంచి జైలులోనే ఉన్నారు. ఉరిశిక్ష ఖరారైన నేపథ్యంలో దోషులకు వైద్య పరీక్షలు నిర్వహించి కడప జైలుకు తరలించనున్నారు.

# ఎపిలో ఎన్టీఆర్ వైద్యసేవలు పునరుద్ధరణ

**మంత్రి సత్యకుమార్‌తో చర్చలు సఫలం**

**తక్షణం రూ.250 కోట్లు విడుదలకు అంగీకారం**

**అమరావతి, అక్టోబర్31(నినాదం):** ప్రైవేటు ఆస్పత్రుల అసోసియేషన్‌తో ఏపీ ప్రభుత్వం జరిపిన చర్చలు సఫలమయ్యాయి. ఆందోళన విరమించిన యాజమాన్యాలు.. రాష్ట్ర వ్యాప్తంగా ఎన్టీఆర్ వైద్యసేవల పునరుద్ధరణకు అంగీకారం తెలిపాయి. వెంటనే మరో రూ.250 కోట్ల బకాయిల చెల్లింపునకు ప్రభుత్వం అంగీకరించింది. ప్రైవేటు ఆస్పత్రుల అసోసియేషన్ ప్రతినిధులతో ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ శుక్రవారం సమావేశమయ్యారు. నవంబర్ చివరికల్లా పెండింగ్ బకాయిలు మొత్తం ఒకే విడతలో చెల్లిస్తామని హామీ ఇచ్చారు. బకాయిల చెల్లింపుపై మంత్రి స్పష్టమైన హామీ ఇవ్వడంతో వైద్యసేవల పునరుద్ధరణకు యాజమాన్యాలు అంగీకరించాయి. బకాయిలు చెల్లించాలన్న డిమాండ్‌తో గత 20 రోజులుగా ప్రైవేట్ నెట్‌వర్క్ ఆసుపత్రులు సమ్మె చేస్తున్నాయి. ప్రభుత్వం ప్రాథమికంగా రూ.250 కోట్ల బకాయిలు విడుదల చేసింది. దశల వారీగా మిగిలిన బకాయిలూ చెల్లిస్తామని ప్రకటించింది. అయినా సమ్మె కొనసాగించడంతో మొత్తం బకాయిలు వన్ టైం సెటిల్‌మెంట్ కింద నవంబర్ చివరికల్లా చెల్లించాలని నిర్ణయించింది. మొత్తంగా ప్రభుత్వ ఆస్పత్రుల అసోషియేషన్‌తో రాష్ట్ర ప్రభుత్వం జరిపిన చర్చలు సఫలమయ్యాయి. ఈ క్రమంలో సమ్మె విరమించాలని ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ కింద ఉన్న స్పెషాలిటీ ఆసుపత్రుల అసోసియేషన్ నిర్ణయించింది. వైద్య సేవా పథకం కింద సేవలన్నింటినీ పున:ప్రారంభించాలని నిర్ణయించినట్లు అసోసియేషన్ ప్రకటించింది.నవంబర్ 15లోపు 250 కోట్ల రూపాయలు విడుదల చేసేందుకు ప్రభుత్వం అంగీకరించిందని అసోషియేషన్ వెల్లడించింది. అన్ని బకాయిల పరిష్కారానికి ఒకేసారి సెటిల్‌మెంట్ విధానానికి ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చిందని పేర్కొంది. ఈ నిర్ణయాలు ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంలో ఆరోగ్య వ్యవస్థను మరింత బలోపేతం చేస్తాయని అసోసియేషన్ పేర్కొంది. ఈ మేరకు ఏపీ స్పెషాలిటీ ఆసుపత్రుల అసోసియేషన్ ప్రకటనను విడుదల చేసింది. తమ సమస్యల పరిష్కారానికి చొరవ చూపిన సీఎం చంద్రబాబు, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, ట్రస్ట్ వైస్ ఛైర్మన్ సుధాకర్, ఆరోగ్య శాఖ ప్రధాన కార్యదర్శి, ఆర్థిక శాఖ ప్రధాన కార్యదర్శి, వైద్య సేవ ట్రస్ట్ సీఈవోకు అసోసియేషన్ కృతజ్ఞతలు తెలియజేసింది.

# సభ్య సమాజం తలదించుకునేలా...!

**మరో కొడుకుతో సంసారం కోసం కోడలిపై ఒత్తిడి**

**ఇంట్లోనే నిర్బంధించి చిత్రహింసలు**

**పోలీసుల రంగప్రవేశంతో గుట్టు బట్టబయలు**

**ఏలూరు, అక్టోబర్31(నినాదం):** సభ్యసమాజం తలదించుకునేలా చేసిందో కుటుంబం. భార్యా, భర్తల బంధానికి విలువ లేదా అని అనిపించేలా వ్యవహరించింది. ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెంలో ఓ మహిళను అత్తంటి వాళ్లు వేధించిన తీరు తెలిస్తే మాత్రం షాక్ అవ్వాల్సిందే. జంగారెడ్డిగూడెంలో అమానుష ఘటన చోటు చేసుకుంది. భర్త సోదరుడిని సుఖ పెట్టాలని వివాహితను అత్తామామలు, తోడికోడలు వేధింపులకు గురిచేసారు. రెండేళ్ల క్రితం రంజిత్ కుమార్ అనే వ్యక్తితో మహిళకు వివాహం జరిగింది. వీరికి ఏడాది కొడుకు ఉన్నాడు. అయితే గత కొన్ని రోజులు ఓ విషయంపై అత్తమామలతో పాటు తోటి కోడలు కూడా మహిళను చిత్రహింసలు పెడుతున్నారు. భర్త సోదరిడితో మరొక వారసుడికి జన్మనివ్వాలంటూ ఇబ్బందులకు గురిచేస్తున్న పరిస్థితి. అయితే ఇందుకు వివాహిత ఒప్పుకోలేదు. దీంతో ఆగ్రహం వ్యక్తం చేసిన అత్తింటి వాళ్లు.. వివాహితను దాదాపు 10 రోజులు గదిలో నిర్బంధించారు. మహిళతో పాటు ఏడాది కొడుకును కూడా గదిలో బంధించారు. బంధించిన గదికి కరెంట్ , బాత్రూమ్, త్రాగు నీరు , తిండి లేకుండా అత్తంటి వారు అతి దారుణంగా ప్రవర్తించారు. మహిళకు జరుగుతున్న అన్యాయంపై హ్యూమన్ రైట్స్ స్టేట్ వైస్ చైర్ పర్సన్ మండెం లక్ష్మి, సభ్యులకు సమాచారం అందింది. బాధితురాలికి మద్దతు తెలుపుతూ ఇంటి ముందు మహిళా సంఘాలు టెంట్ వేసి నిరసనకు దిగాయి. సమాచారం అందిన వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని కుటుంబసభ్యులను పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# కృష్ణానదిలో పెరుగుతున్న వరద ప్రవాహం

**ప్రజలను అప్రమత్తం చేసిన అధికారులు**



**విజయవాడ, అక్టోబర్31(నినాదం):** కృష్ణానదిలో వరద ప్రవాహం గంట గంటకు పెరుగుతోంది. ప్రకాశం బ్యారేజ్ వద్ద ప్రస్తుతం ఇన్‌ఫ్లో, ఔట్‌ఫ్లో రెండూ సమానంగా ఉండి భారీ నీటి ప్రవాహం కొనసాగుతోంది. తాజా వివరాల ప్రకారం, బ్యారేజ్ వద్ద ఇన్‌ఫ్లో, ఔట్‌ఫ్లో రెండూ 5,38,867 లక్షల క్యూసెక్కులుగా నమోదయ్యాయి. పరిస్థితిని సమీక్షిస్తున్న అధికారులు రెండవ ప్రమాద హెచ్చరిక జారీ చేసే అవకాశం ఉందని సూచించారు. విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ మాట్లాడుతూ, కృష్ణా నదిలో వరద ఉధృతి పెరుగుతున్న నేపథ్యంలో పరీవాహక ప్రాంతాల ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలి. పొంగిపొర్లే వాగులు, కాలువలు దాటే ప్రయత్నం చేయరాదు. లోతట్టు ప్రాంత ప్రజలు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కృష్ణా నది పరివాహక ప్రాంతాల్లో వాగులు, వంకలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. ముఖ్యంగా గుంటూరు, కృష్ణా, నంద్యాల జిల్లాల్లో రోడ్డు రవాణా అంతరాయాలు చోటుచేసుకుంటున్నాయి. అధికారులు వరద ప్రభావిత మండలాల్లో ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలను సిద్ధంగా ఉంచారు. వాతావరణ శాఖ హెచ్చరికల ప్రకారం, వచ్చే 24 గంటల్లో కూడా కృష్ణా పరివాహక ప్రాంతాల్లో మోస్తరు నుండి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున వరద పరిస్థితి కొనసాగవచ్చని అంచనా వేస్తున్నారు. ప్రజలు అధికారుల సూచనలు పాటించి, అప్రమత్తంగా ఉండాలని విపత్తుల నిర్వహణ విభాగం విజ్ఞప్తి చేసింది.

# తుపాన్ గురించి మాట్లాడే అర్హత లేదు

**విపత్తు పరిశీలన అంటే రెడ్ కార్పెట్ వేసుకుని తిరగడం కాదు**

**జగన్‌కు ఘాటు సమాధానం ఇచ్చిన మంత్రి గొట్టిపాటి**



**అమరావతి, అక్టోబర్31(నినాదం):** మొంథా తుఫాన్ బాధితుల గురించి మాట్లాడే.. అర్హత మాజీ సీఎం జగన్‌కు లేదని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ విమర్శించారు. విపత్తు పరిశీలన అంటే రెడ్ కార్పెట్ వేసుకుని తిరిగిన జగన్‌కు ఏం తెలుస్తుందని ఎద్దేవా చేశారు. తుఫాను వల్ల పెద్ద ఎత్తున ప్రాణ నష్టం జరగలేదన్నది జగన్ బాదేమో అని ఘాటు వ్యాఖ్యలు చేశారు. ముందస్తు చర్యల్లో భాగంగా సీఎం చంద్రబాబు సూచనల మేరకు విద్యుత్ శాఖ అప్రమత్తమైందని గొట్టిపాటి తెలిపారు. తుఫాన్ సమయంలో ఏ ఒక్కరికీ ప్రాణ నష్టం జరగకూడదనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేసిందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. దాదాపు 1500 మంది విద్యుత్ శాఖ సిబ్బందిని ముందస్తు చర్యల్లో భాగంగా ప్రభావిత ప్రాంతాలకు పంపించినట్లు పేర్కొన్నారు. నష్టం జరిగిన 24 గంటల్లోనే విద్యుత్ వ్యవస్థను పునరుద్దరించామని తెలిపారు. దాదాపు 13వేల విద్యుత్ స్తంభాలు, 3 వేల కిలోమీటర్లు మేర కండక్టర్లు, 3 వేల మేర ట్రాన్స్‌ఫార్మర్లు దెబ్బతిన్నాయని మంత్రి వెల్లడించారు. వ్యవసాయ, ఆక్వాకు సంబంధించి వాలిపోయిన విద్యుత్ స్తంభాలు వంటివి మరో 48 గంటల్లో పునరుద్దరించేందుకు చర్యలు చేపడుతున్నట్లు మంత్రి రవికుమార్ తెలిపారు. కొన్ని చోట్ల గాలుల వేగం ఎక్కువగా ఉన్నందునే విద్యుత్ సరఫరాను నిలిపివేసినట్లు చెప్పారు. తుఫాన్ సమయంలో విద్యుత్ సిబ్బంది కూడా ప్రాణాలు పణంగా పెట్టి నిర్విరామంగా పని చేశారని గుర్తు చేశారు. ఈ మేరకు ప్రతీ ఒక్క విద్యుత్ సిబ్బందికి మంత్రి గొట్టిపాటి రవికుమార్ మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేశారు.

# మొంథా తుపాన్‌తో రూ.5,244 కోట్ల మేర నష్టం

**కేంద్రానికి రాష్ట్రప్రభుత్వం నివేదిక అందజేత**

**అమరావతి, అక్టోబర్31(నినాదం):** ఏపీలో 'మొంథా' తుపాను బీభత్సంతో వాటిల్లిన నష్టంపై కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమిక నివేదిక అందించింది. మొత్తం రూ.5,244 కోట్ల మేర నష్టం వాటిల్లినట్లు వెల్లడించింది. తుపాను ప్రభావిత ప్రాంతాల పరిశీలనకు కేంద్ర బృందాలను పంపాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రానికి తక్షణ సాయం చేయాలని కోరారు. 249 మండలాల పరిధిలో 1,434 గ్రామాలు, 48 పట్టణాలపై తుపాను ప్రభావం పడినట్లు ప్రాథమిక నివేదికలో పేర్కొన్నారు.

# ప్రపంచ పర్యాటక కేంద్రంగా ఏపీ

**4నుంచి 6 వరకు లండన్ పర్యటన**

**రాష్ట్ర మంత్రి కందుల దుర్గేష్ వెల్లడి**



**అమరావతి, అక్టోబర్31(నినాదం):** ప్రపంచ పర్యాటక యవనికపై ఏపీని నిలబెడుతామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి కందుల దుర్గేష్ వ్యాఖ్యానించారు. నవంబరు 4వ తేదీ నుంచి 6 వ తేదీ వరకు లండన్ లో పర్యటిస్తున్నట్లు తెలిపారు. నవంబర్ 2వ తేదీన లండన్ పర్యటనకు బయలు దేరుతున్నట్లు చెప్పుకొచ్చారు. వరల్డ్ ట్రావెల్ మార్కెట్ (డబ్ల్యూటీఎం)-2025 ప్రదర్శనలో పాల్గొంటున్నట్లు వివరించారు. లండన్ పర్యటనలో 30 మంది విదేశీ ప్రతినిధులతో ఏపీ పర్యాటక రంగ అభివృద్ధిపై చర్చలు జరుపుతామని వెల్లడించారు మంత్రి కందుల దుర్గేష్. శుక్రవారం మీడియాతో మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడారు. ఏపీని ప్రపంచ పర్యాటక గమ్యస్థానంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా విదేశీ పర్యటన ఉంటుందని పేర్కొన్నారు. డబ్ల్యూటీఎం వేదికగా ఏపీ స్టాల్‌ను ఏర్పాటు చేసి రాష్ట్ర పర్యాటక ప్రదేశాలకు ప్రాచుర్యం కల్పిస్తామని తెలిపారు. లండన్ పర్యటనలో భాగంగా పలు దేశాల్లో పర్యాటక రంగం ఎలా అభివృద్ధి చెందుతున్నదో అధ్యయనం చేస్తామనిపేర్కొన్నారు మంత్రి కందుల దుర్గేష్. ఏపీ పర్యాటకానికి అంతర్జాతీయ స్థాయి గుర్తింపు తీసుకువచ్చేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పుకొచ్చారు. ఏపీకి ప్రపంచ వ్యాప్తంగా ఉన్న పర్యాటకులు పెద్ద సంఖ్యలో రాష్ట్రానికి తరలి వచ్చేందుకు కృషి చేస్తామని వివరించారు. ఏపీ పర్యాటక రంగాన్ని విశ్వవ్యాప్తం చేయడం వల్ల విదేశీ పర్యాటకుల తాకిడి పెరిగి పర్యాటక రంగం అభివృద్ధి చెందుతుందని ఉద్ఘాటించారు. తద్వారా ఏపీలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు సైతం పెరుగుతాయని భావిస్తున్నామని మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు.

# తిరుమలలో మరోమారు చిరుత కలకలం

**అప్రమత్తంగా ఉండాలని**

**టీటీడీ అధికారుల హెచ్చరిక**



**తిరుమల, అక్టోబర్31(నినాదం):** తిరుమలలో మరోమారు చిరుత కలకలం రేపింది. దీంతో అప్రమత్తంగా ఉండాలని టిటిడి అధికారుల హెచ్చరిక చేశారు. తిరుమల శ్రీవారి మెట్టు మార్గంలో చిరుతపులి సంచారం కలకలం రేపింది. శ్రీనివాసమంగాపురం నుంచి తిరుమలకు వెళ్లే మార్గంలో ఇది కనిపించింది. 150వ మెట్టు వద్ద రోడ్డు దాటుతున్న చిరుతను చూసి భక్తులు కేకలు వేశారు. సులభ్ కార్మికుల సమాచారంతో అటవీ శాఖ అధికారులు ఘటనాస్థలికి చేరుకున్నారు. చిరుత సంచారం ఉన్నట్లు నిర్ధారించారు. భద్రతా చర్యల్లో భాగంగా 800వ మెట్టు వద్ద, శ్రీవారి మెట్టు ప్రారంభ ప్రాంతంలో భక్తులను తాత్కాలికంగా నిలిపివేశారు. ప్రస్తుతం భక్తులను 100-150 మందిని గుంపులుగా మాత్రమే అనుమతిస్తున్నారు. అటవీ అధికారులు చిరుతను గుర్తించేందుకు ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. భక్తులు జాగ్రత్తగా ఉండాలని.. సిబ్బందితో సమన్వయం చేసుకుని మెట్టు మార్గం ద్వారా తిరుమల చేరాలని సూచించారు. చిన్నపిల్లలను చేత పట్టుకొని వెళ్లాలన్నారు.

# తుఫాన్ బాధితులందరికీ తక్షణ సాయం

**కాకినాడ జిల్లా కలెక్టర్, అధికారుకు పవన్ ఆదేశం**



**అమరావతి, అక్టోబర్31(నినాదం):** మొంథా తుఫానుతో నష్టపోయిన ప్రతి ఒక్కరికీ న్యాయం చేయాలని అధికారులకి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ దిశానిర్దేశం చేశారు. కాకినాడ జిల్లా కలెక్టర్, వివిధ శాఖల అధికారులతో ఏపీ సచివాలయంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పవన్ కల్యాణ్ శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తుఫాను అనంతర ఉపశమన చర్యలపై అధికారులకి కీలక ఆదేశాలు జారీ చేశారు డిప్యూటీ సీఎం. కాకినాడ జిల్లా పరిధిలో పంట నష్టం, ఆస్తి నష్టం అంచనాలని పకడ్బందీగా రూపొందించాలని మార్గనిర్దేశం చేశారు. అలాగే, పిఠాపురం నియోజకవర్గంలో వరద ప్రభావిత పరిస్థితిపై ఆరా తీశారు పవన్ కల్యాణ్. కాకినాడ జిల్లా తీర ప్రాంత గ్రామాల రక్షణపై బృహత్ ప్రణాళిక రచించాలని సూచించారు. పంట నష్టపోయిన ప్రతి రైతుకీ న్యాయం జరగాలని ఆదేశించారు. ఏలేరు కాలువ గట్టు పటిష్టతకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని ఆజ్ఞాపించారు. మల్లవరం పత్తి రైతులకు న్యాయం చేయాలని పవన్ కల్యాణ్ సూచించారు.

HINDUJA HOUSING FINANCE

**హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్**

ప్రధాన కార్యాలయం: నెం. 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట, చెన్నై-600015.
CIN U65922TN2015PLC10093 www.hindujahousingfinanace.com,

అనుబంధం-4 | స్వాధీనత ప్రకటన | (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్ 2002 కింద మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని సెక్షన్ 13(12)తో పాటు రూల్ 3 హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (HHFL) యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు అధికారాలను వినియోగించుకుంటూ, కంపెనీ అధీకృత అధికారి రుణగ్రహీత(లు) / హామీదారు(లు)కి నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించాలని డిమాండ్ నోటీసు(లు) జారీ చేశారు. రుణగ్రహీత మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, దిగువ సంతకందారుడు సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ నియమాలు, 2002లోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (4)తో పాటు చదవబడిన నియమం 8 కింద అతనికి ఇవ్వబడిన అధికారాలను ఉపయోగించి క్రింద వివరించిన ఆస్తిని స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీత(లు) / హామీదారు(లు) మరియు సాధారణ ప్రజలకు తెలియజేయడమైనది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలకు రుణగ్రహీత దృష్టికి తేవడమైనది. ముఖ్యంగా రుణగ్రహీతను మరియు సాధారణంగా ప్రజలను హెచ్చరిచడమేమనగా ఆస్తితో వ్యవహరించవద్దని మరియు ఆస్తితో జరిగే ఏవైనా లావాదేవీలు HHFL వారికి దిగువ పేర్కొన్న మొత్తానికి మరియు దానిపై వడ్డీతో & ఛార్జీకి లోబడి ఉంటాయి.

| క్ర. సం. | రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/హామీదారు పేరు/ ఎల్ఏఎన్/రుణ మొత్తం | డిమాండ్ నోటీస్ తేది & మొత్తం | స్వాధీనత తేది |
|---|---|---|---|
| 1 | 1. శ్రీ ప్రత్తిపాటి కొండల్ రావు, ...రుణగ్రహీత 2. శ్రీమతి ప్రత్తిపాటి కుమారి, ...సహ-రుణగ్రహీత నివాసం: 1-20/1, ధరణికోట, రూరల్, అమరావతి, ఆంధ్రప్రదేశ్- 522020. రుణ ఖాతా నం. AP/GNT/GNTR/A000000787 | 18-06-2025 Rs. 3,74,551/- | 30-10-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): పల్నాడు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, అమరావతి ఉప జిల్లా, అమరావతి మండలం, ధరణికోట గ్రామం డి.నెం. 200-1, అసెస్‌మెంట్ నం. 1924, డోర్ నెం.8-69/1, ఆర్‌సిసి ఇంటితో 59 చ.గ.లు లేదా 350 చ.అ.ల సైట్ మరియు అన్ని స్థాపనలు మరియు ఫిట్టింగ్‌లతో ఇల్లు యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: వరగాని బాబురావు ఇల్లు దక్షిణం: నందూరి దేవిడ్ ఇల్లు పశ్చిమం: కటారి రాజేంద్ర ఇల్లు ఉత్తరం: రోడ్డు | | |
| 2 | 1. శ్రీ లక్ష్మా రెడ్డి కాపూరు, ...రుణగ్రహీత 2. శ్రీమతి లక్ష్మి కాపూరు, ...సహ రుణగ్రహీత నివాసం: డోర్ నెం: 3-57, తుమ్మలపాలెం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్, భారతదేశం- 522309. రుణ ఖాతా నెం. AP/VWD/VJDA/A000000844 | 17-06-2025 Rs.14,13,601/- | 29-10-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): బాపట్ల జిల్లా, చెరుకుపల్లి ఉప జిల్లా చెరుకుపల్లి మండలం, ఆరేల్లి శివారు, తూర్పుపాలెం గ్రామపంచాయతీ ప్రాంతం, మట్టివారిపాలెం ప్రాంతం, ఆరేపల్లి గ్రామం, డి.నెం. 486, విస్తీర్ణం 732.18 చ.గ.లు సైట్ మరియు ప్లింత్ ఏరియా గ్రౌండ్ ఫ్లోర్ ఆర్‌సిసి 1000 చ.అ.లు మరియు ఏసిసి 250 చ.అ.లు ఆర్‌సిసి దాబా ఇంటి యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: పంచాయితీ బజార్ దక్షిణం: తూము శివ రామ కృష్ణ స్థలం, ఇల్లు పడమర: విశ్వంధుని రంగారావు స్థలం, ఇల్లు ఉత్తరం: మట్టి సుబ్బారావు స్థలం, ఇల్లు. | | |

ప్రదేశం: ఆంధ్ర ప్రదేశ్, తేది: 01.11.2025 (అధీకృత అధికారి), హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

HINDUJA HOUSING FINANCE

**హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్**

హెడ్ ఆఫీస్: "నెం. 167-169". 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై-600015.
www.hindujahousingfinanace.com, CIN U65922TN2015PLC10093

అనుబంధము-IV | స్వాధీనత ప్రకటన | (స్థిరాస్తి కొరకు)

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధన 2002లోని నిబంధన 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలు వినియోగించుకుంటూ **హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (హెచ్‌హెచ్ఎఫ్ఎల్)** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకముదారు దిగువ తెలిపిన రుణగ్రహీత(లు)/హామీదారు(లు)కు డిమాండ్ నోటీసును(లు) జారీచేసి, బకాయి మొత్తమును సదరు నోటీసు స్వీకరణ తేదీ నుంచి 60 రోజులలోపుగా తిరిగి చెల్లించమని వారిని కోరడమైనది. సదరు రుణగ్రహీత బకాయి మొత్తం చెల్లించుటలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8తో చదవబడు సదరు చట్టంలోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ ఈ క్రింద తెలిపిన ఆస్తిని క్రింది సంతకముదారు స్వాధీనం చేసుకోవడమైనదని రుణగ్రహీత(లు)కు/హామీదారు(లు)కు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయడమైనది. మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల లభ్యతకు సంబంధించి సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (8) నిబంధనలు గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది. కావున ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒకవేళ జరిపినట్లయితే హెచ్‌హెచ్ఎఫ్ఎల్‌గా వారికి చెందవలసినబకాయి మొత్తం మరియు వడ్డీ క్రింద వర్తించును.

| క్ర. సం. | రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/హామీదారు పేరు/రుణ ఖాతా నెం. | డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం | స్వాధీనతా తేది |
|---|---|---|---|
| 1 | 1. శ్రీ బొర్రా ఓబుల్ రెడ్డి తండ్రి బి. నాగి రెడ్డి (రుణగ్రహీత), 2. శ్రీమతి బొర్రా సంపూర్ణ కేరాఫ్ బి. ఓబుల్ రెడ్డి (సహ-రుణగ్రహీత), ఇరువురి నివాసం: ఇంటి నెం. 5-520, 9వ వీధి, టైలర్స్ కాలనీ, కొత్తూరు, నెల్లూరు - 524004. **రుణ ఖాతా నెంబ. AP/NLR/NLOR/A000000579.** | 17/06/2025 రూ. 18,11,443/- | 30-10-2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):** ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా, నెల్లూరు రిజిస్ట్రార్, బుచ్చిరెడ్డి పాలెం సబ్ రిజిస్ట్రార్, బుచ్చిరెడ్డిపాలెం మండలం, జొన్నవాడ గ్రామం, సర్వే నెం. 94, అసెస్‌మెంట్ నెం: 439, డి.నెం. 3-39. ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా, నెల్లూరు రిజిస్ట్రార్, బుచ్చిరెడ్డి పాలెం సబ్ రిజిస్ట్రార్, ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా మరియు సరిహద్దులు: ఉత్తరం: దారిలీస్తుందికందికట్టు భవనమ్మ ఇల్లు నుండి ప్యాసేజ్ స్థలం, దక్షిణం: ఆలయానికి దారితీసే రోడ్డు, తూర్పు: పంచాయతీ రోడ్డు, పడమర: కందికట్టు భవనమ్మ ఇల్లు. ఈ సరిహద్దులతో 9 అంకణాలు లేదా 72 చ॥గ॥ల విస్తీర్ణంలో స్థల నిర్మాణం 6 అంకణాలు లేదా 432 చ॥అ॥ల ఆర్‌సిసి రూఫ్ గల ఇల్లు ఈ ఇంటికి స్థిర తలుపులు, తలుపు ఫ్రేమ్‌లు, కిటికీలు, సీలింగ్ మెటీరియల్స్, ఒక అడుగు స్థలం, హెచ్.ఎస్.సి. నెం. 3241301001629, మీటర్ సెక్యూరిటీ డిపాజిట్, ఎలక్ట్రికల్ ఫిట్టింగ్‌లు, వైరింగ్, బాత్ రూమ్, నాలుగు వైపుల కాంపౌండ్ వాల్, హ్యాండ్ పంప్ మొదలైనవి, మరియు అన్ని సౌలభ్య హక్కులతో సహా. | | |
| 2 | 1. శ్రీమతి బండి శిరీషా కేరాఫ్ బి. కిషోర్ (రుణగ్రహీత), 2. శ్రీ బండి కిషోర్ తండ్రి డి. శ్రీరాములు (సహ-రుణగ్రహీత), ఇద్దరి నివాసం: కసుమూరు (గ్రా॥), వెంకటాచలం (మం॥), నెల్లూరు జిల్లా-524320. **రుణ ఖాతా నెంబ. AP/NLR/NLOR/A000000372.** | 15/05/2025 రూ. 7,34,816/- | 30-10-2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):** రిజిస్ట్రేషన్ జిల్లా గూడూరు మరియు నెల్లూరు, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయము బుజ బుజ వద్ద కాసుమూరు గ్రా॥, కాసుమూరు గ్రామపంచాయతీ, వెంకటాచలం మం॥ వద్ద సర్వే నెం. 221లో 18 అంకణాల విస్తీర్ణములో 144 చ॥గ॥ల స్థల, 6 అంకణాలు లేదా 432 చ॥అ॥లు, ఆర్‌సిసి రూఫ్ గృహముతో అసెస్‌మెంట్ నెం. 1521తో భూమి మరియు భవనము యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: వీధి, పడమర: గుంజి పెంచలయ్య ఇల్లు, ఉత్తరం: చల్ల సుధాకర్ ఇల్లు, దక్షిణం: రోడ్డు. ఈ సరిహద్దుల్లో 18 అంకణాల విస్తీర్ణంలో 144 చ॥గ॥ల స్థలం, 6 అంకణాలు లేదా 432 చ॥అ॥ల విస్తీర్ణంలో ఆర్‌సిసి రూఫ్ ఇల్లు. ఈ ఇంటికి స్థిర తలుపులు, తలుపుల ఫ్రేమ్‌లు, కిటికీలు, సీలింగ్ మెటీరియల్స్, ఒక అడుగు స్థలం, కరెంట్ సర్వీసు నెం. 3511537000092, మీటర్, సెక్యూరిటీ డిపాజిట్, ఎలక్ట్రికల్ ఫిట్టింగ్‌లు, వైరింగ్, లాట్రిన్ బాత్రూమ్, నాలుగు వైపుల కాంపౌండ్ గోడలు, హ్యాండ్ పంప్ మొదలైనవి. దీనికి అనుబంధంగా ఉన్న అన్ని సౌలభ్య హక్కులతో సహా. | | |
| 3 | 1. శ్రీ మీధురి పవన్ తండ్రి ఎం. జాన్ భాస్కర్ (రుణగ్రహీత), 2. శ్రీమతి మీధురి మస్తానమ్మ (సహ-రుణగ్రహీత), ఇరువురి నివాసం: హరిజనవాడ, చింతారెడ్డి పాలెం, నెల్లూరు - 524002. **రుణ ఖాతా నెంబ. AP/NLR/NLOR/A000000649.** | 17/06/2025 రూ. 8,90,846/- | 30-10-2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):** ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు రిజిస్ట్రార్, నెల్లూరు జిల్లా, స్టోన్‌హౌస్ సబ్ రిజిస్ట్రార్, నెల్లూరు కార్పొరేషన్, చింతారెడ్డిపాలెం ఏరియా, హరిజనవాడ, సర్వే నెం. 202లో 12 అంకణాలు లేదా 96 చ॥గ॥ల స్థలం విస్తీర్ణములో గ్రౌండ్ ఫ్లోర్ ఆర్‌సిసి రూఫ్ గృహము, అసెస్‌మెంట్ ఎం. 1031100931 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: కమతం ఆరోగ్య స్వామి ఇల్లు, దక్షిణం: సిమెంట్ రోడ్డు, తూర్పు: ఉమ్మడి మార్గం, పడమర: సిమెంట్ రోడ్డు. ఈ సరిహద్దులలో 12 అంకణాలు లేదా 96 చ॥గ॥ల స్థలం, 648 చ॥అ॥ల విస్తీర్ణంలో గ్రౌండ్ ఫ్లోర్‌లో ఆర్‌సిసి రూఫ్ ఇల్లు, ఇల్లు స్థిర తలుపులు, తలుపు ఫ్రేమ్‌లు, కిటికీలు, పైకప్పు సామగ్రి, ఒక అడుగు స్థలం, కరెంట్ సర్వీస్ నెం: 3511228001312 మొదలైనవి, విద్యుత్ అమరికలు, వైరింగ్, బాత్ రూమ్ మరియు అన్ని సౌలభ్య హక్కులతో సహా. | | |
| 4 | 1. శ్రీమతి సరిత చిట్టేటి, చిట్టేటి రవి కుమార్ (రుణగ్రహీత), 2. శ్రీ చిట్టేటి రవి కుమార్ తండ్రి సి. చిన్న రమణయ్య (సహ-రుణగ్రహీత), ఇరువురి నివాసం: హరిజనవాడ, న్యూకాలనీ, గుడ్లదోనా గ్రామం, కలిగిరి మండలం, నెల్లూరు జిల్లా- 524225. **రుణ ఖాతా నెంబ. AP/NLR/NLOR/A000000742.** | 18/06/2025 రూ. 6,11,520/- | 31-10-2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):** ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా, వింజమూర్ సబ్ రిజిస్ట్రార్, కలిగిరి మండలం, తూర్పు గుడ్లదోన గ్రామపంచాయత్ ప్రాంతం, సర్వే నెం. 768-3, అసెస్‌మెంట్ నెం. 271 యావదాస్తి. తూర్పు గుడ్లదోన గ్రామం, నెల్లూరు జిల్లా లో ఆర్‌సిసి స్లాబ్ గృహము యావదాస్తి. స్థలం సరిహద్దులు: ఉత్తరం: చిట్టేటి శివ కుమార్ ఖాళీ స్థలం, దక్షిణం: రోడ్డు, తూర్పు: రోడ్డు, పడమర: రోడ్డు. ఈ సరిహద్దుల్లో 33 అకంణాలు లేదా 264 చ॥గ॥ల స్థలం, 182 చ॥అ॥ల విస్తీర్ణములో నిర్మించిన ఆర్‌సిసి స్లాబ్ ఇల్లు మరియు 506 చ॥అ॥ల విస్తీర్ణములో నిర్మించిన ఎసిసి షీట్ గృహము, అన్ని ఫిట్టింగ్‌లు & ఫిక్చర్‌లు సహా అన్ని హక్కులు. | | |
| 5 | 1. శ్రీ షేక్ హుస్సేన్ తండ్రి ఎస్. హాజీ బాషా (రుణగ్రహీత), 2. శ్రీ షేక్ హాజీ బాషా తండ్రి ఎస్. అహ్మద్, (సహ-రుణగ్రహీత), ఇరువురి నివాసం: ఇంటి నెం. 4-235-ఎ, వనం తోపు వీధి, సూళ్లూరుపేట, నెల్లూరు జిల్లా -524121. **రుణ ఖాతా నెంబ. AP/NLR/NLOR/A000000297.** | 21/06/2025 రూ. 15,49,507/- | 31-10-2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):** ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా, సుల్లూరుపేట మున్సిపాలిటీ మరియు మం॥, వన్నంతోపు వీధి ఏరియా, సుల్లూరుపేట వద్ద సర్వే నం. 20లో భూమి విస్తీర్ణం 17 అంకణాలు 24 చ॥అ॥లు లేదా 1248 చ॥అ॥లు లేదా 138.66 చ॥గ॥లు మరియు ప్రస్తుతం ఎసిసి ఇల్లు విస్తీర్ణం 525 చ॥అ॥లతో భూమి మరియు భవనము డి.నెం.4-235/ఏ యావదాస్తి. ఉత్తరం: కర్లపూడి కమలమ్మ ఇల్లు మరియు స్థలం, దక్షిణం: షేక్ ముంతాజ్ బీ ఇల్లు మరియు స్థలం మరియు 5 అడుగుల వెడల్పు దారి, తూర్పు: షేక్ ఫాతిమా బీ ఇల్లు, పడమర: అయిత రామ మోహనరావు స్థలం. కొలతలు: తూర్పు - పడమర: ఉత్తరం వైపు: 48 అడుగులు, తూర్పు - పడమర: దక్షిణం వైపు: 48 అడుగులు, ఉత్తరం-దక్షిణం: తూర్పు వైపు: 26 అడుగులు, ఉత్తర దక్షిణం: పడమర వైపు: 26 అడుగులు, మొత్తం విస్తీర్ణం: 138.66 చ॥గ॥లు. పైన పేర్కొన్న ఆస్తి గూడూరు రిజిస్ట్రేషన్ జిల్లా మరియు రిజిస్ట్రేషన్ ఉప జిల్లా సుల్లూరుపేటలో ఉంది, పైన తెలిపిన రుణగ్రహీతలు ఈ రోజు, నెల మరియు సంవత్సరమును టైటిల్ డీడ్‌ల డిపాజిట్ మెమోరాండంను అమలు చేసి, సంతకం చేసిన సాక్షిగా నిలిపారు. | | |
| 6 | 1. శ్రీ బొచ్చు శివయ్య తండ్రి బి. వెంకయ్య (రుణగ్రహీత), 2. శ్రీమతి బొచ్చు జగదీశ్వరి భర్త బి. వెంకటయ్య (సహ-రుణగ్రహీత), ఇరువురి నివాసం: నవలాకులతోట, నవాబ్‌పేట, నెల్లూరు జిల్లా -524121. **రుణ ఖాతా నెంబ. AP/NLR/NLOR/A000000348.** | 20/06/2025 రూ. 21,83,765/- | 30-10-2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):** ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా, నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, స్టోన్ హౌస్‌పేట సబ్-రిజిస్ట్రేషన్, నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్, అల్లీపురం మజారా, నవలకులతోటలు ప్రాంతం, సర్వే నెం. 242/3 లో 16 అంకణాలు లేదా 128 చ॥గ॥ల స్థలంలో ఆర్‌సిసి గృహము అసెస్‌మెంట్ నెం. 1015 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: కస్తూరిశెట్టి భూమి, దక్షిణం: ప్యాసేజ్, తూర్పు: ఎస్‌డి తహెరున్నిసాఇల్లు, పడమర: ఎస్‌కె షబీరా ఇల్లు. ఈ సరిహద్దులలో 16 అంకణాలు లేదా 128 చ॥గ॥ల స్థలం, 14 అంకణాలు లేదా 1008 చ॥అ॥ల ఆర్‌సిసి ఇల్లు మరియు అన్ని ఈజ్‌మెంట్ హక్కులతో. | | |
| 7 | 1. శ్రీ మాదాల మల్లికార్జున తండ్రి ఎం. తిరుపతి నాయుడు (రుణగ్రహీత), 2. శ్రీమతి మాదాల శాంతి కుమారి భర్త మాదాల మల్లికార్జున (సహ-రుణగ్రహీత), ఇరువురి నివాసం: కావలి, ముస్తాపురం, కలిగిరి (మం॥) నెల్లూరు జిల్లా - 524234. **రుణ ఖాతా నెంబ. AP/NLR/NLOR/A000000350.** | 20/06/2025 రూ. 8,34,336/- | 31-10-2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):** ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా, నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, ఆత్మకూర్ సబ్-రిజిస్ట్రేషన్, కలిగిరి, కలిగిరి మండలం, కావలి, ముస్తాపురం గ్రామపంచాయత్, కావలి ముస్తాపురం గ్రామం, సర్వే నెం. 398, పంచాయితీ అసెస్‌మెంట్ నెం: 99, 20 అంకణాలు లేదా 160 చ॥గ॥ల స్థలం యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: రోడ్డు, దక్షిణం: మాలపాటి జనార్ధన్ నాయుడు ఇల్లు, తూర్పు: బెల్లంకొండ రమణయ్య ఇల్లు, పడమర: మండల కామాక్షయ్య నాయుడు ఇల్లు. ఈ సరిహద్దులలో 40 అంకణాలు లేదా 320 చ॥గ॥ల స్థలం, 936 చ॥అ॥లు లేదా ఆర్‌సిసి రూఫ్ ఇల్లు, ఈ ఇంటికి స్థిర తలుపులు, తలుపు ఫ్రేములు, కిటికీలు, సీలింగ్ మెటీరియల్స్, ఒక అడుగు స్థలం సెక్యూరిటీ డిపాజిట్, వైరింగ్, లాట్రిన్, బాత్రూమ్, నాలుగు వైపుల కాంపౌండ్ గోడలు, హ్యాండ్ పంప్ మొదలైనవి మరియు అన్ని సౌలభ్య హక్కులతో సహా.. | | |
| 8 | 1. శ్రీ ఉమ్మారెడ్డి సునీల్ కుమార్ తండ్రి యు. సుందర్ రాజు (రుణగ్రహీత), 2. శ్రీమతి ఉమ్మారెడ్డి సుష్మ తండ్రి యు. సునీల్ కుమార్ (సహ-రుణగ్రహీత), ఇరువురి నివాసం: ఇంటి నెం. 4-47 డి, హరిజనవాడ, బుచ్చిరెడ్డిపాలెం, దామనమడుగు, నెల్లూరు జిల్లా - 524137. **రుణ ఖాతా నెంబ. AP/NLR/NLOR/A000001052.** | 24/06/2025 రూ. 7,47,536/- | 30-10-2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):** ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా, నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, బుచ్చిరెడ్డిపాలెం ఉప-జిల్లా, బుచ్చిరెడ్డిపాలెం మండలం, దామరమడుగు గ్రామం, హరిజనవాడ, సర్వే నెం: 278లోని భూమి, 15 అంకణాలు లేదా 120 చ॥గ॥ల విస్తీర్ణం, అసెస్‌మెంట్ నెం. 1832, హెచ్ఎస్‌సి నెం: 3724213003753 ఆఫ్ 9.66 అంకణాలు లేదా 695.52 చ॥అ॥లలో ఆర్‌సిసి రూఫ్ గృహము యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: షెడ్యూల్ ఇల్లు మరియు ప్యాసేజ్ మధ్య ఉమ్మారెడ్డి శేషమ్మ ఇల్లు, దక్షిణం: ఉమ్మారెడ్డి విజయకుమారి ఇల్లు, తూర్పు: షెడ్యూల్ ఇల్లు & ఉమ్మడి ఖాళీ వ్యవసాయ భూమి మధ్య ప్యాసేజ్, పడమర: ఉమ్మారెడ్డి శాంతి ఖాళీ స్థలం. ఈ సరిహద్దులలో 15 అంకణాలు లేదా 120 చ॥గ॥ల విస్తీర్ణము. ఈ ఇంటికి 9.66 అంకణాలు లేదా 695.52 చ॥అ॥ల ఆర్‌సిసి రూఫ్ గృహము, దీనికి ఫిక్స్‌డ్ డోర్లు, డోర్ ఫ్రేమ్‌లు, కిటికీలు, సీలింగ్ మెటీరియల్స్, ఒక అడుగు స్థలం, కరెంట్ సర్వీస్, మీటర్, సెక్యూరిటీ డిపాజిట్, ఎలక్ట్రికల్ ఫిట్టింగ్‌లు, వైరింగ్, లాట్రిన్, బాత్రూమ్, నాలుగు వైపులా కాంపౌండ్ వాల్స్, హ్యాండ్ పంప్ మొదలైనవి, మరియు అక్కడ ఉన్న అన్ని సౌలభ్య హక్కులు మరియు ఉపకరణంతో సహా. | | |
| 9 | 1. శ్రీ మక్కిన రవీంద్ర తండ్రి ఎం. నరసయ్య (రుణగ్రహీత), 2. శ్రీమతి మక్కిన అనుసూర్య భర్త ఎం. నరసయ్య (సహ-రుణగ్రహీత), ఇరువురి నివాసం: 1బి-2-605/బి6, సిరిగార్డెన్స్, ఎ-బ్లాక్, పెద్ద చెరుకూరు, అల్లిపురం, నెల్లూరు జిల్లా - 524002. **రుణ ఖాతా నెంబ. AP/NLR/NLOR/A000001255.** | 20/06/2025 రూ. 30,80,455/- | 30-10-2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):** ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, స్టోన్‌పేట సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్, నెల్లూరు రూరల్ మం॥, వావిలేటి గ్రామపంచాయతీ, వావిలేటిపాడు గ్రా॥, భూమి సర్వే నెం. 110/3లో ఎ. 2.13 సెంట్ల విస్తీర్ణంతో ఎ. 2.09 సెంట్లు, పట్టా నెం. 233, సర్వే నెం. 110-2లో ఎ. 1.00 సెంట్ల భూమి, సర్వే నెం. 108-1లో ఎ. 2.07 1/2 సెంట్ల భూమి, మొత్తం ఎ. 3.07 1/2 సెంట్ల భూమి, కొలతలు ప్రకారం దక్షిణ భాగంలో ఎ. 3.12 1/2 సెంట్ల భూమి మొత్తం ఎ. 1.56 1/4 భూమిలో ఎ. 3.65 1/4 సెంట్లు లేదా 1.479 హెక్టార్ల భూమిని ఇతర సహ-యజమానులతో కలిపి పొందారు. D.T.C.P నెల్లూరు ఎల్.పి. నెం.113/2007/ఆర్/ఓ/ఎన్ఎల్ఆర్ మరియు 126/2007/ఆర్/ఓ/ఎన్ఎల్ఆర్ ఆమోదించిన వే లేఅవుట్ ద్వారా భూమిని నివాస గృహ స్థలంగా మార్చారు. "సత్యం గ్రుగర్ కె" బ్లాక్ ప్లాట్ ఆవరణ నెం. 03లో 44.60 అంకణాల ప్లాట్ నెం. 4, ఇందులో 52.50 అంకణాలు ఉన్నాయి, మొత్తం 97.10 అంకణాలు మరియు ఎస్-బ్లాక్ ప్లాట్ నెం. 13లో 49.65 అంకణాలు ఉన్నాయి, మొత్తం 97.10 అంకణాలు మరియు ఎస్-బ్లాక్ ప్లాట్ నెం. 13లో 49.65 అంకణాలు ఉన్నాయి. 14.16 అంకణాలు మరియు ప్లాట్ నెం: 14 లో 57.67 అంకణాలు దక్షిణ భాగం ఉంది, మొత్తం 22.06 అంకణాలు 133.32 అంకణాలు లేదా 1066.56 చ॥గ॥ల ఖాళీ స్థలం యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ఉత్తరం: ఈ దిశలో 120'-00 కొలతలు కలిగిన ఎస్-బ్లాక్ కొలతలు కలిగిన ప్లాట్ నెంబ. 13 & 14 లలోని మిగిలిన స్థలం, దక్షిణం: 33'.00" వెడల్పు లేఅవుట్ రోడ్డు, ఈ దిశలో కొలతలు 120'-00, తూర్పు: 33'.00" వెడల్పు లేఅవుట్ రోడ్డు, ఈ దిశలో కొలతలు 80'-00, పడమర: 33'.00" వెడల్పు లేఅవుట్ రోడ్డు, ఈ దిశలో కొలతలు 80'-00 ఈ సరిహద్దుల లోపల 133.32 అంకణాలు లేదా 1066.56 చ॥గ॥ల ఖాళీ స్థలం 5.328 అంకణాలు లేదా 42.624 చ॥గ॥ల విభజించబడని వాటా, దానికి సంబంధించిన అన్ని సౌలభ్య హక్కులతో. బి-షెడ్యూల్: పైన తెలిపిన ఎ షెడ్యూల్‌లో గల "పృథ్వీ నివాస్" రెసిడెన్షియల్ అపార్ట్‌మెంట్‌లోని డూప్లెక్స్ ఫ్లాట్ నందు 1292 చ॥అ॥ల విస్తీర్ణముతో 3వ అంతస్తులోని ఫ్లాట్ నెం 301 మరియు నాల్గవ అంతస్తులోని ఫ్లాట్ నెం. 401 కలిగిన ఆస్తి యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ఖాళీ స్థలం, దక్షిణం: ఖాళీ స్థలం, తూర్పు: ఖాళీ స్థలం, పడమర: కామన్ కారిడార్. ఈ సరిహద్దుల్లో 1292 చ॥అ॥ల విస్తీర్ణంలో, "పృథ్వీ నివాస్" రెసిడెన్షియల్ అపార్ట్‌మెంట్‌లో కామన్ ఏరియాలు ఆర్‌సిసి స్లాబ్ డ్యూప్లెక్స్ ఫ్లాట్ మరియు 90 చ॥అ॥ల కార్ పార్కింగ్ స్థలం, స్టిల్ట్ ఫ్లోర్‌లో కరెంట్ ఫిట్టింగ్‌లు మొదలైనవి మరియు సౌకర్యాలతో సహ. | | |

ప్రదేశం: ఆంధ్రప్రదేశ్, తేది: 01.11.2025 సం/- (అధీకృత అధికారి) - హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

# వరద సహాయక చర్యల్లో వైఫల్యం !



ఎడిటోరియల్

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక, అజారుద్దీన్‌కు మంత్రి పదవి..ఈ రెండే కాంగ్రెస్ ప్రభుత్వ ఎజెండాలో ఉన్నాయా అన్న అనుమానం కలుగుతోంది. మొంథా తుఫాన్‌తో రాష్ట్రం విలవిల్లాడినా, వరంగల్ నగరం మునిగి ప్రజలంతా నీటి పాలయినా ఎక్కడా సహాయక చర్యలు సక్రమంగా లేవు. రెండు రోజులపాటు, ఇల్లూ వాకిలి వదిలి వెళ్లిన ప్రజలు ఇంటికి వచ్చే వరకు సర్వం కొట్టుకు పోయింది. అయినా వారి ఇళ్లను శుభ్రం చేసు కోవాలంటే నీరు లేదు. తాగడానికి నీళ్లు లేవు. భోజనం సంగతి వేరుగా చెప్పాల్సిన పనిలేదు. ఉన్నదంతా ఊడ్చుకుపోయినా వారిని ఆదుకునేందుకు ఎవ్వరూ కానరాలేదు. గోపాలపురం, భీమారం పరిధిలోని కాలనీ ప్రజల వ్యధ అంతాఇంతా కాదు. ఏపిలో సిఎం చంద్రబాబు, ఆయన మంత్రులు, అధికారులు నిముష నిముషానికి సమీక్షించి ప్రజలకు అండగా నిలిచారు. తుఫాన్ తీరం దాటిన తెలంగాణలో చంద్రబాబు బాధితుల ప్రాంతాల్లో పర్యటించారు. మంత్రులు పర్యటించారు. కానీ ఓరుగల్లులో అలాంటి పరిస్థితి కానరాలేదు. తెలంగాణలో మాత్రం అలాలేదు. మంత్రులు అందరూ జూబ్లీహిల్స్‌లో ఊరేగితే రాష్ట్రంలో పాలన పరిస్థితి, ప్రజల పరిస్థితి ఏంటని వరంగల్ ముంపు ప్రాంతాలను చూస్తే అర్థం అవుతుంది. మంత్రులు కోరుకుంటే హెలికాప్టర్లు వస్తాయి.. ప్రజలు ఆపదలో ఉంటే మాత్రం రావా అని ప్రజలే నిలదీస్తున్నారు. హనుమకొండ, జులైవాడలో భారీగా కురిసిన వర్షానికి నీట మునిగిన కాలనీలతో పాటు అమరావతి నగర్, సమ్మయ్య నగర్, 100 ఫీట్ రోడ్డులో ఉధృతంగా ప్రవహిస్తున్న వరద ఉధృతిని పరిశీలించేందుకు మంత్రులు ఎవ్వరూ రాకపోవడం వింత. మొంథా వరద బీభత్సంతో గ్రేటర్ వరంగల్ పరిధిలోని అనేక కాలనీలు నీట మునిగి, నగరం జల దిగ్బంధం లో ఉంది. నిత్యావసర వస్తువులు సహా, విలువైన టీవీ, ఫ్రిజ్‌లు సైతం నీట మునిగి ఆస్తి నష్టం వాటిల్లింది. వృద్ధులు, వికలాంగులు, బాలింతలు రాత్రంతా నీటమునిగిన ఇళ్లల్లోనే గడిపారు. తుఫాన్ తీవ్రతను ముందస్తుగా గ్రహించి అంచనా వేయడంలో, ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడం లో అధికారుల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్టు కనిపిస్తుంది. తక్షణమే నీటి మునిగిన ప్రాంతాల్లో ఆస్తి నష్టం అంచనా వేసి నష్టపరిహారం చెల్లించాల్సి ఉంది. సమ్మయ్య నగర్ పూర్తిగా నీట మునిగి ప్రజలు సర్వం కోల్పోయిన ఉదంతం వెలుగుచూసింది. ఆవులు, గేదెలు, పశువులు అరుస్తూ వరదల్లో కొట్టుకుపోవడం వాటి యజమానులను కలిచి వేసింది. ఆస్తి నష్టంతో పాటు పశు పక్షాదుల ప్రాణ నష్టం కూడా భారీగా వాటిల్లే ప్రమాదం ఉంది. మొంథా తుఫాన్ దూసుకొస్తుందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసినాముందస్తు చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వ వైఫల్యం స్పష్టంగా కనిపిస్తోంది. ఈ సమయంలో ఒక్కో జిల్లాకు ఒక్కో మంత్రి ఇంచార్జ్‌గా ఉండి.. వరద ప్రాంత ప్రజలకు రక్షణగా ఉండాలి. ఇన్‌ఛార్జ్ మంత్రిగా ఉన్న వారితో సహా జిల్లాకు చెందిన మంత్రులు కూడా పెద్దగా ప్రభావం చూపలేదు. లోతట్టు ప్రాంతాల ప్రజల జీవనం కూడా దుర్భరంగా మారింది. శివనగర్, మైసయ్య నగర్, ఆర్‌ఎస్ నగర్, బీంతల్ ప్రాంతాల్లోని అనేక కాలనీలు పూర్తిగా జలమయమయ్యాయి. ముఖ్యంగా శివనగర్ మరియు మైసయ్య నగర్లలోని ఇళ్లలోకి వరద నీరు భారీగా చేరడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇండ్లలోని గృహోపకరణాలు, నిత్యావసర వస్తువులు అన్నీ నీటిలో తడిసి ముద్దయ్యాయి. రాత్రంతా నిద్రలేని రాత్రులు గడిపి, ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని బతుకుతున్నారు. వరద బాధితులను దృష్టిలో ఉంచుకుని అధికారులు శివనగర్‌లో పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశారు. ముంపు ప్రాంతాల్లో బల్దియా పారిశుద్ధ్య కార్మికులు సహాయ కార్యక్రమాలు చేపట్టారు. రోడ్లమీద, డ్రైనేజీ, నాలాల్లో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించే పనిలో నిమగ్నమయ్యారు.

ఇకపోతే భారీ వర్షాలు, వరదలతో భీభత్సం సృష్టించిన మొంథా తుఫాన్ అన్నదాతల ఆశలపై పిడుగుపాటుగా మారింది. చేతికొచ్చిన పంటలు నేలపాలు కావడంతో ఉమ్మడి వరంగల్ జిల్లా రైతులు తీవ్ర ఆందోళనలో మునిగిపోయారు. కేవలం పంటలే కాక, లోతట్టు ప్రాంతాల ప్రజల జీవితాలు కూడా వరదనీటిలో చిక్కుకుపోయాయి. గ్రేటర్ వరంగల్ పరిధిలోని 17వ డివిజన్‌లోని విలీన గ్రామాల రైతులను తుఫాన్ నిండా ముంచింది. కోతకు సిద్ధంగా ఉన్న వరి పంట పొలాలన్నీ చెరువులను తలపిస్తూ పూర్తిగా నేలకొరిగాయి. అలాగే, ఖిలా వరంగల్‌లో పరిస్థితి మరింత దారుణంగా మారింది. వందల ఎకరాల్లో పండించిన ఆకుకూరలు, కూరగాయల తోటలు ఏకంగా 6 అడుగుల నీటి కింద మునిగిపోయాయి. కోట ప్రాంతంలోని రైతులు తమ సర్వస్వం కోల్పోయి రోడ్డున పడ్డారు. కళ్ల ముందే పంట నాశనం కావడంతో, వారు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. కష్టపడి సాగు చేసిన పంట వారం రోజుల్లో చేతికి వస్తది అనుకున్న అన్నదాతల ఆశ ఆవిరయ్యింది. మొంథా తుఫాన్‌కు ఆహుతి కావడంతో, ఆపదలో ఉన్న తమను ఆదుకోవాలని, కనీసం పెట్టుబడికైనా సాయం చేయాలని వారు కోరుకుంటున్నారు. ఆపన్న హస్తం కోసం ఎదురుచూస్తున్నారు. పరిస్థితి ఇలా ఉంటే శుక్రవారం వరంగల్ పర్యటనకు సిఎం రేవంత్ రెడ్డి వస్తున్నారు. అయితే మంత్రులు ఇటుపై దృష్టి పెట్టి ముందస్తు హెచ్చరికలు చేసివుంటే..ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించివుంటే నష్టం తగ్గించగలిగే వారు. ఇప్పటికైనా ఆపన్నులను ఆదుకోవాలి. సర్వం కోల్పోయిన వారికి వంటసామాను సహా అన్ని కొని ఇవ్వాలి. రైతులను ఆదుకోవాలి.తడిసిన ధాన్యం వెంటనే కొనుగోలు చేయాలి.

## వ్యవసాయ రంగానికి వెన్నుముక

# మిషన్ కాకతీయ చెరువులు

నీటిపారుదల అనేది వ్యవసాయ రంగానికి వెన్నుముక లాంటిది. నీటిపారుదల వల్ల రైతులకు ఉత్పత్తి ఆదాయపరమైన హామీ లభిస్తుంది. నీటిపారుదల అంటే కాలువల ద్వారా గాని బావుల ద్వారా గాని ప్రవాహ నీటి ద్వారా గాని చెరువుల ద్వారా గాని నీటిని ఎత్తి పోతల యంత్రాల ద్వారా గాని వ్యవసాయ పంటల పెరుగుదలకు నీటిని అందించే పద్ధతే నీటిపారుదల అంటారు. తెలంగాణ ప్రభుత్వం సామాజిక భాగస్వామ్యంతో వికేంద్రీకరణమయినాలో రాష్ట్రంలో సుమారుగా ఉన్న 46, 531 చెరువులను చిన్న తరహా సాగునీటి వనరులుగా పునరుద్ధరించడానికి బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ పథకం కింద 2015 మార్చి 12వ తేదీన నిజామాబాద్ జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గంలో సదాశివ నగర్ గ్రామంలో పాత చెరువు పునరుద్ధరణతో ప్రారంభించారు. మొదటగా ఈ కార్యక్రమానికి "చిన్ననీటివనరులపునరుద్ధరణగా" పేరుపెట్టారు.దానిని మార్చి మిషన్ కాకతీయగా నామకరణం చేశారు. చిన్న నిస్సహాయ వ్యవసాయదారుల ఆదాయాన్ని పెంచడం నీటి వనరుల నిర్వహణలను సామాజికపరంగా చేయడం చెరువుల పునరుద్ధరణ సమగ్ర కార్యక్రమాన్ని రూపొందించి అమలు చేయడం మిషన్ కాకతీయ ప్రధాన లక్ష్యం.



**రాష్ట్రంలో మిషన్ కాకతీయ పథకం:**

తెలంగాణ దక్కన్ పీఠభూమిలో ఉంది. సముద్రమట్టానికి చాలా ఎత్తులో ఉంది. అందుకే ఇక్కడ ప్రజల జీవనాధారం చెరువులే. నిజానికి చెరువులు వేల సంవత్సరాల నుండి భూమి మీద ప్రవహించే నీటిని నిల్వ చేయడానికి మన పూర్వీకులు చెరువులు నిర్మించారు. శాతవాహనులకు ముందే తెలంగాణలో చెరువుల నిర్మాణం జరిగింది. సాంకేతిక నిపుణులతో కాకతీయ చక్రవర్తులు చెరువులు నిర్మించారు. రామప్ప, పాకాల, లక్నవరం, బయ్యారం లాంటి విశాలమైన చెరువులు వీరు నిర్మించినవి. ఈ చెరువులు కాకతీయుల కాలంలో వ్యవసాయ అభివృద్ధికి ఆర్థిక వికాసానికి ఎంతగానో దోహదపడ్డాయి. వందల సంవత్సరాలు గడిచినప్పటికీ ఇప్పటికీ ఈ పెద్ద జలాశయలుగా ఉన్నాయి. వాటి కింద ఈనాటికి పెద్ద ఎత్తున వ్యవసాయం సాగుతుంది. కాకతీయ విధానాన్ని అనుసరిస్తూ కుతుబ్ షాహి, అసఫ్ జాహి పాలకులు కూడా తెలంగాణలో పెద్ద చిన్న చెరువులను వందల సంఖ్యలో నిర్మించారు. భారతదేశంలో విలీనం అయ్యేనాటికి హైదరాబాద్ రాజ్యంలో 16 వేల పెద్ద చెరువులు, 50,000 చిన్న చెరువులు ఉండేవి. ఆ మధ్యన 11వేల చెరువులను పూర్తిగా అదృశ్యమైపోయాయి. నివాస స్థలాలుగా రియల్ ఎస్టేట్ వ్యాపారాలకు హారతి అయిపోయాయి.45 వేల చెరువుల పునరుద్ధరణ ఇప్పటి మిషన్ కాకతీయ కుంటలు, శిఖాలు మత్తడి చుట్టూనే తెలంగాణ నీటిపారుదల అంశాలన్నీ తిరుగుతూ ఉన్నాయి .తెలంగాణ ప్రభుత్వం కాకతీయుల దూర దృష్టిని అనుసరిస్తూ చిన్న తరహా సేద్యపు నీటి వనరులని చెరువులను పునరుద్ధరించడానికి నిర్ణయించుకుంది. వ్యవసాయానికి తెలంగాణలోని భౌగోళిక స్థితులు భూమి స్వభావం వర్షపాతం చెరువుల ద్వారా సేద్యపు నీటిని అందించడానికి ఎంతగానో అనువుగా ఉంటాయి. రాష్ట్రంలో ఉమ్మడి 10 జిల్లాలలో ఎక్కువగా చెరువులపైనా ఆధారపడి జీవిస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం 2014లో జరిపిన సర్వే ప్రకారం 46,531 చెరువులను గుర్తించబడ్డాయి. వేల కోట్ల వ్యయంతో రానున్న ఐదు సంవత్సరాలలో ప్రతి సంవత్సరం 20% చొప్పున చెరువుల పునరుద్ధరిస్తూ. మిషన్ కాకతీయ ద్వారా 2005 టీఎంసీల నీరు చిన్న తరహా మధ్యస్థ నీటి పథకం కింద వ్యవసాయానికి అందుతుంది. 2014లో 2015 వార్షిక బడ్జెట్లో 2016 కోట్లు, 2016లో 2017 వార్షిక బడ్జెట్లో 2083 కోట్లు ఈ పథకం కోసం కేటాయించారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టింది.

**మిషన్ కాకతీయలో చేపడుతున్న కార్యక్రమాలు:**

పూడిక తొలగింపు చెరువుల నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంపు చేయడం పూడికమట్టిని పంట పొలాలలో సహజ ఎరువుగా ఉపయోగించడం. చెరువులకు సంబంధించిన పిల్లకాలువలను పునరుద్ధరించడం, గట్లు తూములు అనకట్టలు అడ్డ కట్టలు మరమ్మత్తులు సాగునీటి కాలువ సమర్థత పెంచి సేద్యానికి చెరువుల నీటిని అందించడం.

**తెలంగాణ ప్రభుత్వ కృషి:**

జిల్లాల వ్యాప్తంగా వందలాది చెరువుల పునరుద్ధరణ ఈ కార్యక్రమంతో ప్రారంభమైంది. రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమానికి నిర్దిష్ట నిర్వహణా విధానాన్ని రూపొందించింది. వివిధ ఇంజనీరింగు నిపుణులు ఈ కార్యక్రమంలో భాగస్వాములు చేసింది .ప్రజల కార్యక్రమంగా మిషన్ కాకతీయ అమలు అవుతుంది. అన్ని ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయాన్ని సాధ్యం ద్వారా ఈ కార్యక్రమం విజయవంతంగా సాగుతుంది. చెరువులు రెండు విలువైన ప్రకృతి వనరులను కాపాడే పనిచేస్తున్నాయి. అవి ఎక్కడ పడిన వాన నీటిని అక్కడే ఒడిసిపట్టి అక్కడ ప్రకృతి సారాన్ని కాపాడుతున్నాయి. పోషక విలువలు గల వండ్రు మట్టిని తిరిగి వినియోగించుకునేందుకు వీలుగా చెరువుల నిల్వ చేస్తున్నాయి. తెలంగాణ రాష్ట్రానికి కృష్ణ నదుల కింద గోదావరి కృష్ణ బేసిన్‌లో మొత్తం 265 టీఎంసీల నీటి కేటాయింపులు ఉన్నాయి. ప్రస్తుతం మనకు 90 టీఎంసీల మేరకు చెరువుల కింద నీటిని వాడుకోలేకపోతున్నాం కారణం పూడిక. మిషన్ కాకతీయ బంగారు తెలంగాణ నిర్మాణానికి బాటలు వేయడంతో పాటు ఇతర రాష్ట్రాలకు కూడా ఆదర్శంగా



నిలబడింది. అమెరికాలోని మిచిగన్ యూనివర్సిటీ మిషన్ కాకతీయ పరిశోధనలకు 50 వేల డాలర్లు మంజూరు చేయడం గొప్పవిషయం. కార్యక్రమానికి అంతర్జాతీయంగా తగిన గుర్తింపు లభించింది. తెలంగాణ ప్రాంతానికి ఉన్న ప్రత్యేక భౌగోళిక పరిస్థితుల కారణంగా వ్యవసాయం అత్యధికంగా దాదాపు 75% బావల ద్వారానే సాగుపై ఆధారపడి ఉంది. దశాబ్దాలుగా నిర్లక్ష్యానికి గురి అయిన చెరువుల పునరుద్ధరణ ప్రక్రియ వేగవంతం అయింది. కృష్ణా గోదావరి జలాల్లో రాష్ట్రానికి చెందాల్సిన వాటాలు పూర్తిగా సద్వినియోగం చేసుకోవడానికి కృషి జరుగుతుంది. వ్యవసాయ రంగం సంక్షోభానికి కారణం అవుతున్న బోరుబావులపై ఆధారపడిన వ్యవసాయాన్ని తగ్గించి చెరువులు కాలువల ద్వారా నీరు అందించే ప్రయత్నం మరింత ముందుకు వేగంగా సాగాలని కోరుకుందాం.



పందిరి శ్రీనివాసులు ఎంఏ (జాగ్రఫీ), బీఈడీ, ఎంసీజే (జర్నలిజం), పిజిడిసిజే (జర్నలిజం), ఉస్మానియా యూనివర్సిటీ.

# మెట్పల్లి తెరపైకి కొత్త ఎమ్మెల్యే అభ్యర్థి..!

## ఇప్పటినుంచే చదునవుతున్న పొలిటికల్ గ్రౌండ్
## 100 కోట్ల బడ్జెట్తో 2029 తెరపైకి ..!

**జగిత్యాల ప్రతినిధి అక్టోబర్ 31 (నినాదం):** జగిత్యాల జిల్లా పొలిటికల్ మార్కెట్లో కి కొత్త నాయకుడు తెరపైకి వస్తున్నారు. పార్టీలకతీతంగా సామాజిక వర్గాలను కూడగట్టి ఇప్పటినుంచే గ్రౌండ్ చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. 2026 లో నియోజకవర్గాల పునర్విభజన జరుగుతుందని ప్రచారం నేపథ్యంలో మెట్పల్లి నియోజకవర్గ నుంచి కొత్త అభ్యర్థి ఒకరు శరవేగంగా రాజకీయ పావులు కదుపుతున్నారు. స్వతగా వ్యాపారస్తుడు రైస్ మిల్లుల యజమాని పొలిటికల్ అరంగేట్రం చేయనట్లు విశ్వసనీయ సమాచారం. మెట్పల్లి నియోజకవర్గం విభజన జరిగినా జరగకపోయినా పోటీలో కచ్చితంగా ఉంటానని ప్రచారం చేస్తున్నట్టు తెలుస్తుంది. జగిత్యాల జిల్లా లోని ఆయన సామాజిక వర్గాల్లో ఇప్పటికే సంపన్నులను కూడగట్టి దాదాపు 100 కోట్లు ఖర్చు చేసిన ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీలో ఉంటానని ప్రచారం చేస్తున్నట్టు రాజకీయ వర్గాల్లో చర్చ నడుస్తుంది. ప్రస్తుతం కోరుట్ల నియోజకవర్గంలో జువాడి బ్రదర్స్ కాంగ్రెస్ నుంచి కార్యక్రమాలను పర్యవేక్షిస్తుండగా వీరికి సమాంతరంగా కల్వకుంట్ల సుజిత్ రావు కూడా కాంగ్రెస్ పక్షానే పోటీగా కార్యక్రమాలు చేస్తున్నారు టిఆర్ఎస్ నుంచి కల్వకుంట్ల సంజయ్ ఎమ్మెల్యేగా ఉన్నారు బజెపి నుంచి

అరవింద్ ధర్మపురి నిజామాబాద్ నింపిగా కాకుండా ఆయన క్యాదర్ను బలోపేతం చేసి ఉంచారు మరి ఈ కొత్త నాయకుడు దాదాపు 100 కోట్ల బడ్జెట్ తో దూసుకొస్తున్న కొత్త నాయకుడికి ఏ పార్టీ ఆతిథ్యం ఇస్తుందో వేచి చూడాలి. కాంగ్రెస్ పార్టీ ఆదిత్య ఇస్తే జువ్వాడి బ్రదర్ కు చెల్లి చీటీ అనే ప్రచారం జరుగుతుంది ఒకవేళ టిఆర్ఎస్



నుంచి ఆదిత్య విచ్చే ప్రసక్తే లేదు ఎందుకంటే స్వతగా టిఆర్ఎస్ వెలమ సామాజిక వర్గానికి చెందింది కాబట్టి ఇక్కడ నాన్ కరెక్టెడ్ ఎమ్మెల్యే సంజయ్ కి మంచి పేరు ఉంది. ఇక మిగిలింది బిజెపిలో కూడా సీనియర్ నాయకులు ఉన్నారు కాబట్టి వెంటనే డబ్బులు ఇస్తే టికెట్ ఇచ్చే పరిస్థితి బీజేపీలో ఉండదు. మరి ఈ నాయకుడికి అన్ని పార్టీలకంటే కాంగ్రెస్ నుంచే ఎక్కువగా అవకాశాలున్నట్లు ప్రచారం జరుగుతుంది. రెండు రైస్ మిల్ల ఓనరే కాకుండా ఇతర వ్యాపారులో కూడా ఆయనకు మంచి పట్టు ఉంది .ఆయన సామాజిక వర్గానికి జిల్లా అధ్యక్షులుగా కొనసాగుతుండగా గతంలో ఆయన అధ్యక్షులుగా ప్రమాణ స్వీకారం చేస్తున్న సమయంలో డివిజన్లో అట్టహాసంగా ప్రమాణ స్వీకారం చేయడం అందరిని ఆకర్షించింది. కేవలం ఫ్లెక్సీలకే లక్షలు ఖర్చుపెట్టి మెట్పల్లి డివిజన్ పూర్తిగా ప్రచారం చేసుకున్న ఈ రైస్ మిల్లు యజమాని రానున్న రోజుల్లో ఏ పార్టీ ప్రజాప్రతినిధులకు చెక్ పెడతారని ఆందోళన వ్యక్తం అవుతుంది.

### నమస్తే పెడితే చాలు.. శాలువతో సత్కారం..!

గత కొన్ని నెలల నుంచి సదర్ నాయకుడు కలవడానికి వెళ్ళిన వారికి.. ఈ ప్రోగ్రాం లో పాల్గొన్న ఒక మాటలో చెప్పాలంటే నమస్తే పెట్టిన ప్రతి ఒక్కరికి కాలువతో సత్కరించి నన్ను మర్చిపోవద్దని ఇప్పటినుంచే చెప్పడం రాజకీయ వర్గాల్లో కలకలం రేపుతుంది. . మెట్పల్లి డివిజన్లో నెలకు దాదాపు రెండు నుంచి మూడు వేల శాలువాలతో కనబడ్డ ప్రతి ఒక్కరికి సత్కారాలు చేస్తూ మమ్మల్ని గుర్తుపట్టుకోవాలంటూ. ప్రచారం చేయడం చర్చనీయాంకంగా మారింది. సాధారణ ఎన్నికలు ఇంకా మూడు సంవత్సరాల సమయం ఉంది ఇప్పటినుంచే ఇంత స్పీడుగా దూసుకొస్తున్న ఈ నాయకులను తట్టుకోవడానికి కోరుట్ల మెట్పల్లి డివిజన్లో ఉన్న ప్రజా ప్రతినిధులకు. రానున్న రోజుల్లో కంటిమీద. కునుకు లేకుండా చేస్తుందనేది వాస్తవం ..!

# యువత సమగ్రత, ఐక్యత కోసం కృషి చేయాలి

## ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్

**నల్లగొండ ప్రతినిధి అక్టోబర్ 31 (నినాదం) :** యువత సమగ్రత, ఐక్యత కోసం కృషి చేయాలని నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ అన్నారు. శుక్రవారం జాతీయఐక్యత దినోత్సవం సందర్భం గా ఉక్కు మనిషి సర్దార్ వల్లభభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా నల్లగొండ జిల్లా పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో రన్‌ఫర్ యూనిటీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.పట్టణంలోని ఎన్.జి. కళాశాల నుండి క్లాక్‌టవర్ వరకు 2కెరన్‌ను జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్ జెండా ఊపి ప్రారంభించారు.పోలీస్‌అధికారులు, సిబ్బంది, స్థానిక యువత, విద్యార్థులు, ఇతర శాఖల అధికారులు సహా దాదాపు 500మంది ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమానికి ముందు సర్దార్ వల్లభ భాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి ఎస్పీ ఘనంగా నివాళులు అర్పించారు. ఎస్పీ మాట్లాడుతూ, సర్దార్ పటేల్ దేశ స్వాతంత్ర పోరాటంలో కీలక పాత్ర పోషించారు. దేశ సమైక్యతకు ప్రతీకగా 550కి పైగా సంస్థానాలను దేశంలో విలీనం చేయడం ద్వారా ఆయన ఉక్కు మనిషిగా నిలిచారు.ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని మనమంతా దేశ సమగ్రత, ఐక్యత కోసం కృషిచేయాలి అని అన్నారు. అనంతరం జాతీయ ఐక్యత దినోత్సవ ప్రతిజ్ఞ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో అడి షనల్ ఎస్పీ రమేష్,డిఎస్పీలు శివరాం రెడ్డి, శ్రీనివాసులు, సిఐలు రాజశేఖర్ రెడ్డి, మహాలక్ష్మయ్య, జితేందర్ రెడ్డి, శ్రీను నాయక్, రఘువీర్ రెడ్డి, ఆర్ఐలు సంతోష్, శ్రీను, సూరప్ప నాయుడు, హరిబాబు,ఎస్సైలు సైదులు, గోపాల్ రావు తదితరులు పాల్గొన్నారు.



# ఒంగోలు పట్టణ వ్యాపారుల లబోదిబో

## వరదలతో పూర్తిగా కొట్టుకుపోయిన సరుకు ఆదుకోవాలని ప్రభుత్వానికి వేడుకోలు

**ఒంగోలు,అక్టోబర్31(నినాదం):**మొంథా తుపాను ప్రభావంతో కురిసిన భారీ వర్షాలు ఉమ్మడి ప్రకాశం జిల్లాను అతలాకుతలం చేశాయి. అన్నదాతలతో పాటు, సామాన్యులు కూడా దెబ్బతిన్నారు. ముఖ్యం గా వీధి వ్యాపారుల అవస్థలు చెప్పలేం. ఒక్కొక్కరిదీ ఒక్కో దీనగాథగా ఉంది. చిరు వ్యాపారులను తుఫాన్ వర్షం నిలువునా ముంచింది. జిల్లా కేంద్రం ఒం గోలు నగరంలో ఊహించని విధంగా భారీఎత్తున వరద నీరు ముంచెత్తడంతో తీవ్ర నష్టం వాటిల్లింది. కిరణా సామగ్రి విక్రయదారులు, దర్జీలు, తినుబం డరాలు అమ్మేవారు, మోటారు మెకా నిక్‌లు ఇలా చేతివృత్తులదారులందరూ తీవ్రంగా నష్టపోయారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని వారంతా విజ్ఞప్తిచేస్తున్నారు. అల్పపీడనం, అనంతరం మొంథా తుపాను ప్రభావంతో గత పదిరోజులుగా కురిసిన భారీవర్షాలతో వ్యాపారాలు అంతంతమా త్రంగాసాగాయి. వర్షాలకు జన సంచారం తగ్గి అమ్మకాలు సాగక చిరు వ్యాపారులకు పూట గడవని పరిస్థితి నెలకొంది. తొలుత ఎలాంటి వరద లేకపోవడంతో ఎప్పుడూ వచ్చే మాదిరి వరద నీరు వచ్చి పోతుందని పెద్దగా జాగ్రత్తలు తీసుకోలేదు. చాలామంది సామగ్రి సర్దుకోలేదు. చాలామంది దుకాణం ఒక చోట, నివాసం మరోచోట ఉండటంతో సామగ్రిని భద్రప రచుకోలేకపోయారు. భారీఎత్తున వరద నీరుచుట్టు ముట్టేయడంతో దుకాణాల్లో నీరు చేరింది. దీంతో సామగ్రి పూర్తిగా తడిసిపోయి ఎందుకూ పనికిరా కుండాపోయాయి.వరదతో దుకాణంలో బురద మేటలు వేసిందని, దీంతో తీవ్రంగా నష్టపోయినట్లు వివరించారు. వస్తువులను తయారు చేసే చిన్న ఖార్ఖానాలను వరద నీరు ముంచెత్తడంతో వారంతా నష్టపోయారు. ప్రధానంగా ఒంగోలు నగరంలోని పోతురాజు కాలువను ఆనుకుని ఉన్న కాలనీల్లో చిరు వర్తకులకు తీవ్ర నష్టం ఎదురైంది. నష్టాన్ని పరిశీలించి తమకు సాయం చేయాలని వారంతా కోరుతున్నారు. ఒంగోలు నగరం మెంథా దెబ్బకు జలవిలయాన్ని సృష్టించంది.నగరం మొత్తంనీట మునిగింది. దీంతో చిన్నాచితక వ్యాపారాలు చేసేవారి సామాగ్రి నీటమునిగిపోవడం లేదా కొట్టుకుపోవడం జరిగింది. బలరాం కాలనీకి వెళ్లే దారిలో వంతెన వద్ద సమోసాలు హోల్‌సేల్‌గా విక్రయించే దుకాణంలో పిండి బస్తాలు తడిచిముద్దయి పనికి రాకుండాపోయాయి. ఇదే ప్రాంతంలో పాత సామగ్రి కొనుగోలు దుకాణంలోని మొత్తం సరకు కొట్టుకుపోయినట్లు వ్యాపారి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎప్పుడు వర్షం కురిసినా మోకాలి లోతున నీళ్లు వస్తుంటాయని, ఆమేర జాగ్రత్త పడతామని ఈసారి ఊహించని విధంగా వరద ముంచేసిందని ఓ కిరాణా వ్యాపారి వాపోయారు. ఇటీవల కాలంలో ఇంత వరద తామెప్పుడూ చూడలేదని పలువురు కన్నీటిపర్యంతమయ్యారు.

# తెలంగాణ రైతులపై మొంథా దెబ్బ

### కొట్టుకు పోయిన కల్లాల్లో ఆరబోసిన ధాన్యం కోయని వరి చేలన్నీ నీట మునిగన దృశ్యం గోడదెబ్బ..చెంపదెబ్బలా రైతుల పరిస్థితి ఏఒ

**హైదరాబాద్, అక్టోబర్31(నినాదం):** మొంథా తుఫాన్ ప్రభావంతో తెలంగాణ వ్యాప్తంగా రైతులు తీవ్రంగా నష్టపోయారు. పలుచోట్ల ఆరబోసిన ధాన్యం కొట్టుకుపోయింది. అలాగే పలుచోట్ల పంటలు నీట మునిగాయి. గోడదెబ్బ చెంపదెబ్బలా రైతుల పరిస్థితి దయనీయంగా ఉంది. ప్రభుత్వానికి అందిన వ్యవసాయ శాఖ ప్రాథమిక నివేదిక ప్రకారం.. రాష్ట్రవ్యాప్తంగా సుమారు ఐదు లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయి.పంజా విసిరిన మొంథా తుఫాన్ దాటికి తల్లడిల్లుతున్న అన్నదాతలను, నిరాశ్రయులను ప్రభుత్వం ఆదుకో వాలని మండల ప్రజలు అర్థిస్తున్నారు. మూడు, నాలుగు నెలలు కష్టపడి పెంచి పెద్ద చేసిన పొలాలు చేతికందే దశలో ఒక్క వర్షం అతలాకుతలం చేసింది. రెండు మూడు రోజుల్లో వరి కోయడానికి సిద్ధంగా ఉన్న రైతులను తుఫాను నిండా ముంచింది. కురిసిన భారీ వర్షంతో పొలాలు కింద పడిపోయి మడికట్లలో నీళు నిలిచిపోయి గొలుసు మొత్తం వాలిపోయింది. ఎక్కడో చోట తప్ప దాదాపు అన్ని పొలాలు నేలవాలాయి. వరి కోయని రైతుల పరిస్థితి ఒకలా ఉంటే కోసిన రైతుల కన్నీటి వ్యథ మరో తీరు ఉన్నది. అమ్ముకునేందుకు కళ్లాల్లో పోసి ఆరబోసిన తరుణంలో వర్షం రావడంతో తడిసి ముద్దయిపోయాయి. వర్షం వస్తుందన్న సమాచారంతో రాశులుగా పోసినప్పటికీ భారీ వర్షానికి తడిసి పోయాయి. మరోవైపు కల్లాల నుంచి నీళ్లు బయటకు పోలేని పరిస్థితుల్లో పూర్తిగా నీటిమట్ట మయ్యాయి. భారీ వర్షాలకు కుంటలు, వాగులు పొంగిపొర్లడంతో పలు గ్రామాలకు రాకపోకలు బంద్ అయ్యాయి. కల్వర్టులు ఉప్పొంగడంతో ఎక్కడి వారు అక్కడే నిలిచి పోయారు. అత్యధికంగా వరంగల్ జిల్లాలో పంట నష్టం చోటు చేసుకోగా, ఖమ్మం, సూర్యాపేట, నల్గొండ జిల్లాల్లోనూ రైతులు భారీగా నష్టపోయారు. తుఫాను కారణంగా ప్రధానంగా వరి, పత్తి పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. 2.80 లక్షల ఎకరాల్లో వరి పంట, 1.50 లక్షల ఎకరాల్లో పత్తి, 4 వేల ఎకరాల్లో మొక్క జొన్న, 3 వేల ఎకరాల్లో మిరప, వేల ఎకరాల్లో ఉద్యాన పంటలు దెబ్బతిన్నాయని వ్యవసాయశాఖ అధికారులు అంచనా వేశారు. రాష్ట్ర ప్రభుత్వం నష్టపరిహారంపై సమగ్ర నివేదిక సిద్ధం చేసేందుకు సూచనలు జారీ చేసినట్లు సమాచారం. మరోవైపు.. మొంథా తుఫాను ఎఫెక్ట్ తో ఆర్ అండ్‌బీ రోడ్లు 334 లోకేషన్స్‌లో 230 కి.మీ దెబ్బతిన్నాయని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. రోడ్లు భవనాలు శాఖ పూర్తి అప్రమత్తంగా ఉందని వెల్లడించారు. దెబ్బతిన్న, కోతకు గురైన రోడ్లు, బ్రిడ్జిలు,కాజ్‌వేల తాత్కాలిక పునరుద్ధరణకు సుమారు రూ. 7కోట్లు, శాశ్వత పునరుద్ధరణకు రూ. 225 కోట్ల వరకు ఖర్చు అవుతుందని అధికారులు అంచనాలు రూపొందించినట్లు స్పష్టం చేశారు. తుఫాన్ వల్ల అకాల వర్షాలతో ఉమ్మడి నల్గొండ వ్యాప్తంగా రైతులు తీవ్రంగా నష్టపోయా రన్నారు. వరి, పత్తి పంటలు పెద్ద ఎత్తున దెబ్బతిన్నాయని తెలిపారు. మొంథా తూఫాన్ హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం పై పంజా విసిరింది. రాష్ట్రం లోనే అత్యధికంగా బుధవారం 41.2 సెం.మీ. వర్షపాతం నమోదైంది. దీంతో భీమదేవరపల్లి మండలంలోని చెరువులు, వాగులు, వంకలు పొంగి పొర్లాయి. దాదాపు గ్రామా ల్లోని అన్ని చెరువులు, కుంటలు నిండుకు న్నాయి. దశాబ్దాల క్రితం వరకు కూడా ముత్తారం చెరువు నిండ లేదని, ఇప్పుడే చెరువు నిండి మత్తడి పోస్తుందని గ్రామస్తులు చెబుతున్నారు.కొత్తపల్లిలో చెరువు తెగడంతో పోలీసులు, అధికారులు సహాయ సహకారాలు అందించారు. కాగా కొత్తకొండ చెరువు పెద్ద ఎత్తున మత్తడి పోయడంతో, చెరువు కట్ట తెగిపోయే ప్రమాదం ఉందని అధికారులు పర్యవేక్షిస్తున్నారు. చేతికొచ్చిన వరి పంట నీట మునిగిందని, కోసిన వరి ధాన్యం తడిసి ముద్దయిందని చాలా చోట్ల రైతులు కన్నీరు పెట్టుకున్నారు. మండలంలో సుమారు 6030 ఎకరాలు వరి పంట దెబ్బతిందని, 3290 మంది రైతులు రోడ్డున పడ్డారని వ్యవసాయ అధికారుల అంచనా. కొత్తకొండ గట్లనర్సింగాపూర్, కొత్తకొండ మల్లారం గ్రామాల్లో ప్రధాన రహదారులు తెగిపోవడంతో రాకపోకలు నిలిచిపోయాయి. యాభై ఏండ్ల తరువాత ఇంత స్థాయిలో వర్షం పడిందని స్థానికులు చెబుతున్నారు. బొల్లోనిపల్లి గ్రామం జలదిగ్బంధంలో ఉంది. దాదాపు 25 కుటుంబాల్లో ఇళ్లలోకి నీరు పెద్ద ఎత్తున చేరుకోవడంతో ప్రమాదం ఏర్పడింది. దీంతో పోలీసులు, రెవెన్యూ అధికారులు గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రం, ప్రభుత్వ పాఠశాలలో పునరావాసం కల్పించారు. తుఫాన్ దాటికి మండలంలో రెండు ట్రాన్స్‌ఫార్మర్స్, 26 విద్యుత్ స్తంభాలు దెబ్బతిన్నట్లు విద్యుత్ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. కొప్పూరులో ఒక ఆవు, రెండు దూడలు, మల్లారం గ్రామంలో రెండు ఆవులు మృతి చెందాయి. మండలంలోని 94 చెరువులు, కుంటలు ప్రమాదంలో ఉన్నట్లు రెవెన్యూ అధికారులు భావిస్తున్నారు. తిమ్మాపూర్ మండలంలోని రామకృష్ణ కాలనీ శివారులో కుంట కింద ఏర్పాటు చేసిన వెంచర్ వల్ల రైతుల పంట పొలాలు నీట మునిగాయి. వెంచర్ ఏర్పాటు చేసిన తర్వాత కుంట మత్తడి వెళ్లేందుకు చిన్న మోరీ లాగా ఏర్పాటు చేశారు. అయితే బుధవారం రాత్రి కురిసిన భారీ వర్షంతో వచ్చిన వరద వెళ్లేందుకు మార్గం లేకపోవడంతో సమీప పొలాలన్నీ మునిగిపోయాయి. దీంతో తీవ్ర స్థాయిలో నష్టం వాటిల్లినట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తిమ్మాపూర్ నుంచి పోరండ్ల, వచ్చునూర్ నుంచి జోగుండ్ల, పోలంపల్లి నుంచి మొగిలిపాలెం వెళ్లే రోడ్లలో వచ్చే వరద కల్వర్టుల వద్ద భారీగా వస్తున్నడంతో రాకపోకలు నిలిచిపోయాయి. ఈ నేపథ్యంలో హై లెవెల్ వంతెనలు ఏర్పాటు చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



# మహిమాన్వితాలు... పంచ పర్వాలు

కార్తీకమాసం అన్ని మాసములలో, అత్యంత పవిత్రమైనదిగా భావించ బడుతున్నది. 'న కార్తీక సమో మాసః' అని అత్రి మహాముని వచనము. కార్తీక మాసంతో సమానమైన మాసం లేదని అర్థం. కార్తీక మాసంలో చేయదగిన పుణ్య కార్యక్రమాలలో నదీ స్నానం, ఉపవాసం, పురాణ పఠనం, ఆధ్యాత్మిక అంశాల శ్రవణం, దీపారాధనం, దీప దానం, తులసిమాల ధారణం, సాలగ్రామ పూజ, దైవ పూజ, వనభోజనం మున్నగునవి. కాగా వీటిలో విశేష పుణ్య ఫలాలను ఇచ్చేది కార్తీక స్నానం.

జ్యోతిష శాస్త్ర ప్రకారం ప్రతి మాస నిర్ణయము ఆ మాసంలో పౌర్ణిమ రోజున వచ్చే నక్షత్రం ఆధారంగాచేయబడుతుంది.. "చంద్రుడు పౌర్ణిమ రోజున కృత్తికా నక్షత్రములో సంచరించే మాసం కార్తీక మాసం".

అంబా దులా నితంతీ చ, అభ్రయంతి తథైవ చ, వర్షయంతి చపుణికా, షడ్ ఏతే కృత్తికా స్మృతా...అంబా, దులా, నితంతీ, అభ్రయంతీ, వర్షయంతీ, చపూణికా అనే పేర్లతో పిలవబడే షట్కృత్తికలు కార్తీక మాస మునకు అధిపతులు.

కృత్తికా నక్షత్రము కృత్తికలకు అధిష్టానము, అగ్ని స్వరూపము. అశ్విన్యాది 27 నక్షత్రములు దేవతలకు ఇంద్రియ ములుగా చెప్పబడ్డాయి. 'నక్షత్రం దేవమింద్రియం అని శృతి వచనం. వాటిలో అతి ముఖ్యమైన తేజస్సును దేవతలకు అందించే నక్షత్రం కృత్తికా. అట్టి కృత్తికా నక్ష త్రముతో కూడిన పౌర్ణిమాస్య కలిగిన ఈ మాసము కార్తీక మాసముగా, విశేషపుణ్యఫలదముగా చెప్ప బడింది.చాంద్రమాన రీత్యా ఎనిమిదవ మాస మైన కార్తీకమునకుఒక విశేషస్థానము కలదు. శరదృతువు ఉత్తర భాగములో వచ్చే కార్తీక మాసము నెలరోజులు పర్వదినాలుగానే భావిస్తారు.

ప్రత్యేకించి కార్తీక శుక్ల ఏకాదశి నుండి పౌర్ణమి వరకు "పంచ పర్వాలుగా" భావించ బడతాయి. కార్తీక శుద్ధ ఏకాదశి – ఉత్థాన ఏకాదశి ప్రత్యేకత ననుసరించి, ఆషాడ శుద్ధ ఏకాదశి మొదలు కార్తీక శుద్ధద్వాదశి వరకుగలనాలుగు మాసములు చాతుర్మాస్య వ్రతముగా చెప్పబడు చున్నవి. మహా విష్ణువు ఆషాడ శుద్ధ ఏకాదశి మొదలు కార్తీక శుద్ధ ఏకాదశి వరకు యోగనిద్రలో ఉండి, తిరిగి కార్తీక శుద్ధ ఏకాదశి నాడు ఉత్థానము చెందును కావున, దీనిని "ఉత్థాన ఏకాదశి" అని కూడా పిలుస్తారు. పీఠాధిపతులు, యతీశ్వరులు, మునులు ఈ వ్రతమును ఎంతో భక్తి శ్రద్ధలతో, ఆహార నియమాలతో చేయడం జరుగు తున్నది. కార్తీక శుద్ధ ఏకాదశి లేదా "ఉత్తాన ఏకాదశి" లేదా ప్రభోదనైకాదశి" అంటారు. ప్రబోధనైకాదశి నాడు విష్ణుమూర్తి క్షీరాబ్ది నుండి బయలు దేరి "క్షీరాబ్ధి ద్వాదశి", "చిలుకు లేదా మదన ద్వాదశి", "యోగిని ద్వాదశి" నాడు విష్ణువు.... లక్ష్మి. బ్రహ్మ మున్నగు వారితో కలిసి బృందావనంలో ప్రవేశిస్తాడు. దీనిని క్షీరసాగరాన్ని మధించిన చిలికిన దినంగా వ్యవహరిస్తారు. అమదేర్ జ్యోతిషీ గ్రంథ ప్రకారం చాతుర్మాస్య వ్రతసమాపనదినం.విష్ణు మూర్తికి ప్రీతిపాత్రమైనది కార్తీక శుద్ధ త్రయోదశి. విష్ణువు శంకరుడిని పూజించిన దినం "వైకుంఠ చతుర్దశి". ఇది జాగరణ వ్రతం, ప్రతిమావ్రతం, లింగ వ్రతం, ప్రబోధ వ్రతాలకు ఉద్దీపితమైనది. "కార్తీక పౌర్ణమి" శివునికి ప్రీతిపాత్రం. ముక్కంటి త్రిపురాసుడిని హత మార్చిన దినం. పార్వతీ దేవి పాప పరిహా రార్థం శివారాధన చేసిన దినం. బౌద్ధులకు చాతు ర్మాస్య వ్రతారంభదినం.

ఇలా ఐదు దినాలను పంచ పర్వాలుగా ఆచరించడం సనాతన సాంప్రదాయాచారం. దేవాలయాలలో మూల విరాట్టుల అభిషేకాలు, ప్రత్యేక అర్చనలు, పూజలు చేస్తారు. భక్తులు ఆలయాల మధ్య గల ఉసిరిక వృక్షం చుట్టూ సాంప్రదాయ ప్రదక్షిణలు ఆచరించి, ఉసిరికలను దానం చేసుకుని కార్తీక దామోదరునికి ప్రత్యేక పూజలొనరిస్తారు. మంగళ స్నానాలాచరించి, దొప్పలలో వెలిగించిన కార్తీక దీపాలను వదిలి పెడతారు.

రామ కిష్టయ్య సంగన భట్ల...
9440595494

# మార్కెట్

## నష్టాల్లో ముగిసిన సూచీలు..

### 460 పాయింట్లు క్షీణించిన సెన్సెక్స్



దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు నష్టాల్లో ముగిశాయి. పెట్టుబడిదారులు అమెరికా ఫెడ్ రిజర్వ్ రేట్లపై అప్రమత్తత పాటించడం, విదేశీ పెట్టుబడుల ఉపసంహరణ తదితర అంశాలు.. దేశీయ స్టాక్ మార్కెట్లపై ప్రభావం చూపించాయి. ఉదయం లాభాలతో ప్రారంభమైన సూచీలు తర్వాతి గంటల్లో ఒత్తిడికి లోనై పడిపోయాయి. ముఖ్యంగా హెల్త్‌కేర్, మెటల్, పవర్ రంగాల్లో నష్టాలు నమోదయ్యాయి. సెన్సెక్స్ 460 పాయింట్ల మేర క్షీణించగా.. నిఫ్టీ 150 పాయింట్లకు పైగా తగ్గింది. సెన్సెక్స్ ఈ ఉదయం 84,379.79 పాయింట్ల (క్రితం ముగింపు 84,404.46) వద్ద ప్రారంభమైంది. ఒక దశలో 84,712.79 పాయింట్ల గరిష్ఠాన్ని తాకిన సూచీ చివరకు 465.75 పాయింట్ల నష్టంతో 83,938.71 వద్ద స్థిరపడింది. నిఫ్టీ కూడా 155.75 పాయింట్లు నష్టపోయి 25,722.10 వద్ద ముగిసింది. సెన్సెక్స్ 30లో ఎటెర్నల్, ఎస్‌బీఐ, కొటక్ బ్యాంక్, బజాజ్ ఫైనాన్స్, ఐసీఐసీఐ బ్యాంక్, పవర్‌గ్రిడ్ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. బీఈఎల్, ఎల్‌అండ్‌టీ, టీసీఎస్, ఐటీసీ, ఎస్‌బీఐఎన్ లాభపడ్డాయి. డాలరుతో రూపాయి మారకం విలువ 88.77గా ఉంది.

## భారత్‌లో టెస్లా, స్టార్‌లింక్ నియామకాలు షురూ!



ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్‌కు చెందిన విద్యుత్ కార్ల తయారీ సంస్థ టెస్లా శాటిలైట్ ఇంటర్నెట్ సేవలందించే స్టార్‌లింక్ దేశీయంగా ఉద్యోగ నియామకాలు ప్రారంభించాయి. ముంబయి, దిల్లీ, పుణెలోని పనిచేసేందుకు టెస్లా ప్రకటన ఇవ్వగా.. త్వరలో వాణిజ్య సేవలందించేందుకు సిద్ధమవుతున్న స్టార్‌లింక్ కూడా బెంగళూరు కేంద్రంగా పని చేసేందుకు నియామకాలు మొదలుపెట్టింది.

**టెస్లాలో 34 మంది...** దేశీయంగా ఈ ఏడాది మోడల్ 'వై'తో విక్రయాలు ప్రారంభించిన టెస్లా.. తాజాగా 34 మంది ఉద్యోగులను నియమించుకునేందుకు ప్రకటన ఇచ్చింది. వీరు ముంబయి, దిల్లీ, పుణె కేంద్రంగా పనిచేయాల్సి ఉంటుంది. ఇందులో దేశీయంగా ఆటోపైలట్ మోడ్‌ను అభివృద్ధి చేసేందుకు వెహికల్ ఆపరేటర్ పోస్ట్ కూడా ఉంది. టెస్లా కెరీర్ పేజీలో ఆయా ఉద్యోగాలను లిస్ట్ చేసింది. సప్లై చైన్ ఇంజినీరింగ్ ఐటీ సేల్స్, కస్టమర్ సపోర్ట్‌లో ఏఐ, రోబోటిక్స్‌లో వెహికల్ సర్వీస్‌లో ఆపరేషన్స్ అండ్ బిజినెస్ సపోర్ట్‌లో ఛార్జింగ్ హెచ్‌ఆర్ విభాగాల్లో ఈ నియామకాలు చేపట్టనుంది. టెస్లా కెరీర్స్ లేదా ఇతర జాబ్ పోర్టళ్ల ద్వారా ఆయా ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోవచ్చు. వివిధ దశల్లో వడపోత అనంతరం ఇంటర్వ్యూలు నిర్వహించి నియామకాలు చేపట్టనున్నారు.

**స్టార్‌లింక్‌లో..** దేశంలో తక్కువ లేటెన్సీ కలిగిన బ్రాడ్‌బ్యాండ్ సేవలను తీసుకొచ్చేందుకు సిద్ధమవుతున్న స్పేస్‌ఎక్స్ అనుబంధ స్టార్‌లింక్ కూడా నియామక ప్రక్రియను చేపట్టింది. తొలిదశ నియామక ప్రక్రియలో భాగంగా ఫైనాన్స్ అండ్ అకౌంటింగ్ విభాగాల్లో ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానించింది. అకౌంటింగ్ మేనేజర్, పేమెంట్ మేనేజర్, సీనియర్ ట్రెజరీ అనలిస్ట్, ట్యాక్స్ మేనేజర్ వంటి ఉద్యోగాలను భర్తీ చేయనున్నట్లు స్పేస్‌ఎక్స్ తన కెరీర్ పేజీలో పేర్కొంది. బెంగళూరులో టెస్లా పని చేయాల్సి ఉంటుంది. మరోవైపు స్టార్‌లింక్ ఎర్త్ స్టేషన్ల ఏర్పాటుకు యోచిస్తోంది. ప్రభుత్వం నుంచి కీలక అనుమతులు లభిస్తే ఈ ఏడాది ఆఖర్లో లేదంటే 2026 ప్రారంభంలో ఉపగ్రహ ఇంటర్నెట్ సేవలను ప్రారంభించే లక్ష్యంతో ముందుకెళ్తోంది.

# పాముల దడ... పందుల బెడద

- నిత్యం దోమలతో కుస్తీ
- అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కంపు
- రహదారుల ఆక్రమణ
- పార్కింగ్ స్థలం లేకుండా ఇంటి నిర్మాణాలకు అనుమతులు
- హౌసింగ్ అనుమతులతో కమర్షియల్ నిర్మాణాలు
- మిషన్ భగీరథ మంచినీటికి మంగళం
- రోజురోజుకీ పెరిగిపోతున్న అంటురోగాలు
- పడకేసిన పారిశుద్ధ్యం పట్టించుకోని అధికారులు





నాగర్ కర్నూల్ ప్రతినిధి అక్టోబర్ 31 (నినాదం): నాగర్ కర్నూల్ మున్సిపాలిటీలో అనేక సమస్యలు తిష్ట వేసి కూర్చున్నాయి 6, 16, 17 వార్డులలో ఈ సమస్య మరింత జఠిలంగా మారింది 16వ వార్డులో 1000 గజాల స్థలంలో చుట్టూ ప్రహరీ గోడ నిర్మించి దాన్ని అలాగే వదిలివేయడంతో అందులో పెద్ద పెద్ద వృక్షాలు చెట్ల పొదలు పెరిగి ఒక చిట్టడివిని తలపిస్తుంది. దానికి పక్కనే ఉన్న ఖాళీ స్థలం లో చెట్లు మొలవడంతో ప్రహరీ గోడలో ఉన్న చెట్లలో నుంచి 12 అడుగుల పాములు బయటికి వచ్చి ఇళ్లలోకి దూరుతున్నాయని దీంతో ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని బ్రతుకుతున్నామని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరోపక్క ఖాళీగా ఉన్న స్థలాలలో పందులు గుంపులు గుంపులుగా వచ్చి చిన్న పిల్లలను కరిచేందుకు ప్రయత్నిస్తుండడంతో భయంతో బెంబేలెత్తిపోతున్నాం పలుమార్లు మున్సిపల్ అధికారులకు విన్నవించుకున్న పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న జిల్లాలో నాగర్ కర్నూల్ జిల్లా ఒకటి ఎంత వేగంగా అభివృద్ధి చెందుతుందో అంతే వేగంగా జిల్లా కేంద్రంలో సమస్యలు కూడా విస్తరించాయి. పట్టణంలో పేరుకుపోయిన చెత్తాచెదారంతో ఈగలు దోమలు వ్యాప్తి చెంది నాగర్ కర్నూల్ మున్సిపాలిటీ వాసులు రాత్రి పగలు అనే తేడా లేకుండా నిత్యం ఈగలు దోమలతో కుస్తీ చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు నిండి పొంగిపొర్లుతున్నాయి దీంతో చేసేదేమి లేక పక్కనే ఉన్న మోరి కాలువలోకి మళ్లించడంతో మురికి కాలువలో వస్తున్న వాసనతో వాహనదారులు పాదాచారులు కాలనీవాసులు కంపుభరించలేకపోతున్నా మంటున్నారు మునిసిపాలిటీ విస్తరించడంతో ప్రధాన రహదారి కిరివైపులా ఉన్న దుకాణ సముదాయాల ముందు వాహనాలు నిలవడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో దాని అభద్రతాభావానికి గురవుతున్నామన్నారు. గృహ నిర్మాణాలకు పార్కింగ్ స్థలం లేకుండానే ఇంటి నిర్మాణాలకు అనుమతులు ఇవ్వడంతో రోడ్డు కిరువైపులా వాహనాలు నిలపడంతో అత్యవసర సమయాల్లో ప్రాణాపాయ స్థితి ఏర్పడ్డ సంఘటనలు కూడా ఉన్నాయంటూ ఆరోపి స్తున్నారు. గత ప్రభుత్వంలో 75 గజాలలోపు ఉన్నస్థలంలో గృహాలు నిర్మించుకునేందుకు ఒక రూపాయి అనుమతినిచ్చిందని అదే అనుమతితో జిల్లా కేంద్రంలోని ప్రధాన రహదారులపై కమర్షియల్ బిల్డింగ్ నిర్మించారు ఈ వార్త పలు దినపత్రికలలో ప్రచు రితమైన షోకాస్ నోటీసులు జారీ చేశామని మున్సిపల్ అధికారులు చేతులు దులుపుకునే ప్రయత్నం చేశారే తప్ప నేటికీ అనుమతి లేని కమర్షియల్ బిల్డింగ్‌పై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం గమనార్హం 16, 17వ వార్డులలో మిషన్ భగీరథ మంచినీటిలో ఫ్లోరైడ్ నీళ్లు వస్తున్నాయని పలు దినపత్రికలలో వార్త కథనాలు ప్రచురితమైనా మిషన్ భగీరథ మంచినీటిని నిలువ చేసేందుకు మంచినీటి ట్యాంకులు నిర్మించాలని వాటికి నిధులు కూడా మంజూరయ్యాయని త్వరలోనే ట్యాంకుల నిర్మాణం చేపట్టి మున్సి పాలిటీలో మంచినీటి సమస్య లేకుండా చేస్తామని అధికారులు చెప్పినా నేటికి ఆ దిశగా చర్యలు తీసుకోకపోవడంతో మిషన్ భగీరథ మంచినీటికి మంగళం పాడారంటూ పట్టణవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పత్తా మున్సిపాలిటీలో కొన్ని వార్డులకు చెత్త సేకరణ వాహనం వెళ్లకపోవడంతో ఎక్కడి చెత్త అక్కడే పేరుకుపోవడంతో పందులు ఈగలు దోమలు పెరిగిపోయాయని దీంతో డెంగ్యూ టైఫాయిడ్ మలేరియా రోగాలతో ఆసుపత్రుల పాలవుతున్నామని రోజురోజుకీ పెరిగి పోతున్న అంటురోగాలతో సతమతమవుతున్నామని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు మున్సిపాలిటీ పరిధిలో డెంగ్యూ మలేరియా టైఫాయిడ్ కేసులు లెక్కకు మించి ఉన్నాయంటే పరిస్థితి ఎలా ఉందో ఇట్టే అర్థమవుతుందన్నారు వార్డ్ అధికారులను నియమించినప్పటికీ వార్డు అధికారులు తమ తమ వార్డులో పర్యటించి సమస్యలు పరిష్క రించాలి కాని వార్డు అధికారి తమ తమ వార్డులలో సమస్యల పరిష్కారం కోసం వార్డ్ సందర్శనలు చేయడం లేదని పట్టణంలో పారిశుద్ధ్యం పడకేయడంతో పలు మార్లు మున్సిపల్ అధికారులకు విన్నవించుకున్న నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని అధికారులు నేపాన్ని ఒకరిపై ఒకరు నెట్టుకుంటూ తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని ఇప్పటికైనా అధికారులు మొద్దు నిద్ర విడి మున్సిపాలిటీలో పరిధిలో పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని పాలకులు పట్టించుకోవాలని పట్టణవాసులు కోరుతున్నారు.



మాది ఆరో వార్డు మా గల్లీలో ఎప్పటి నుండో చెత్త బండి రావడం లేదు గతంలో రోడ్లు బాగుం దేవి కాదు కానీ ఇప్పుడు సిసి రోడ్లు అయ్యాయి అయినా కూడా ఇప్పటికీ చెత్త బండి రాకపోవ డంతో ఇళ్లల్లో చెత్త పేరుకుపోయింది తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం ఇప్పటికైనా అధికారులు స్పందించి మా గల్లీకి చెత్త బండి పంపించాలి.

**లక్ష్మీ కళ ఆరో వార్డు మహిళ**



16వ వార్డులో అడవిని తలపించే విధంగా ఖాళీ స్థలంలో మొలిచిన చెట్లు చెట్ల పొదల్లో ఉంటున్న పాముల వల్ల ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని బ్రతుకుతున్నాం. సాయంత్రం వేళ చిన్న శబ్దం అయ్యిందంటే పాము వచ్చిందంటూ చిన్నపిల్లలు భయంతో బెంబేలెత్తిపోతున్నారు పలుమార్లు మునిసిపల్ అధికారులకు చెప్పిన పట్టించుకోవడం లేదు దీనికి తోడు పందులు కూడా గుంపులు గుంపు లుగా తిరుగుతూ చిన్నపిల్లలు చూస్తే చాలు కరిచేందుకు ప్రయత్నం చేస్తున్నాయి. మేము జిల్లా కేంద్రంలో ఉన్నామా లేక అడవిలో ఉన్నామా మాకే అర్థం కావడం లేదు ఇప్పటికైనా కనీసం మున్సిపల్ అధికారులు స్పందించి పాముల భయం నుండి కాపాడాలని కోరుతున్నాం.

**పల్లెమోని శ్రీనివాస్ 16వ వార్డు వాసి**



కురుస్తున్న భారీ వర్షాల కారణంగా పారిశుద్ధ్య పనులకు ఆటంకం కలిగింది వర్షాలు తగ్గ గానే పారిశుద్ధ్య పనులు ప్రారంభిస్తాం ఖాళీగా ఉన్న ఫ్లాట్ల యజమానులతో మాట్లాడాము మూడు రోజుల్లో చెట్లు పొదలు తీసేసి సమస్యను పరిష్కరిస్తాం పట్టణంలో దోమల నివారణకు ఫాగింగ్ బ్లీచింగ్ చేయించి దోమలు పెరగకుండా. నివారణకు చర్యలు తీసుకుం టాం నిన్న మొన్న కురుస్తున్న వర్షాలకు డ్రైనేజీలు జామ్ కావడంతో డ్రైనేజీలు నుండి పొర్లుతున్నాయి వాటిని వెంటనే పరిశీలించి ఎక్కడెక్కడ జాం అయ్యాయో వాటిని శుభ్రం చేసే విధంగా చర్యలు తీసుకుంటాం రహదారులపై వాహనాలు పార్కు చేయకుండా ట్రాఫిక్ పోలీసులతో కలిసి ట్రాఫిక్ సమస్యను పరిష్కరిస్తాంహౌసింగ్ అన్మాతుల్లో కమర్షియల్ నిర్మాణాలు చేపట్టిన యజమా నులకు గతంలో షోకాస్ నోటీసులు ఇచ్చాము వారం లోపు స్పందించకపోతే చర్యలు చేపడతాం. మిషన్ భగీరథ మంచినీటి ట్యాంకులు మున్సిపాలిటీ పరిధిలో నిర్మించాల్సి ఉంది వాటికి కేంద్ర ప్రభుత్వం ద్వారా అమృత్ జల్ పథకంలో భాగంగా నిధులు మంజూరు అయ్యాయి మూడు వాటర్ ట్యాంకుల పనులు ప్రారంభించాము 40 కిలోమీటర్ల పైప్ లైన్ పనులు కూడా స్థానిక ఎమ్మెల్యే సహకారంతో పూర్తి చేస్తాం.

**నాగర్ కర్నూల్ మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి..**

# తెలుగు భాషలో పురుషాధిపత్యం

***సమాజానికీ, సంస్కృతికీ, సాహిత్యానికీ, భాషకూ విడదీయరాని సంబంధం ఉంది. ఒక సమాజంలోని అంశాలన్నీ ఆ సమాజంలోని వ్యవహర్తల భాషలో ప్రతిబింబిస్తాయి. సమాజంలో ఉన్నకులాలూ, మతాలూ, వర్గాలూ, వాటి మధ్య ఉన్న హెచ్చుతగ్గులూ వారి భాషలో కూడా కనిపిస్తాయి. అలాగే, ఆ సమాజంలోని వ్యవహర్తల ఆచారాలూ, సంప్రదాయాలూ, పండుగలూ, పబ్బాలూ, కట్టూ, బొట్టూ, ఆహారమూ, అలవాట్లు, నమ్మకాలూ, నైతిక విలు వలూ వారి భాష రూపొందడానికి తోడ్పడతాయి. వారి భాష ద్వారానే వ్యక్తమ వుతాయి. అలాగే వారి సాహిత్యం కూడా వారి భాష ద్వారానే వ్యక్తమవు తుంది. సమాజంలో స్త్రీలు సగభాగం. పురుషులు సగభాగం. వారి మధ్య శారీరకమైన భేదాలే తప్ప ఇతర భేదాలు ఉండకూడదు. స్త్రీపురుషులిద్దరికీ సమాజంలో సమానమైన ప్రాధాన్యం ఉండాలి. కానీ, మనది పితృస్వామ్య సమాజం. సమాజంలో, కుటుంబంలో పురుషుడే ఆధిపత్యం వహిస్తున్నాడు. ఈ పురుషాధిపత్యం తెలుగు సాహిత్యంలో స్పష్టంగా కనిపిస్తుంది. తెలుగు భాష కూడా పురుషుడి దృక్కోణం లోనుంచే నిర్మించబడింది. తెలుగు భాషలో అనేక పదాలూ, పదబంధాలూ, జాతీయాలూ, సామెతలూ స్త్రీలను కించపరిచేవి గానూ, మన సమాజంలో నెలకొన్న పురుషాధిపత్యానికి అద్దంపట్టేవి గానూ ఉన్నాయి. కొన్ని వ్యాకరణాంశాలు కూడా స్త్రీలను జంతువులతో జమ కట్టి చూపిస్తున్నాయి. తెలుగు భాషలో ప్రతి బింబించిన పురుషాధిపత్యాన్ని ఉదాహరణలతో సహా చూపించడమే ఈ పత్రం ఉద్దేశం.***

**తెలుగు పదాల్లో పురుషాధిపత్యం...**

పతితో మాత్రమే శారీరక సంబంధం కలిగిన స్త్రీ అని చెప్పడానికి 'పతివ్రత' అనే మాట ఉన్నట్లు భార్యతో మాత్రమే శారీరక సంబంధం కలిగిన పురుషుడిని సూచించడానికి 'పత్నీవ్రతుడు' అనే మాట తెలుగులో లేదు ('ఏకపత్నీవ్రతుడు' అనే మాట తెలుగులో ఉంది. ఎడిటర్). 'పాతివ్రత్యం' అనే మాట ఉందిగాని 'పత్నీవ్రత్యం' అనే మాట లేదు. 'పతిదేవుడు' అనే మాట ప్రాచీన సాహిత్యంలో కనిపిస్తుందిగాని, 'పత్నీదేవత' అనే మాట ఎక్కడా కనిపించదు. "జాతిపిత" అనే మాట మాత్రమే వాడుకలో ఉందిగాని "జాతి మాత" అనే పదం తెలుగువారి వాడుకలో లేదు. భర్త చనిపోయిన స్త్రీని సూచించడానికి తెలుగులో 'ముండ', 'విధవ' "వితంతువు" అనే మాటలున్నట్లుగా, భార్య చనిపోయిన పురుషుడిని సూచించడానికి తెలుగులో మాటలు లేవు. భర్త సజీవంగా ఉన్న స్త్రీని సూచించడానికి తెలుగులో 'ముత్తైదువ' అనే పదముంది. కాని, భార్య సజీవంగా వున్న పురుషుడిని సూచించడానికి తెలుగులో పదం లేదు. భర్త సజీవంగా ఉండడం అనేది స్త్రీకి గౌరవప్రదం అయినప్పుడు భార్య సజీవంగా ఉండడం అనేది పురుషుడికి గౌరవప్రదమే కదా. వ్యభిచరించే స్త్రీని సూచించడానికి వేశ్య, సాని, తొత్తు, అంగడి బొమ్మ, భోగంది, చినాలిది, కాల్ గర్ల్ (ప్రాచీన కావ్యభాషలో వెలయాలు, కులట, వారకాంత, పడుపుకత్తె, పణ్యస్త్రీ, జారస్త్రీ) మొదలైన అనేక పదాలుండగా, వ్యభిచరించిన పురుషుడిని సూచించడానికి వాడుక తెలుగులో ఒక్కపదమైనా లేకపోవడం గమనార్హం. సపత్నీ అనే అర్థంలో 'సవతి' పదం వాడుకలో ఉంది. ఒక పురుషుడు మరో పురుషుడిని తిట్టడానికి అతని తల్లిని కులటను చేసే తిట్టుపదాలు ఉన్నట్లుగా ఒక స్త్రీనో, పురుషుడినో తిట్టడానికి ఆమె లేదా అతని తండ్రి శీలాన్ని నిందిస్తూ తిట్టేమాట తెలుగులో లేదు. ఒక పురుషుడిని స్త్రీ తిట్టాలన్నా మరో స్త్రీని (అతని తల్లిని) తిట్టే తిట్లున్నాయి. ఒక స్త్రీ తన భర్తను గౌరవంగా సంబోధించడానికి 'ఏమండీ' అనే పదమున్నట్లుగా ఒక పురుషుడు తన భార్యను గౌరవంగా సంబోధించడానికి పదం లేదు భర్త జీవించివున్న స్త్రీని "పుణ్యస్త్రీ" అంటారు. భార్య జీవించి ఉన్న పురుషుడిని సూచించడానికి ఇదే అర్థంలో "పుణ్యపురుషుడు" అనే పదంలేదు. "పురోహితుడు" అనే పదం వాడుకలో ఉందిగాని "పురోహితురాలు" అనే పదం వాడుకలో లేదు. స్త్రీని "అబల" అంటారు. మరి మగవాళ్ళందరికీ సమానమైన బలం ఉందా? బలహీనుడైన పురుషుడిని తెలపడానికి పదంలేదు. "మంత్రి", "కార్యదర్శి" అనగానే పురుషులే మనకు గుర్తుకు వస్తారు. స్త్రీలు గుర్తుకురారు. "ఇల్లాలు", "గృహిణి" అనే పదాలు "పెళ్ళయిన స్త్రీ" అనే అర్థంతోపాటు స్త్రీల జీవితం ఇంటికి మాత్రమే పరిమితమని సూచిస్తున్నాయి. నేటికాలంలో గ్రామీణ పేద స్త్రీలు కూలిపనులు చేస్తున్నారు. మధ్యతరగతి స్త్రీలూ, ధనికవర్గం స్త్రీలూ ఉద్యోగాలు చేస్తున్నారు. ఇంటికి మాత్రమే పరిమితం కావడంలేదు. మంగళసూత్రం, నల్లపూసల గొలుసు, మెట్టెలు ఒక స్త్రీకి పెళ్ళయిందనే విషయాన్ని తెలిపే చిహ్నాలు. ఒక పురుషుడికి పెళ్ళయిందనే విషయాన్ని తెలిపేందుకు ఇలాంటి చిహ్నాలే లేవు. వాటిని సూచించే పదాలూ లేవు. పుట్టినిల్లు, మెట్టినిల్లు అనే పదాలను స్త్రీల విషయం లోనే వాడుతారు, పురుషుల విషయంలో వాడరు. ఒక భాషనుంచి పుట్టిన లేదా ఏర్పడిన భాషలను తెలుగులో "సోదర భాషలు" అంటారు. "సోదరీ భాషలు" అని అనరు. తెలుగులో సోదర భాషలు అని పేర్కొనే వాటిని ఇంగ్లీషులో "సిస్టర్ లాంగ్వేజస్" అంటున్నారు. ఆడపిల్లని "దయ్యం" అని తిట్టడం, లేదా "ఓ దయ్యం ఇటురా" అని పిలవడం సర్వ సాధారణంగా వినిపిస్తుంది. ఆడపిల్లలు దయ్యాలైతే, మరి మగపిల్లలు దేవుళ్ళా?

పురుషులను ప్రశ్నించే స్త్రీలనూ, లేదా ఎదుటివారితో గట్టిగా మాట్లాడే స్త్రీలనూ, గట్టిగా వాదించే స్త్రీలనూ "గయ్యాలి"/"గయ్యాలిది" అని అంటుంటారు. ప్రశ్నించడం, వాదించడం, గట్టిగా మాట్లాడడం తప్పా?

**తెలుగు నుడికారాల్లో పురుషాధిపత్యం...**

పెళ్ళీడుకొచ్చిన ఆడపిల్లని "గుండెలమీద కుంపటి"గా భావించడం అందరికీ తెలిసిందే. తమ శక్తికి మించి వరకట్నం, ఆడబిడ్డ(ల) కట్నం ఇవ్వాల్సి రావడం, ఆర్భాటంగా పెళ్ళి చెయ్యాల్సిరావడం, ఆడపిల్ల పెళ్ళి సందర్భంగా దగ్గరి బంధువులకు సారెలూ, చీరలూ పెట్టాల్సిందే రావడం వంటివి భరించలేని తల్లిదండ్రులు పెళ్ళీడుకొచ్చిన ఆడపిల్లను గుండెలమీద కుంపటిగా భావిస్తున్నారు. ఈ నుడికారం ఈ విషయాలన్నింటినీ సూచిస్తున్నది. పెళ్ళికాకముందే ఒక యువతి పురుషుడితో శారీరక సంబంధం పెట్టుకుంటే 'కాలుజారింది' అన్నట్లుగా పెళ్ళి కాకముందే స్త్రీతో శారీరక సంబంధం పెట్టుకున్న పురుషుడిని 'కాలుజారాడు' అని అనడంలేదు. స్త్రీ వ్యభిచరిస్తే 'రంకాడింది' అంటారు. అదే మగవాడు వ్యభిచరిస్తే 'రంకాడాడు' అని అనడంలేదు. మంచి రసికుడని అంటారు. అదేదో గొప్పయినట్లు. నేను చెప్పినట్టు వినకపోతే "నీ పెళ్ళిచేస్తా", "నీ లగ్గమైతది" అంటుంటారు. పెళ్ళి అనేది శిక్షలా మారిందని ఈ నుడికారాన్నిబట్టి తెలుస్తోంది. పెళ్ళి శిక్షలా మారడం అనేది పురుషుల విషయంలోనూ కొంత వర్తించినా స్త్రీల విషయంలో నూటికి నూరుశాతం నిజం. 'నీ ఆలి ముండ మొయ్య' అనే తిట్టు వుందిగాని, నీ మొగుడు ముండమొయ్య అనే తిట్టులేదు. అంటే ముండమొయ్యడం అనేది స్త్రీకి అవమానకరమైన దశ అని తెలుస్తున్నది. భార్య చనిపోవడం మగవాడికి అవమానకరం కాదని కూడా తెలుస్తున్నది. నువ్వు కొడితే ఊరుకోవడానికి నేనేమీ "గాజులు తొడుక్కోలేదు" అంటుంటారు మగ వాళ్ళు. అంటే, గాజులు తొడుక్కునే స్త్రీలు అసమర్థులనీ, చేతగానివారనీ ఇక్కడ అర్థం ధ్వనిస్తున్నది. "ఆడంగి వెధవ" "ఆడిబోకులోడా" అని కొంత మంది పురుషులను తిడుతుంటారు. ఆడ లక్షణాలు ఉండడం నీచమైన విషయమని ఇక్కడ అర్థం ధ్వనిస్తున్నది. కొంతమంది మగవాళ్ళకు ఆడ లక్షణాలుండడం అనేది జెనెటిక్ సమస్య. కొంచెం స్వేచ్ఛగా, ధైర్యంగా తిరిగిన యువతిని "మగ రాయుడిలా ఏమిటా తిరగడం" అని తల్లిదండ్రులు ప్రశ్నించడం కూడా వింటుంటాం. అంటే మగపిల్లలే తిరగాలా? ఆడపిల్లలు ఇంట్లోనే కూర్చోవాలా? "వంటింటి కుందేలు" అనే నుడికారం స్త్రీ జీవితం వంటింటికి మాత్రమే పరిమితం చెయ్యబడింది అనే విషయాన్ని స్పష్టంగా తెలుపుతున్నది. పెళ్ళైన ఆడవాళ్ళను దీవించేటప్పుడు "దీర్ఘ సుమంగళీభవ" (దీర్ఘకాలంపాటు నీవు సుమంగళిగా ఉండు. అంటే, నీ భర్త చిరకాలం జీవించుగాక అని అర్థం) అని దీవిస్తారు, పెళ్ళైన మగవాళ్ళను "దీర్ఘాయుష్మాన్ భవ" (దీర్ఘ కాలంపాటు నీవు జీవించు) అని దీవిస్తారుగాని "నీ భార్య దీర్ఘ కాలంపాటు జీవించుగాక" అని దీవించరు.

**తెలుగు సామెతల్లో పురుషాధిపత్యం...**

"ఆడదాని చేతి అర్థమూ, మగవాడి చేతి బిడ్డ బతకదు" అనే సామెత ఆడవాళ్ళు ఆర్థిక విషయాలను సమర్థవంతంగా నిర్వహించలేరని చెప్తున్నది. కానీ, అరుంధతీ భట్టాచార్య, చందనా కొచ్చర్, నిర్మలా సీతారామన్ లాంటి సమర్థులైన స్త్రీలు ఎందరో ఉన్నారు. "ఆడి పెత్తనం బోడిపెత్తనం" అనే సామెత ఆడవాళ్ళ పెత్తనం నీచమైనదని చెప్తున్నది. "ఆడపెత్తనం, తంబళ్ళ దొరతనం" అనే సామెత ఆడవాళ్ళు, తంబళ్ళు అధికారులుగా పనికిరారని సూచిస్తున్నది. "బహునాయకం, బాలనాయకం, స్త్రీనాయకం" అనే సామెత అనేక మంది నాయకులు ఉండడం, బాలురు నాయకులుగా ఉండడం, స్త్రీలు నాయకులుగా ఉండడం అనర్థదాయకమని అంటున్నది. "ఆడదాని మాట నీళ్ళమూట" అనే సామెత ఆడవాళ్ళ మాటలు నీళ్ళమూటలా నిలవజాలవనీ, వాళ్ళ మాటలు అసత్యాలనీ తెలుపుతున్నది. "ఆడది బొంకితే గోడపెట్టినట్లు, మగవాడు బొంకితే తడిక కట్టినట్లు" అనే సామెత ఆడవాళ్ళు అబద్ధాలాడడంలో మగవాళ్ళకంటే దిట్టలని అంటున్నది. "ముప్పై మూడు జుట్లు కలిసి వుంటాయిగాని, మూడు సిగలు/ కొప్పులు కలసి వుండవు" అనే సామెత ఆడవాళ్ళ మధ్య ఐక్యత అసాధ్యమని ప్రకటిస్తున్నది. "ఆడదాని నోట్లో నువ్వు గింజ నానదు" అనే సామెత స్త్రీలు రహస్యాలను గుప్తంగా ఉంచలేరని అంటున్నది. "ఆడదాని బుద్ధి అపర బుద్ధి", "ఆడదాని మాట ఆపదకు మూలం" అనే సామెతలు ఆడవాళ్ళ మాటలు, వాళ్ళ తెలితేటలు అన్నీ ఆపదలు కొనితెస్తాయని అంటున్నాయి. ఈ సామెతలన్నీ శాస్త్రీయంగా నిరూపించలేనివి. పురుష దృక్కోణంలోంచి సృష్టింపబడినవి. "ఆడదాన్ని నోరు పెట్టుకొని బతకమన్నారు" అనే సామెత ఆడవాళ్ళు గయ్యాళులని నిందిస్తున్నది. "ఇంటిని చూసి ఇల్లాలును చూడమన్నట్లు" అనే సామెత, "ఇల్లాలి సంగతి ఇంటి గోడలే చెపుతాయి" అనే సామెతలు ఇంటిని చక్కదిద్దే బాధ్యత స్త్రీలదేనని చెప్తున్నాయి. "ఆడది తిరిగి చెడితే, మగాడు తిరగక చెడతాడు" అనే సామెత ఆడవాళ్ళు ఇంటికి పరిమితం కావాలని చెప్తున్నది. "హద్దులో ఉంటే ఆడిది, (హద్దులో) లేకపోతే గాడిది", "అంచులేని గిన్నె అదుపులేని పెళ్ళాం" అనే సామెతలు ఆడవాళ్ళు హద్దుల్లోనే ఉండాలని చెప్తున్నాయి.

**అర్థాల్లో పురుషాధిపత్యం...**

ఒకే పదానికి స్త్రీల విషయంలో ఒక అర్థమూ, పురుషుల విషయంలో మరో అర్థమూ రావడం కొన్ని సందర్భాల్లో జరుగుతుంది. ఉదా హరణకు, 'ఆమె నిప్పులాంటిది' అనే వాక్యంలో నిప్పు అనే పదానికి ఆమె పతివ్రత అనీ, ఎలాంటి అక్రమ సంబంధాలు లేనిదనీ అర్థం. 'ఆయన నిప్పులాంటి వాడు' అనే వాక్యంలో నిప్పు అనే పదానికి నిజాయితీపరుడు అనీ, అవినీతికి పాల్పడని వ్యక్తి అని అర్థం. "శీలం" అనే మాటకు స్త్రీల విషయంలో ఒక అర్థమూ, పురుషుల విషయంలో మరొక అర్థమూ వాడుకలో ఉన్నాయి. శీలం అంటే పురుషుల విషయంలో నడత, నడవడి అనీ, స్త్రీల విషయంలో "మానం" అనీ అర్థాలున్నాయి. అందుకే "మానభంగం" అనే పదం "రేప్" అనే అర్థంలో వాడుకలోకి వచ్చింది. "మనిషి" అంటే స్త్రీ కావచ్చు, పురుషుడు కావచ్చు. ఇద్దరూ మనుషులే. కాని, "మనిషి" అనగానే అందరికీ మగవాడే గుర్తుకొస్తాడు. అదే "పని మనిషి" అనగానే స్త్రీనే గుర్తొస్తుంది. పురుషుడు గుర్తుకురాడు. మనిషి అంటే మగవాడే గుర్తుకు వస్తాడు కాబట్టే స్త్రీని "ఆడ మనిషి" అంటారు. అలాగే, "వ్యక్తి" అనగానే పురుషుడే గుర్తుకొస్తాడుగాని స్త్రీ గుర్తుకురాదు. అందుకే "ఒక వ్యక్తి వచ్చాడు" అంటాంగాని, "ఒక వ్యక్తి వచ్చింది" అని అనం. పోలీసు, నర్సు, టీచరు లాంటి ఇంగ్లీషు పదాలు తెలుగులో బాగా కలిసిపోయాయి. పోలీసు అనగానే మనకు మగపోలీసే గుర్తుకువస్తాడు తప్ప ఆడపోలీసులు గుర్తుకురారు. అలాగే, నర్సు అనగానే మహిళా నర్సులే గుర్తుకువస్తారు తప్ప మగ నర్సులు గుర్తుకురారు. "టీచర్" అంటే ఆడటీచర్ కావచ్చు, మగ టీచర్ కావచ్చు. కాని తెలుగులో "టీచర్" అనే వదం ఆడటీచర్లకే పరిమితమైంది. మగటీచర్లను "సార్" అంటారు. (క్లాసులో మగటీచర్ హాజరు తీసుకునేటప్పుడు ఏ విద్యార్థి అయినా పొరపాటున "ఎస్ టీచర్" అంటే విద్యార్థులు అందరూ గొల్లున నవ్వుతారు.) అంటే పోలీసు వృత్తి మగవాళ్ళకు పరిమితం. నర్సు, టీచరు లాంటి వృత్తులకే ఆడవాళ్ళు పరిమితం అనే అర్థం ధ్వనిస్తున్నది.

**వ్యాకరణాంశాల్లో పురుషాధిపత్యం....**

తెలుగు భాషలో లింగవిభాగం అర్థాన్నిబట్టి ఉంటుంది. ఏక వచనంలో మహత్, అమహత్ లింగ విభాగం బహువచనంలో మనుష్య మనుష్యేతర లింగ విభాగం ఉంటుంది. అంటే ఏకవచనంలో పురుషులూ, పురుష దేవతలూ మహత్తులనే (మహత్తు అనే పదానికి గొప్పది అని అర్థం.) ఒక వర్గంగా, పశుపక్ష్యాదులు, జడపదార్థాలతోపాటు స్త్రీలూ అమహత్తులనే (అమహత్తు అనే పదానికి గొప్పది కానిది అని అర్థం. అంటే స్త్రీలు గొప్పవారు కాదని అర్థం) మరో వర్గంగా చెప్తారు. బహువచనంలో స్త్రీలూ, పురుషులూ ఒక వర్గంగా, జంతువులూ, పక్షులూ, ఇతర ప్రాణులూ మరో వర్గంగా చెప్పబడతాయి. ఏకవచనంలో స్త్రీలను జంతువులతోనూ, పక్షులతోనూ కలపడం పురుషాధిపత్యమే. తెలుగులోని అది, ఇది అనే సర్వనామాలు పశు వులు, పక్షులు, జడపదార్థాలతో పాటు స్త్రీలను కూడా సూచిస్తాయి. 'వెళ్ళింది', 'వచ్చింది' లాంటి క్రియలను పశుపక్ష్యాదులు, జడపదార్థాలతో పాటు స్త్రీలకు కూడా వాడడం జరుగుతుంది. ఒక పెండ్లి పత్రికలోని "మా కనిష్ఠ పుత్రుడు చి. పెబ్బేటి మల్లికార్జున్‌కు, చి.ల.సౌ. మహేశ్వరిని ఇచ్చి వివాహము జరుపుటకు నిర్ణయింపబడినది" అనే వాక్యంలో పెండ్లి కూతురిని ఒక వస్తువుగా భావించి పెండ్లి కుమారునికి ఇస్తున్నట్లుగా ఉన్నది. (పెండ్లి కుమార్తెవారు అచ్చువేయించే పత్రికలో కూడా ఈ వాక్యం సాధారణంగా ఇలాగే ఉంటుంది) కనీసం పెళ్లికూతురు తరపున వారు అచ్చేయించిన పత్రికలోనైనా "మా ఏకైక కుమార్తె మహేశ్వరికి ఫలానా వారి కుమారుడు మల్లికార్జున్ను ఇచ్చి వివాహం జరుపుటకు నిర్ణయించబడినది" అని ఉండదు. ఈ వాక్యంలో "మల్లికార్జున్ వివాహం మహేశ్వరితో" అని ఉన్నట్లయితే వధూవరులిద్దరికీ సమప్రాధాన్యం ఉండేది. లేదా "మా ప్రథమ పుత్రుడు మల్లికార్జున్, ఫలానా వారి కుమార్తె మహేశ్వరిల వివాహం" ఫలానా రోజు జరుగుతుంది" అని రాసినా వధూ వరులిద్దరికీ సమప్రాధాన్యం వుంటుంది.

**ముగింపు:** స్త్రీలను అవమానించేందుకూ, నియంత్రించేందుకూ ఉపయోగపడే ఈ పదాలూ, నుడికారాలూ, సామెతలూ పురుషాధిపత్య భావజాలంలోనుంచి వచ్చినవే. వీటిని మార్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

**డా.బాణాల భుజంగరెడ్డి**
అసోసియేట్ ప్రొఫెసర్
తెలుగుశాఖ,
హైదరాబాద్ విశ్వవిద్యాలయం
హైదరాబాద్ - 500046
సెల్: 72178 72141



## ఘనంగా నివాళులర్పించిన ఎమ్మెల్యే



**అల్వాల్, అక్టోబర్ 31 (నినాదం):** అల్వాల్ పరిధిలోని సరస్వతి నగర్ కాలనీ, లోతుకుంట చెందిన తేరాల ఆనంద్ తల్లి గారైన కీ.శే. శ్రీమతి తేరాల వెంకటమ్మ దశదిన కర్మ (పెద్దకర్మ) కార్యక్రమానికి మల్కాజ్గిరి ఎమ్మెల్యే శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కీ.శే. తేరాల వెంకటమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తేరాల ఆనంద్,కుటుంబ సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు అనిల్ కిషోర్ గౌడ్, ఢిల్లీ పరమేష్, శరణగిరి, సురేష్, యాదగిరి, వీరేశం, ప్రభాకర్ గౌడ్, రమేష్, మహిళలు పాల్గొన్నారు.

## నాణ్యతా ప్రమాణాలతో సీసీ రోడ్డు పనులు పూర్తి చేయాలి

### కొలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 31 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ మల్లంపేట్ కె.వి.ఆర్ వ్యాలీ లోని రోడ్ నెం. 8 లో సీసీ రోడ్డు పూర్తిగా పాడువటంతో కాలనీ వాసులు నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ని కలిసి పరిస్థితిని వివరించారు. ప్రజల సమస్యపై స్పందించి స్పెషల్ ఫండ్స్ ద్వారా సిసి రోడ్ నిర్మాణానికి కావలసిన నిధులు మంజూరు చేయించారు. శుక్రవారం మంజూరైన సిసి రోడ్ పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కొలను హనుమంత రెడ్డి మాట్లాడుతూ ప్రజల సౌకర్యార్థం ప్రభుత్వం మంజూరు చేస్తున్న సిసి రోడ్లను నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ సకాలంలో పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ పద్మారావు, మనోజ్ రెడ్డి, లక్ష్మారెడ్డి, గురువారెడ్డి, ఏ సురేష్ చంద్ర, జె .ధర్మారావు, హరి వర్ధన్ రావు, శ్రీదేవి, రమాదేవి, జ్యోతి, విజయ్ చంద్ర, సందీప్, మాజీ సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్, ఎన్ఎంసీ జనరల్ కొలన్ జీవన్ రెడ్డి పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతి



**అల్వాల్, అక్టోబర్ 31(నినాదం):** మాజీ ప్రధాని ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా మల్కాజ్గిరి చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు గారు విచ్చేసివిగ్రహానికిపూలమాలవేసినివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్, లక్ష్మీకాంత్ రెడ్డి, బి బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, సీనియర్ నాయకులు చంద్రశేఖర్ బి కె శ్రీనివాస్, నాయకులు కార్యకర్తలు మహిళా నాయకురాలు డివిజన్ అధ్యక్షులు యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నవీన్ యాదవ్‌కు మద్దతుగా ఎన్నికల ప్రచారం



**మహేశ్వరం, అక్టోబర్ 31 (నినాదం):** హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేయుచున్న వి.నవీన్ యాదవ్ కు మద్దతుగా తెలంగాణ రాష్ట్ర గిరిజన సేవా సంఘం అధ్యక్షులు వి. హనుమా నాయక్, కల్వకుర్తి శాసనసభ్యులు కాసిరెడ్డి నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో జోరుగా ప్రచారం జరుగుతున్నది అందులో భాగంగా పలు కాలనీలో (229) బూతులో ప్రచారం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో హైదరాబాద్ జూబ్లీహిల్స్ తదితర ప్రాంతాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులతో పాటు స్థానిక నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విరివిగా ప్రచారం చేయడం జరిగింది.

# పోలీసు ఉద్యోగంలో అనేక సవాళ్లు

### రాచకొండ కమిషనర్ సుధీర్‌బాబు

### పదవీ విరమణ పొందిన అధికారులకు ఘనంగా వీడ్కోలు



**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి, అక్టోబర్31,(నినాదం):** రాచకొండ పోలీస్ కమిషనరేట్ లో పనిచేస్తూ శుక్రవారం అయిదుగురు సబ్ ఇన్స్పెక్టర్లు పదవి విరమణ పొందారు. మహిపాల్ రెడ్డి, ఉప్పల్ ట్రాఫిక్ పీఎస్, రవీంద్ర రెడ్డి, పోలీస్ కంట్రోల్ రూమ్, లాలయ్య, పోలీస్ కంట్రోల్ రూమ్, రాజేశ్వర్, హయత్ నగర్ పీఎస్ ఆనంద్ నాయక్, యాదగిరిగుట్ట పీఎస్ లను సీపీ సుధీర్ బాబు, ఐపీఎస్ రాచకొండ పోలీస్ కార్యాలయంలో సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ పోలీసు ఉద్యోగం ఎన్నో సవాళ్లతో కూడుకున్నదని, విధి నిర్వహణలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొంటూ ఎంతో కాలం పాటు పోలీసుశాఖలో సమర్థవంతంగా, క్రమశిక్షణతో పనిచేసి తమ సేవలు అందించినందుకు అభినందించారు. పదవీ విరమణ అనంతరం విశ్రాంత జీవితాన్ని ప్రశాంతంగా గడపాలని, ఆరోగ్యం పట్ల అధిక శ్రద్ధ చూపాలని, పెన్షన్ మరియు ఇతర ఆర్థిక అంశాల పట్ల క్రమశిక్షణ పాటించాలని సూచించారు. వారికి రావాల్సిన అన్ని రకాల ప్రయోజనాలు త్వరగా వచ్చే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ డీసీపీ ఇందిరా, అడిషనల్ డీసీపీ అడ్మిన్ శివ కుమార్, సీసీఆర్బీ ఏసిపి రమేష్, సి ఏ ఓ అడ్మిన్ పుష్పరాజ్, ఎ ఎ ఓ అశోక్ రెడ్డి, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు సిహెచ్. భద్రా రెడ్డి, కో ఆపరేటివ్ డైరెక్టర్ సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుని దాష్టికం.. పారిపోయిన విద్యార్థులు

### వికారాబాద్‌లో మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలో ఘటన



**వికారాబాద్, అక్టోబర్ 31(నినాదం):** వికారాబాద్ పట్టణంలో మానవత్వాన్ని మరచిన ఉపాధ్యాయుడు చిన్న పిల్లని చూడకుండా విద్యార్థులను రాడుతో కొట్టడంతో భయానికి గురైన ఇద్దరు విద్యార్థులు పాఠశాల నుండి పారిపోయిన ఘటన శుక్రవారం కలకలం రేపింది. వివరాల్లోకి వెళ్తే వికారాబాద్ శివారెడ్డిపేట్ సమీపంలోని మైనార్టీ రెసిడెన్షియల్ బాలుర పాఠశాలలో ఆరవ తరగతి చదువుతున్న ఎనిమిది మంది విద్యార్థులు బుధవారం రాత్రి డార్మెటరీలో ఆడుకుంటుండగా, పీఈటీ అన్వర్ ఖాన్ వారిపై రాడుతో దాడి చేశాడు. ఈ ఘటనలో జీవన్ అనే విద్యార్థితో పాటు మరో విద్యార్థి గురువారం ఉదయం భయంతో పాఠశాల నుంచి పారిపోయారు. విద్యార్థులు స్థానిక ఎన్టీఆర్ చౌరస్తా వద్ద తిరుగుతుండగా పాఠశాల నర్స్ జమున గుర్తించి వారిని తిరిగి పాఠశాలకు తీసుకువచ్చింది. అప్పటి వరకు విద్యార్థులు లేరని ఉపాధ్యాయులు గమనించకపోవడం ఆశ్చర్యకరం. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులను పిలిపించి, కొట్టిన విషయాన్ని పక్కనబెట్టి మళ్లీ పారిపోతే పాఠశాల బాధ్యత కాదని హామీ పత్రం రాయించుకొన్న పాఠశాల యాజమాన్యం తీరుపై అసహనం వ్యక్తమవుతోంది. తల్లిదండ్రులు ప్రశ్నించడంతో వైస్ ప్రిన్సిపల్ రాజేందర్, నర్స్ జమున సంఘటనను కప్పిపుచ్చే ప్రయత్నం చేయగా, సెక్యూరిటీ గార్డ్ జహంగీర్ తల్లిదండ్రులతో దురుసుగా మాట్లాడినట్లు సమాచారం. ప్రిన్సిపల్ ప్రకాష్ సోమవారం మాట్లాడుదాం అంటూ ఘటనను పక్కదారి పట్టించే ప్రయత్నం చేసినట్లు తల్లిదండ్రులు తెలిపారు.విద్యార్థి సంఘ నాయకులు, తల్లిదండ్రులు పీఈటీ అన్వర్ ఖాన్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని, అలసత్వం ప్రదర్శించిన వార్డెన్ ఖదీర్, సెక్యూరిటీ గార్డ్ జహంగీర్‌పై కూడా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## కోటి దీపోత్సవ వేడుకలకు ప్రత్యేక బస్సులు

### జీడిమెట్ల డిపో మేనేజర్ ఆంజనేయులు



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 31 (నినాదం):** హైదరాబాద్ ఎన్టీఆర్ స్టేడియంలో నవంబర్ 1 నుండి 13వ తేదీ వరకు జరగనున్న కోటి దీపోత్సవ వేడుకలకు భక్తుల సౌకర్యార్థం జీడిమెట్ల ఆర్టీసీ డిపో నుండి ప్రత్యేక బస్సులు నడిపిస్తున్నట్లు డిపో మేనేజర్ ఆంజనేయులు ప్రకటన ద్వారా తెలిపారు. ఎన్టీఆర్ స్టేడియంలో జరిగే కోటి దీపోత్సవ వేడుకలకు వెళ్లే భక్తులు ఈ సౌకర్యమును సద్వినియోగం చేసుకోవాలని డిపో మేనేజర్ సూచించారు. గండి మైసమ్మ నుండి బయలుదేరే బస్సులు వయా బాలనగర్ సికింద్రాబాద్ మీదుగా ఎన్టీఆర్ స్టేడియం కు చేరుకుంటాయన్నారు. ఎన్టీఆర్ స్టేడియం కు గండి మైసమ్మ నుండి బస్సులు బయలుదేరుతాయని సాయంత్రం 4గంటలకు, 4-30 30 నిమిషాలకు,5గంటలకు,5-30 నిమిషాలకు ఎన్టీఆర్ స్టేడియం కు బస్సులు బయలుదేరి వెళ్తాయన్నారు. కోటి దీపోత్సవ వేడుకలు అనంతరం రాత్రి ఎన్టీఆర్ స్టేడియం నుండి 9 గంటలకు,9-30 నిమిషాలకు,10 గంటలకు,10-30 నిమిషాలకు బస్సులు గండి మైసమ్మ వరకు బయలుదేరి వస్తాయని డిఎం ఆంజనేయులు వివరించారు.

## అక్రమ కేసులకు భయపడేది లేదు

### శుభప్రద్ పటేల్



**వికారాబాద్, అక్టోబర్ 31(నినాదం):** ప్రజా పాలన పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ పాలన గాడికి వదిలి అక్రమ కేసులు పెడుతుందని మాజీ బీసీ కమిషన్ సభ్యులు శుభప్రద్ పటేల్ అన్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్‌పై సిబిఐ విచారణ ఆదేశించడంతో ఇందుకు నిరసనగా వికారాబాద్ లో శుక్రవారం ఆందోళన నిర్వహించిన సందర్భంగా కాంగ్రెస్ సర్కార్ అక్రమ కేసు పెట్టడం జరిగిందని చెప్పారు. ఈ నేపథ్యంలో వికారాబాద్ పోలీస్ స్టేషన్లో విచారణకు హాజరయ్యారైనట్లు చెప్పారు. కాంగ్రెస్ సర్కార్ అక్రమ కేసులకు భయపడేది లేదన్నారు. ఎన్ని కేసులు పెట్టిన అన్ని ఇబ్బందులకు గురిచేసిన కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగడుతుంటామని శుభప్రద పటేల్ తెలిపారు.

## వాడవాడలా ఇందిరాగాంధీ వర్ధంతి



**అల్వాల్, అక్టోబర్ 31 (నినాదం):** మాజీ ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతి సందర్భంగా ఓల్డ్ ఆల్వాల్ ఐజి స్టాట్ చౌరస్తా దగ్గర ఇందిరాగాంధీ విగ్రహం కు పూలమాలయసి ఘనంగా నివాళు లర్పించారు. ఆమెదేశానికి చేసిన సేవలను స్మరించుకుంటారు. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రత్యేకంగా ఈ వేడుకలను నిర్వహిస్తారు.మచ్చ బొల్లారం డివిజన్ కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ అధ్యక్షుడు నిమ్మ అశోక్ రెడ్డి, బొబ్బిలి సురేందర్ రెడ్డి, రాజసింహారెడ్డి, ,సి.ఎల్ యాదగిరి, సూర్య కిరణ్, శ్రీనివాసు గౌడ్ ఉదయ్, సాయిరాం గౌడ్, దేవేందర్, వెంకటేష్ గౌడ్, శశికళ పాల్గొన్నారు.

## పోలీసుల ఆధ్వర్యంలో టు కె రన్ మారథాన్






### రాష్ట్రీయ ఏక్తా దివస్ సందర్భంగా..

**జవహర్ నగర్, అక్టోబర్ 31 (నినాదం):** రాష్ట్రీయ ఏక్తా దివస్ సందర్భంగా జవహర్ నగర్ పోలీసుల ఆధ్వర్యంలో ఘనంగా రన్ ఫర్ యూనిటీ, భారత దేశ ఉక్కు మనిషి అఖండ భారత నిర్మాత సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకొని దేశవ్యాప్తంగా రాష్ట్రీయ ఏక్తా దివస్ (జాతీయ ఐక్యత దినోత్సవం) లో భాగంగా మారతాన్ రన్ ఫర్ యూనిటీని జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ పోలీసులు, హఠయోగ ఆశ్రమ సభ్యులు, స్కూల్ విద్యార్థులు హుషారుగా పాల్గొన్నారు. ఈ మేరకు జవహర్ నగర్ ఇన్స్పెక్టర్ సైదయ్య ఆధ్వర్యంలో 2కే రన్ మారథాన్ శుక్రవారం దమ్మైగూడ సర్కిల్ నుండి సాకేత్ టవర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ మేరకు సర్కిల్ ఇన్స్పెక్టర్ సైదయ్య మాట్లాడుతూ యూనిటీ ఫర్ నేషన్ లో భాగంగా భారతదేశ ప్రజలందరి ఐక్యతకు నిదర్శనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ ను స్ఫూర్తిగా తీసుకొని భారత దేశం ముందుకు సాగుతుందని, ఆయన ఆశయానికి అనుగుణంగా దేశం సర్వతో ముఖాభివృద్ధిని సాధిస్తుందని తెలిపారు. భారత జాతీయ ఏకీకరణలో సర్దార్ పటేల్ కృషిని స్ఫూర్తిగా తీసుకొని దేశ సమైక్యత సమగ్రత భద్రతకు కట్టుబడి ఉన్నామని, ఈ రన్ ఫర్ యూనిటీలో ప్రజలు, హటయోగ సభ్యులు ,స్కూల్ పిల్లలు పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు.సిఆర్పిఎఫ్ క్యాంపస్ లో డిఐజిపి నీలరాజ్ ఆధ్వర్యంలో మారథాన్ ప్రారంభించగా కరస్పాండెంట్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్లు ఇద్రిస్ అలీ, రాము, లక్ష్మణ్, వేణుమాధవ్, మమత, మౌనిక, డిఐ శ్రీనివాస్, పోలీసులు, హఠాయోగ ఆశ్రమ సభ్యులు, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.




## కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగట్టాలి

### ఏఐటియుసి కార్యవర్గ సభ్యులు రవిచంద్రన్



**అల్వాల్, అక్టోబర్ 31(నినాదం):** కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను ఎండ కట్టాలని ఏఐటి యుసి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మున్సిపల్ సంఘం రాష్ట్రఅధ్యక్షులు కే రవిచంద్రన్. ఏఐటియుసి 106వ వ్యవస్థాపక దినోత్సవం పురస్కరించుకొని అల్వాల్ మున్సిపల్ సర్కిల్ కార్యాలయం ఎదుట ఏఐటిసి పతాక ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి మున్సిపల్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కే రవిచంద్రన్. కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాన్ని కార్మిక పోరాటాల ద్వారా ఎండ కట్టాలని మన పూర్వీకులు విధంగా పోరాడి తీసుకొచ్చిన 44 కార్మిక చట్టాల్ని నాలుగుకోడ్లు గా చిత్రీకరిస్తున్న ప్రభుత్వం తక్షణమే ఉపసమరించుకోవాలని కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని కాంట్రాక్ట్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కనీస వేతనం 26,000 ఇవ్వాలని ప్రమాదంలో మరణించిన కార్మిక కుటుంబానికి 25 లక్షలు ఇవ్వాలని చెప్పి కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని రెగ్యులర్ కార్మికులుగా పనిచేసిన కార్మికులను నేటికీ పర్మనెంట్ చేయలేదని వారిని తక్షణమే పర్మనెంట్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు వీరికి రావాల్సిన సిపిఎస్ బకాయిలు పిఎఫ్ పెన్షన్ రిటైర్మెంట్ బెనిఫిట్స్ తదితరులు తక్షణమే ప్రభుత్వం మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమాన్ని అధ్యక్షత వహించిన ఏఐటీయూసీ ఉప ప్రధాన కార్యదర్శి జి మహేందర్ అల్వాల్ సర్కిల్ అధ్యక్షుడు సయ్యద్ కౌసర్ ,ప్రధాన కార్యదర్శి బి.ఐ. శ్రీనివాస్, అల్వాల్ మండల పార్టీ కార్యదర్శి ఏ. బాబు, ఏఐటిసి ఉపాధ్యక్షులు రమేష్ సింగ్, మున్సిపల్ సంఘం మున్సిపల్ ఉప ప్రధాన కార్యదర్శి బి నరేందర్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు డి జంగయ్య, ఏఐటీయూసీ సీనియర్ నాయకులు డిఎం శేఖర్ పాల్గొన్నారు.

## పటేల్ చేసిన కృషి స్ఫూర్తిదాయకం

### రవికుమార్ యాదవ్



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం) :** సమైక్య భారతదేశ నిర్మాణంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన కృషి స్ఫూర్తిదాయకమని, ఆయన సేవలు మరువలేనివని బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్ అన్నారు. శుక్రవారం ఉక్కుమనిషి సర్ధార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉపఎన్నికల ప్రచారంలో భాగంగా గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి, రంగారెడ్డి అర్బన్ జిల్లా ఉపాధ్యక్షులు అనిల్ గౌడ్, డివిజన్ అధ్యక్షుడు శివ సింగ్,రాకేష్ వసంత్ యాదవ్ ల ఆధ్వర్యంలో ఓయూ కాలనీలో పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. తదనంతరం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి రవికుమార్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర సమర యోధుడు, బ్రిటిష్ వారు మన దేశాన్ని విభజించి పాలించే సమయంలో దేశంలో ని 565 సంస్థానాలను ఏకతాటిపైకి తెచ్చిన ధీశాలి, మహానాయకుడనీ అన్నారు. అలాగే మన దేశానికి స్వాతంత్రం వచ్చిన తరువాత కూడా నిజాం నవాబులు హైదరాబాద్ ప్రజలను భయ భ్రాంతులకు గురిచేస్తూ పాలిస్తున్న సమయంలో పటేల్ నేతృత్వంలో 1948లో స్వాతంత్రం తెచ్చిన మహనీయుడని కొనియాడారు. క్లిష్ట సమయాల్లో కఠిన నిర్ణయాలు తీసుకోవడంలో, ధైర్యంగా ఎదుర్కోవడంలో మన భావితరాలకు స్ఫూర్తి అని అన్నారు. ఇదే స్ఫూర్తితో ఈ ఉపన్నికల్లో అందరూ ఒక్కటై కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపించి ఐక్యతను చాటుకుంటూ మార్పుకు నాంది పలకాలని పిలునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్వామి గౌడ్, వరలక్ష్మి, చంద్రకళ, నాగరాజు సుమలత, స్వామి, సంజీవ్, నరేందర్ యాదవ్, నిఖిల్, రాజు, దుర్గారావు, లక్ష్మణ్, గణేష్, శ్రీనివాస్, రాము తదితరులు పాల్గొన్నారు.

## సుల్తాన్పూర్ మెడికల్ డివైస్ ఆవరణలో టు కె రన్



**పటాన్ చెరు, అక్టోబర్. 31(నినాదం):** అమీన్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని సుల్తాన్పూర్ మెడికల్ డివైస్ పార్క్ ఆవరణలో అమీన్పూర్ పోలీస్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి పురస్కరించి రాష్ట్రీయ ఏక్తా దివస్‌లో భాగంగా టూ కె రన్ కార్యక్రమాన్ని అమీన్పూర్ మండలం సుల్తాన్పూర్ మెడికల్ డివైస్ పార్క్ ఎగ్జిట్ ఫోర్ వద్ద అమీన్పూర్ పోలీస్ లా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రన్ ఫర్ యూనిటీ కార్యక్రమాన్ని పటాన్చెరు డిఎస్ పి ప్రభాకర్ ప్రారంభించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ సామాజిక ఐక్యమత్యానికి ప్రతీకగా యువకులు విద్యార్థులు మరియు ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ సీఐ నరేష్, మాజీ కౌన్సిలర్లు ఏనుగు కవిత శ్రీనివాస్ రెడ్డి, నవనీత జగదీష్, బిజెపి మండల అధ్యక్షులు ఈర్ల రాజు, బిఆర్ఎస్ నాయకులు ఐలాపూర్ మాణిక్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు దేవదానం, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దేశ ఐక్యతకు సమగ్రతకు ప్రతీక సర్దార్ వల్లభాయ్ పటేల్




**వికారాబాద్, అక్టోబర్ 31(నినాదం):** దేశ సమగ్రతకు సర్దార్ వల్లభాయ్ పటేల్ ప్రతీకగా నిలిచారని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఎన్నెపల్లి చౌరస్తా నుండి ఎన్టీఆర్ చౌరస్తా వరకు నిర్వహించిన రన్ ఫర్ యూనిటీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శ్రీ ప్రతీక్ జైన్ ఐ ఏ ఎస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ నారాయణ రెడ్డి ఎస్పీ జండా ఊపి 2కె రన్ ను ప్రారంభించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దేశ ఐక్యత, సమగ్రతకు సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన కృషి చరిత్రలో చిరస్మరణీయమని, ఆయన ఆలోచనలు, స్ఫూర్తి నేటి తరానికి మార్గదర్శకమని తెలిపారు. రన్ ఫర్ యూనిటీ వంటి కార్యక్రమాల ద్వారా జాతీయ ఐక్యత పట్ల ప్రజల్లో చైతన్యం పెంపొందుతుందని అన్నారు. యావత్ భారతావనిలోని ప్రజలందరూ ఒకే కుటుంబ సభ్యులుగా భావించి,జాతి ఐక్యతకు పునరంకితమై,మాతృదేశ సేవలో తమ వంతు పాత్ర పోషించడం ద్వారానే స్వాతంత్ర్య సమరయోధులకు నిజమైన నివాళి అర్పించినట్టవుతుందని అన్నారు. జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి మాట్లాడుతూ భారత దేశపు ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని జాతీయ ఐక్యతా దినోత్సవంగా జరుపుకోవడం మనందరి అదృష్టమని కొనియాడారు.ఈ రన్ ఫర్ యూనిటీ వంటి కార్యక్రమాలు దేశ ఐక్యత, సమగ్రత సందేశాన్ని ప్రజల్లోకి బలంగాతీసుకువెళ్తాయన్నారు.స్వాతంత్ర్యం అనంతరం సర్దార్ పటేల్ ఎంతో దార్శనికత, సంకల్పంతో సుమారు 565 స్వదేశీ సంస్థానాలను భారతదేశంలో విలీనం చేసి, భారతదేశాన్ని ఏకీకృతం చేయడంలో కీలక పాత్ర పోషించారని అన్నారు. ఆయన కృషి వల్లే నేడు మనం సమైక్య భారతాన్ని చూడగలుగుతున్నామని చెప్పారు. యువతరం ఆయన ఆశయాలను, దేశ సమగ్రత కోసం ఆయన పడిన తపనను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. దేశాభివృద్ధిలో పాలుపంచుకుంటూ, అన్ని ప్రాంతాల ప్రజలతో సమైక్యత, సోదరభావాన్ని పెంపొందించాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా శిక్షణ కలెక్టర్ హర్ష్ చౌదరి, జిల్లా అదనపు ఎస్పీ బి.రాములు నాయక్,డిటిసి డిఎస్పి శ్రీనివాసులు, ఏఆర్ డిఎస్పి వీరేష్,వికారాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ భీమ్ కుమార్, ఆర్ఐ దేవిడ్, ఎస్ఐ లు, ఆర్ఎస్ఐలు , సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, యువతి యువకులు తదితరులు పాల్గొన్నారు.

### పటేల్ జయంతి సందర్భంగా

## 'రన్ ఫర్ యూనిటీ'



**మహేశ్వరం, అక్టోబర్ 31 (నినాదం):** భారత దేశ ఐక్యతా స్ఫూర్తికి ప్రతీక అయిన సర్దార్ వల్లభభాయ్ పటేల్ గారి 150వ జయంతి సందర్భంగా ఈరోజు ఉదయం కందుకూర్ ఎక్స్ రోడ్డు వద్ద కందుకూర్ పోలీసుల ఆధ్వర్యంలో "రన్ ఫర్ యూనిటీ" కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో కందుకూర్ సీఐ సీతారాం, ఎస్ఐ లు పరమేశ్, మహేందర్, పోలీస్ సిబ్బంది, అలాగే విద్యమయి జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ బాలరాజు, విద్యార్థులు, విద్యార్థినులు, యువత మరియు స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్నారు. కందుకూర్ ఎక్స్ రోడ్డు నుండి కందుకూర్ గ్రామం వరకు సుమారు 2 కిలోమీటర్ల "రన్ ఫర్ యూనిటీ" నిర్వహించబడింది. పాల్గొన్న వారు దేశ ఐక్యత, సమైక్యతా భావాన్ని ప్రతిబింబించారు.ఈ సందర్భంగా సీఐ సీతారాం మాట్లాడుతూ, "సర్దార్ పటేల్ జయంతి సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమం యువతలో దేశభక్తి, ఐక్యతా స్ఫూర్తి నింపే ప్రయత్నం" అని పేర్కొన్నారు.

## సర్దార్ వల్లభాయ్ సేవలు చిరస్మరణీయం

### పర్యావరణ ప్రేమికులు సామాజిక వేత్త కోలా రవీందర్ ముదిరాజ్



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 31 (నినాదం):** భారతదేశ ఉక్కుమనిషిగా పేరుపొందిన సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని పర్యావరణ ప్రేమికులు సామాజిక వేత్త కోలా రవీందర్ ముదిరాజ్ తెలిపారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి సందర్భంగా శుక్రవారం సూరారం చౌరస్తాలో నార్త్ సిటీ పాఠశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కోలా రవీందర్ ముదిరాజ్ మాట్లాడుతూ అప్పటి నైజాం పాలనలో హైదరాబాదును విలీనం చేసిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. విద్యార్థులు ఆయన అడుగుజాడల్లో నడుస్తూ ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, వ్యాయామ క్రీడా ఉపాధ్యాయులు రమేష్ నాయక్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఉక్కు మహిళ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ



**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి, అక్టోబర్31,(నినాదం):** మాజీ దేశ ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు నివాళులర్పించారు. నేరేడ్మెట్ క్రాస్ రోడ్‌లోని ఆమె విగ్రహానికి పూల మాలలు వేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు ఎస్సార్ ప్రసాద్ ఇందిరా చంద్రశేఖర్ పి చంద్రశేఖర్ చిత్రా రాజలింగం పి యాది ప్రవీణ్ జాన్సన్ రాఘవన్ ప్రభ చెన్నారెడ్డి మోహన్ నర్సింగ్ రావు చార్లీ యాప్రాల్ మహేష్ కృష్ణ రాజేష్ సప్తగిరి కాలనీ కృష్ణ అజయ్ పాస్టర్ రాజు మనోజ్ డిమ్మి మహిళా నాయకురాలు సుధా నాయుడు మల్లిక కవిత సుధా లక్ష్మి విజయలక్ష్మి కోటేశ్వరి శ్రీలత కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# జిల్లాలో ఎమ్మెల్సీ కవిత పర్యటన

**తెలంగాణ జాగృతి జనంబాటలో**

**కవిత పర్యటన**

**ఎకరాకు పది వేల రూపాయల పరిహారం సరిపోదు, కనీసం యాభై వేల రూపాయలు ఇవ్వాలి**

**ప్రభుత్వం హామీ ఇచ్చిన బోనస్ ఇప్పటికీ ఇవ్వలేదు**

**కల్వల ప్రాజెక్టు తొందరగా పూర్తి చెసి రైతులను ఆదుకోవాలి**

**తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు**

**ఎమ్మెల్సీ కవిత**



**కరీంనగర్, అక్టోబర్ 31(నినాదం):** శుక్రవారం రోజున జాగృతి అధ్యక్షురాలు ఏంఎల్ సి కవిత కరీంనగర్ జిల్లా లో పర్యటించారు. జిల్లా అధ్యక్షులు గుంజపడుగు హరిప్రసాద్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికినారు. అనంతరం తిమ్మాపూర్ మండలంలోని మక్తాపల్లి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత పరిశీలించారు. రైతుల సమస్యలను నేరుగా తెలుసుకున్నారు. మొంథా తుపాను కారణంగా రైతులు తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో నెలల తరబడి కొనుగోళ్లు జరగక రైతులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అనంతరం ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ, వర్షాల కారణంగా రైతుల పరిస్థితి దయనీయంగా మారింది. ప్రభుత్వం మానవతా దృక్పథంతో వారిని ఆదుకోవాలి. ఎకరాకు పది వేల రూపాయల పరిహారం సరిపోదు, కనీసం యాభై వేల రూపాయలు ఇవ్వాలి,"అని డిమాండ్ చేశారు. ఆమె తెలిపిన వివరాల ప్రకారం, మక్తాపల్లి గ్రామంలో నెల రోజులుగా రైతులు ధాన్యం కొనుగోలుకు ఎదురుచూస్తున్నారు. రాత్రి పడిన వర్షాల కారణంగా ధాన్యం తడిసి, మొలకలు రావడం ప్రారంభమైందన్నారు. తేమ శాతం 17లోపు ఉండాలని మిల్లర్లు కండిషన్లు పెడుతున్నారు. అది ఈ పరిస్థితుల్లో సాధ్యపడదు. ప్రభుత్వం మానవతా దృక్పథంతో వ్యవహరించాలి, అని అన్నారు. కవిత కలెక్టర్‌ను ప్రశ్నిస్తూ, ఇప్పటివరకు కొనుగోలు కేంద్రాలు ఎందుకు ప్రారంభించలేదని అడిగారు. ఐకేపీ సెంటర్లకు ధాన్యం తీసుకెళ్లడంలో రైతులకు అదనపు ఖర్చు అవుతోందని, కాబట్టి ప్రభుత్వం నేరుగా మిల్లర్లు కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. భూమి దస్తావేజులు లేవని కౌలు రైతుల ధాన్యం కొనకపోవడం తప్పు. రైతులను ఇబ్బంది పెట్టకుండా వారి ధాన్యం పూర్తిగా కొనుగోలు చేయాలి, అని కవిత వ్యాఖ్యానించారు. వర్షాల కారణంగా ఇప్పటికే పంట నష్టాలు తీవ్రంగా ఉన్నాయనీ, చాలా జిల్లాల్లో కోతకు వచ్చిన వరి ఒరిగిపోయిందని తెలిపారు. ప్రభుత్వం వెంటనే పంట నష్టం అంచనా వేయాలని, బాధిత రైతులకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. రైతులు ఇప్పటికే కూలీల కొరతతో ఇబ్బంది పడుతున్నారు. ప్రభుత్వం హామీ ఇచ్చిన బోనస్ ఇప్పటికీ ఇవ్వలేదు. పైగా వర్షాలతో పంటలు దెబ్బతిన్నాయి. రైతులకు వరుసగా దెబ్బలు తగులుతున్నాయి. ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలి, అని కవిత హెచ్చరించారు. అనంతరంశంకరపట్నం మండలం లోని కల్వల ప్రాజెక్టు సందర్శించి తెగిన కట్టాను పరశీలించి ప్రాజెక్టు తొందరగా పూర్తి చేయాలని ప్రభుత్వన్ని డిమాండ్ చేశారు. ప్రాజెక్టు కింద మునిగిన పొలాలను పర్శిలించి రైతులను ఓదార్చారు. నష్ట పరిహారం ఎకరాకు యాభై వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అక్కడినుండి హుజురాబాద్ మండలం రాంపూర్ లో వంగర గురుకుల పాఠశాలలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకొన్నా విద్యార్థి వర్షిత ఇంటికి వెళ్లి తల్లి తండ్రులను పరామర్శించిన కవిత ప్రభుత్వం వర్షిత కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర నాయకులు ఎల్ రూప్ సింగ్, జిల్లా జాగృతి అధ్యక్షులు గుంజపడుగు హరిప్రసాద్, జాగృతి నాయకులు పాల్గొన్నారు.

# ఐఏఎస్ బ్రాండ్... అశ్రద్ధ మెండు..!

**గోడలు దాటని ఇందిరమ్మ ఇండ్లు**

**కుప్పలు తెప్పలు గా రెవెన్యూ సమస్యలు.!**

**మున్సిపాలిటీలపై పర్యవేక్షణ కరువు ..!**

**పారిశుద్ధ్యం కొరవడిన పంచాయతీలు..!**





**జగిత్యాల ప్రతినిధి అక్టోబర్ 31 (నినాదం):** ప్రభుత్వ పథకాలలో అలసత్వం వహిస్తున్న ఐఏఎస్ ల పై సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసింది. జగిత్యాల నియోజక వర్గానికి మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల పురోగతి నత్త నడకని తలపిస్తుంది. 2024 ఏప్రిల్‌లో జగిత్యాల జిల్లాకు 11 వేల 33 ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయి. 7597 ఇండ్లకు ముగ్గులు పోశారు. 18 నెలల కాలంలో . కేవలం నాలుగు ఇండ్లు మాత్రమే పూర్తి చేశారు. ప్రభుత్వ పథకాలపై కలెక్టర్లకు ఎంత శ్రద్ధ ఉందో అర్థం చేసుకోవచ్చు. జగిత్యాల రూరల్ నర్సింగాపూర్ లోని సర్వేనెంబర్ 437 మొత్తం 378 ఎకరాలు ప్రభుత్వ భూమి ఉండగా అందులో పంపకంపోవును 318 ఎకరాల భూమిని కొంతమంది అక్రమార్కులు అక్రమంగా పట్టా చేసుకోగా సంవత్సరం క్రితం ప్రభుత్వం ఆ పట్టాలు రద్దు చేసింది. జిల్లాలో 318 ఎకరాల ప్రభుత్వ భూమి రెవెన్యూ రికార్డుల్లో మిగులు భూమిగా ఉంది. అధికారులు ఇప్పటివరకు హద్దులు నిర్ణయించకపోవడం అశ్రద్ధనా..? తీరిక లేకానా.? వారం రోజులుగా జగిత్యాల జిల్లా కేంద్రంలో 100 కోట్ల ప్రభుత్వ భూమిని కబ్జా చేశారంటూ ఆధారాలతో సహా మాజీ మంత్రి జీవన్ రెడ్డి విలేకరుల సమావేశంలో వెల్లడించిన జిల్లా ఉన్నతాధికారులు స్పందించకపోవడం ఏంటని ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. జిల్లా కలెక్టర్లకు విస్తృతమైన అధికారాలు ఉంటాయి. మాజీ మంత్రి ఖరీదైన ప్రభుత్వ స్థలంపై ఆధారాలు కలెక్టర్ కు అప్పగించిన ఇప్పటివరకు విచారణకు ఆదేశించలేని పరిస్థితి. మున్సిపల్ అధికారులు కూడా పెట్రోల్ పంపు యజమానిని తన వద్ద ఉన్న పత్రాలు సమర్పించాలని కోరకపోవడం గమనార్హం. మున్సిపల్ అధికారులు జగిత్యాల పట్టణంలోని జంబిగద్య ప్రాంతంలో గోడ రోడ్డు మీద నిర్మించార ని అట్టహాసంగా యంత్రాలు పెట్టి పూల దోశారు. 100 కోట్ల ప్రభుత్వ భూమి కబ్జాలో ఉందని మాజీ మంత్రి చెప్తే ఎందుకు పట్టించుకోవడంలేదని విమర్శలు వస్తున్నాయి. జిల్లాలో అనేక సమస్యలు కలెక్టర్లు పరిష్కారం చూపే అవకాశం ఉన్న అశ్రద్ధ చేస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. జిల్లాలో ఉన్న ఐదు మున్సిపాలిటీలలో తనిఖీలు చేయకపోవడం పరిపాటయింది. దీంతో మునిసిపాలిటీలోని పనికిరాని పాత వాహనాలను ఇనుప సామాన్లకు అమ్ముకుంటున్న పట్టించుకునే దిక్కు దివానం లేదు. గ్రామపంచాయతీలో స్పెషల్ ఆఫీసర్ల పరిపాలన అస్తవ్యస్తంగా ఉంది. మానిటరింగ్ కరువైంది. రోజు గ్రామంలో తిరగాల్సిన చెత్త ట్రాక్టర్ చుట్టూ సమస్యలు చుట్టుముటాయి. ఎండ తగలకుండా, కాళ్లు కందిపోకుండా ఏ సీ. టు ఏసీ. పరిపాలన సామాన్య ప్రజలకు రైతులకు మేలు చేయడం లేదు. కలెక్టర్లు అంటే పేదలకు ఒక భరోసా.. అణగారిన వర్గాలకు అండదండ... ప్రభుత్వ విద్యాలయాల్లో చదువుతున్న విద్యార్థులకు పెద్దన్న .. విశేషమైన పాత్రలు పోషించాల్సిన ఐఏఎస్ లు అశ్రద్ధ వహిస్తే మూల్యం చెల్లించాల్సింది నిరుపేదలే..!

# ప్రజల్లో జాతీయ ఐక్యత పట్ల చైతన్యం పెరుగుతుంది



**కరీంనగర్, అక్టోబర్ 31(నినాదం):** ముఖ్య అతిధులుగా కేంద్ర ప్రభుత్వము ప్రధానం చేసే కేంద్ర సాహిత్య అవార్డు గ్రహీత రాష్ట్ర ప్రభుత్వం అందించే కాళోజి అవార్డు గ్రహీత నలిమెల భాస్కర్ , దాశరథి అవార్డు గ్రహీత అన్నవరం దేవేందర్ గారు పాల్గొన్నారు. భారత దేశ ఉక్కు మనిషి, స్వతంత్ర భారత తొలి హోం మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకునీ, 'రాష్ట్రీయ ఏక్తా దివస్' జాతీయ ఐక్యతా దినోత్సవం సందర్భంగా కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో నిర్వహించిన 5 కిలోమీటర్ల 'రన్ ఫర్ యూనిటీ' కార్యక్రమం విజయవంతమైంది. జాతీయ ఐక్యతను పెంపొందించే లక్ష్యంతో నిర్వహించిన ఈ పరుగులో విద్యార్థులు, యువత, క్రీడాకారులు, పోలీస్ అధికారులు, సిబ్బంది అత్యంత ఉత్సాహంగా పాల్గొని జాతీయ సమైక్యత పట్ల తమ నిబద్ధతను చాటుకున్నారు. ఈ సందర్భంగా సీపీ గౌష్ ఆలం మాట్లాడుతూ , భారతదేశాన్ని సంఘటితం చేయడంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ కీలక పాత్ర పోషించారని సీపీ కొనియాడారు. "యూనిటీ ఇన్ డైవర్సిటీ" భిన్నత్వంలో ఏకత్వం మన దేశ గొప్పతనమని, ఇది మన సంస్కృతికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. దేశ ఐక్యత, సమగ్రత కోసం పటేల్ చేసిన కృషి చరిత్రలో చిరస్మరణీయమని, ఆయన ఆదర్శాలు నేటి తరానికి మార్గదర్శకమని తెలిపారు. 'రన్ ఫర్ యూనిటీ' వంటి కార్యక్రమాల ద్వారా ప్రజల్లో జాతీయ ఐక్యత పట్ల చైతన్యం పెరుగుతుందని సీపీ పేర్కొన్నారు. మాతృదేశ సేవలో ప్రతి ఒక్కరూ తమ వంతు పాత్ర పోషించి, యావత్ భారతావనిలోని ప్రజలందరూ ఒకే కుటుంబ సభ్యులుగా భావించినప్పుడే స్వాతంత్ర్య సమరయోధులకు నిజమైన నివాళి అర్పించినట్టు అవుతుందన్నారు.

## జక్కని సంజయ్ హల్దీకి
# హాజరైన కల్వకుంట్ల కవిత



**జమ్మికుంట, అక్టోబర్ 31 (నినాదం):** బీసీ ఆజాది ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, ఉద్యమ నేత జక్కని సంజయ్ కుమార్ వివాహ వేడుకలు ఆయన స్వగ్రామం మొలంగూర్ గ్రామంలో మొదలైనవి, ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి అధినేత, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత హాజరై సంజయ్ కు బట్టలు పెట్టి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు రూపు సింగ్, మాజీ హైదరాబాద్ కార్పొరేటర్ హరి, జిల్లా అధ్యక్షులుగుంహపడుగు హరి ప్రసాద్ తదితరులు హాజరైనారు.

# చంద్రశేఖర్ కుటుంబానికి వాటర్ ప్లాంట్ యూనియన్ ఆర్థిక చేయూత



**జమ్మికుంట, అక్టోబర్ 31 (నినాదం):** ఇటీవల మరణించిన సాహితీ వాటర్ ప్లాంట్ చంద్రశేఖర్ కుటుంబానికి జమ్మికుంట టౌన్ వాటర్ ప్లాంట్ యూనియన్ సభ్యులు అండగా నిలిచారు. యూనియన్ సభ్యులు చంద్రశేఖర్ కుటుంబ సభ్యులను పరామర్శించి, తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా, మానవతా దృక్పథంతో యూనియన్ తరపున ? 11,500/- (పదకొండు వేల ఐదు వందల రూపాయలు) ఆర్థిక సహాయాన్ని వారికి అందజేశారు. ఈ పరామర్శ కార్యక్రమంలో యూనియన్ సభ్యులు నరేష్, సంతోష్, శ్రీను, ప్రసాద్, చందు, సంపత్, సంతోష్, రాజు,రాజేంద్రప్రసాద్, రాజేశ్వర్, శ్రీకాంత్,శ్రీనాథ్,ఐలయ్య తదితరులు పాల్గొన్నారు. కష్టకాలంలో తమ సహోద్యోగి కుటుంబానికి అండగా నిలవడంలో యూనియన్ సభ్యులు తమ ఐకమత్యాన్ని చాటుకున్నారు.

# రన్ ఫర్ యూనిటీ జాతీయ ఐక్యతకు స్ఫూర్తి

**-2 కె రన్‌ను ప్రారంభించిన సీఐ రామకృష్ణ గౌడ్**




**జమ్మికుంట, అక్టోబర్ 31 (నినాదం) :** భారతదేశ ఉక్కుమనిషి స్వతంత్ర భారత తొలి హోంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకొని జాతీయ ఐక్యత దినోత్సవం సందర్భంగా జమ్మికుంట పోలీసుల ఆధ్వర్యంలో 5 కె రన్ కార్యక్రమాన్ని సిఐ రామకృష్ణ గౌడ్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ జాతీయ ఐక్యతను పెంపొందించే లక్ష్యంతో నిర్వహించిన ఈ పరుగులో విద్యార్థులు యువత క్రీడాకారులు పోలీసు అధికారులు సిబ్బంది అత్యంత ఉత్సాహంగా పాల్గొని జాతీయ సమైక్యత పట్ల తమ నిబద్ధతను చాటుకున్నారని పేర్కొన్నారు. భారతదేశాన్ని సంఘటితం చేయడంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ కీలక పాత్ర పోషించారని సీఐ కొనియాడారు. భిన్నత్వంలో ఏకత్వం మన దేశ గొప్పతనం అని అది మన సంస్కృతికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. దేశ ఐక్యత కోసం పటేల్ చేసిన కృషి చరిత్రలో చిరస్మరణీయమని ఆయన ఆదర్శాలు నేటి తరానికి మార్గదర్శకమని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా ప్రజల్లో ఐక్యత చైతన్య పెరుగుతుందని సీఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట పట్టణ ఎస్ఐలు సతీష్ నాగరాజు తో పాటు పోలీస్ సిబ్బంది యువకులు పాతకాల ప్రవీణ్ ఆకిన పెల్లి ప్రవీణ్ పలువురు క్రీడాకారులు యువకులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# శ్రీ వర్షిత మృతిపై ప్రత్యేక సిట్ ఏర్పాటు చేయాలి

**కల్వకుంట్ల కవిత డిమాండ్**



**జమ్మికుంట, అక్టోబర్ 31 (నినాదం):** రాష్ట్ర బీసీ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ నియోజకవర్గ మైన భీమదేవరపల్లి మండలం, వంగర పివి రంగారావు గురుకుల పాఠశాలలో విద్యార్థిని శ్రీ వర్షిత ఆత్మహత్యకు పాల్పడిన విషయం తెలిసిందే. కాగా శ్రీ వర్షిత మృతిపై ప్రత్యేక సిట్ ఏర్పాటు చేసి నిష్పక్ష పాతంగా విచారణ జరిపించాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఆమె హుజురాబాద్ మండలం రాంపూర్ గ్రామంలో శ్రీ వర్షిత కుటుంబాన్ని పరామర్శించి, తల్లి దండ్రులను ఓదార్చారు. అనం తరం ఆమె విలేకరులతో మాట్లాడు తూ.. సంచలన వ్యాఖ్యలు చేశారు. గత సంవత్సరం న్నర కాలంలో రాష్ట్రంలోని గురుకుల పాఠశాలల్లో 110 మంది పిల్లలు వివిధ కారణా లతో మరణించారు. పిల్లల తల్లిదం డ్రుల ఉసురు ప్రభుత్వానికి తగులుతుందని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. శ్రీ వర్షిత టాలెం టెడ్, ధైర్యం ఉన్న విద్యార్థిని అని అలాంటి అమ్మాయి ఆత్మహత్య చేసుకోవడంపై సమాజానికి ఎన్నో అనుమానాలు ఉన్నాయని వాటిని ప్రభుత్వం నివృత్తి చేయాల్సిన బా ధ్యత ఉందని ఆమె స్పష్టం చేశారు. ఆత్మహత్యకు గంట ముందు తల్లి దండ్రులతో మాట్లాడిన శ్రీ వర్షిత మృతిపై ఉన్న అనుమానాలను ప్ర భుత్వం తక్షణమే తొలగించాలని కోరారు. గత సంవత్సరంన్నర కాలంలో రాష్ట్రంలోని గురుకుల పాఠశాలల్లో 110 మంది పిల్లలు వివిధ కారణాలతో మరణించారు. పిల్లల తల్లిదండ్రుల ఉసురు ప్రభుత్వానికి తగులు తుందని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. శ్రీ వర్షిత టాలెంటెడ్, ధైర్యం ఉన్న విద్యార్థిని అని అలాంటి అమ్మాయి ఆత్మహత్య చేసుకోవడంపై సమాజానికి ఎన్నో అనుమానాలు ఉన్నాయని వాటిని ప్రభుత్వం నివృత్తి చేయాల్సిన బాధ్యత ఉందని ఆమె స్పష్టం చేశారు. ఆత్మహత్యకు గంట ముందు తల్లి దండ్రులతో మాట్లాడిన శ్రీ వర్షిత మృతిపై ఉన్న అనుమానాలను ప్రభుత్వం తక్షణమే తొలగించాలని కోరారు. వారం రోజులు గడుస్తున్నా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తోంది. ఇప్పటికైనా మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందించి, నిష్పక్షపాతంగా విచారణ చేసి, దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలి అని కవిత అన్నారు. శ్రీ వర్షిత కుటుంబానికి న్యాయం జరిగేంత వరకు తెలంగాణ జాగృతి అండగా ఉంటుందని ఆమె హామీ ఇచ్చారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండా లంటే ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని లేదంటే ఊరుకునేది లేదని కల్వకుంట్ల కవిత హెచ్చరిం చారు. ఇప్పటికైనా శ్రీ వర్షిత మృతిపై ప్రత్యేక సిట్ ఏర్పాటు చేసి తక్షణమే విచారణ చేయాలన్నారు.

**దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలి :**

వారం రోజులు గడుస్తున్నా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తోంది. ఇప్పటికైనా మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందించి, నిష్పక్షపాతంగా విచారణ చేసి, దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలి అని కవిత అన్నారు. శ్రీ వర్షిత కుటుంబానికి న్యాయం జరిగేంత వరకు తెలంగాణ జాగృతి అండగా ఉంటుందని ఆమె హామీ ఇచ్చారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని లేదంటే ఊరుకునేది లేదని కల్వకుంట్ల కవిత హెచ్చరించారు. ఇప్పటికైనా శ్రీ వర్షిత మృతిపై ప్రత్యేక సిట్ ఏర్పాటు చేసి తక్షణమే విచారణ చేయాలన్నారు.

# తీరుతున్న పేదల సొంతింటి కల

**-ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశ కార్యక్రమానికి హాజరైన ప్రణవ్**

**- లబ్దిదారుల కళ్ళల్లో వెల్లివిరుస్తున్న ఆనందం.**



జమ్మికుంట, అక్టోబర్ 31 (నినాదం): కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ హయాంలో పేదింటి వారి సొంతింటి కళ నెరవేరుతుందని,ఇందిరమ్మ ఇళ్ల నూతన గృహ ప్రవేశ కార్యక్రమానికి హాజరవ్వడం ఆనందంగా ఉందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. శుక్రవారం రోజున జమ్మికుంట పట్టణ పరిధిలోని 11వ వార్డు మోత్కులగూడెంలో ఎడ్ల సునీత-సంపత్ నూతన గృహ ప్రవేశ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పదేళ్లలో ఒక్క ఇల్లు ఇవ్వని తె(భారాస) పార్టీ ఇళ్ల విషయంలో మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందని,వారు చేయలేని పనిని తాము అధికారంలోకి వచ్చిన కొన్నాళ్లలోనే నియోజకవర్గానికి 3500 ఇళ్ల చొప్పున ప్రభుత్వం కేటాయించిందని,దాంట్లో భాగంగా జమ్మికుంట పట్టణ పరిధిలోని మిగతావి కూడా బేస్మెంట్,స్లాబ్ లెవల్ వరకు పూర్తి అయ్యాయని వాటి గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొంటామని తెలిపారు..ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీల హామీ మేరకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్,ఉచిత బస్ సౌకర్యం,సన్న బియ్యం,రేషన్ కార్డులు ప్రజలకు అందజేశామనీ ఇవి ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని అన్నారు.రానున్న రోజుల్లో ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ప్రతి ఇంటికి కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట పట్టణ,మండల అధ్యక్షులు,జమ్మికుంట మాజీ తాజా కౌన్సిలర్లు,పట్టణ,మండల మహిళా అధ్యక్షురాల్లు, సీనియర్ నాయకులు,బ్లాక్ కాంగ్రెస్,బీసీ,ఎస్సీ,మైనారిటీ, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# బిసి సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడిగా తిరుపతి



**వేములవాడ, అక్టోబర్ 31 (నినాదం) :** వేములవాడ రూరల్ మండల బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా కొండవేని తిరుపతి ఎన్నికయ్యారు. రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు బత్తుల మహేందర్ యాదవ్ శుక్రవారం నియామక పత్రాన్ని అందజేశారు. రాష్ట్ర బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుని ఆదేశాల మేరకు వేములవాడ రూరల్ ఫాజుల్ నగర్ గ్రామానికి చెందిన కొండవేని తిరుపతి తెలంగాణ బిసి సంక్షేమ సంఘం వేములవాడ రూరల్ అధ్యక్షుడిగా నియమించినట్లు మహేందర్ యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ తన నియామకం పట్ల జిల్లా అధ్యక్షులు బత్తుల మహేందర్ యాదవ్, జిల్లా కార్యదర్శి నూనె మల్లేశంలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. బిసిల సంక్షేమానికి అహర్నిశలు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో వేములవాడ నియోజకవర్గం అధ్యక్షులు మొగిలి కరుణాకర్, అర్బన్ మండల అధ్యక్షుడు పార్వతీ మహేష్, బోయినిపల్లి మండల అధ్యక్షులు రాజశేఖర్, నాయకులు నాగుల చందు తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే స్టేషన్ ప్లాట్ ఫారంపై
# గుర్తు తెలియని మహిళ మృతి



**జమ్మికుంట, అక్టోబర్ 31 (నినాదం) :** జమ్మికుంట రైల్వే స్టేషన్ ప్లాట్ఫారం పై సుమారు 50 సంవత్సరాల వయ సు గల ఒక మహిళ మృతి చెందింది. రైల్వే హెడ్ కానిస్టేబుల్ గంగారపు తిరుపతి తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం ప్లాట్ఫారంపై 50 సంవత్సరాల వయసు గల ఒక మహిళ అనారోగ్యంతో చనిపోయి ఉండవచ్చునని ఆమె భర్త ఎలాంటి గుర్తింపు కార్డులు లేవని ఎవరైనా ఆమెకు సంబంధించిన వారు ఉంటే ఆమె శవాన్ని జమ్మికుంట ప్రభుత్వ హాస్పటల్ మార్చురీలో భద్రపరచామని తెలిపారు. ఎవరైనా ఆమెకు సంబంధించిన వారు ఉంటే ఈ కింది నెంబర్లలో సంప్రదించాలని తెలిపారు. ఎవరైనా గుర్తిస్తే సమాచారం ఇవ్వాల్సిన ఫోన్ నెంబర్లు 9949304574, 8712658604 లలో సంప్రదించాలని తెలిపారు.

## పారమితలో
# జాతీయ ఐక్యత దినోత్సవ వేడుకలు



**కరీంనగర్, అక్టోబర్ 31(నినాదం):** స్థానిక నగరంలోని మంకమ్మతోటలోని పారమిత ఉన్నత పాఠశాలలో జాతీయ ఐక్య త దినోత్సవ వేడుకల ను పాఠశాల ప్రధానో పాధ్యాయులు ప్రశాంత్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. సర్దార్ వల్లభభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని పారమిత ఉన్నత పాఠశాలలో జాతీయ ఐక్యత దినోత్సవ వేడుకలు అట్టహాసంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా విద్యార్థిని విధ్యార్థులు సర్దార్ వల్లభభాయ్ యొక్క గొప్పతనాన్ని, దేశానికి చేసిన సేవలను నాటక రూపంలో కళ్ళకు కట్టినవిధంగా వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆద్యంతం ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్ మాట్లాడుతూ, సర్దార్ వల్లభభాయ్ పటేల్ భారత దేశానికి చేసిన చిరస్మరణీయ మైన సేవలను గుర్తు చేసుకుంటూ మనందరం శాంతి, సమైఖ్యత, సోదర భావంతో ఎలాంటి అసూయ, వివక్ష, అసమానతలకు తావు ఇవ్వకుండా దేశ అభివృద్ధి లో కీలక పాత్ర పోషించాలని విధ్యార్థిని విధ్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా పారమిత విద్యాసంస్థల పాఠశాల అధినేత డా. ఇనుగంటి ప్రసాదరావు మిత్రులకు శ్రేయోభిలా షులకు జాతీయ ఐక్యత దినోత్సవ శుభాకాంక్షలు తెలియజే శారు. పారమిత విద్యాసం స్థల డైరెక్టర్లు ప్రసూన, రశ్మిత, అనుకర్ రావు, వినోదరావు, వి.యు.యం.ప్రసాద్, హనుమం తరావు, ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్, బాలాజీ, కవిత ప్రసాద్, సమన్వయకర్తలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నూతన పాలకవర్గంతో బ్యాంక్ అభివృద్ధికి కృషి



**కరీంనగర్, అక్టోబర్ 31(నినాదం):** సహకార రంగంలో కరీంనగర్ జిల్లా కు ఒక చరిత్ర ఉందని సహకార అర్బన్ బ్యాంక్‌ను కూడా ఆ దిశగా నడిపించడానికి ఒక మంచి పాలక వర్గాన్ని ఎన్నుకోవాలని దానికి ప్రభుత్వపరంగా పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. ఆర్ అండ్ బి గెస్ట్ హౌజ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లా డుతూ 92 కోట్ల పైచిలుకు డిపాజిట్లతో దాదాపు 50 కోట్ల లోన్లతో నడుస్తున్న అర్బన్ బ్యాంకుకు గత ఎనిమిది సంవత్సరా లుగా పాలకవర్గం లేకపోవడానికి ఆనాటి బిఆర్ఎస్ ప్రభుత్వమే కారణమని కాంగ్రెస్ ప్రభు త్వం ఏర్పడ్డాక ఎన్నికలు జరిపి బ్యాంక్ అభివృద్ధికి కృషి చేయాలని అడ్డంకులన్నీ తొలగించి ఎన్నికలకు పోవడం జరిగిందని అన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులు పోటీ చేస్తున్నందున ప్యానల్ ప్రకటించలేదని సభ్యులు ప్రతి ఒక్కరు ఓటు హక్కును విని యోగించుకుని మంచి పాలకవర్గాన్ని ఎన్నుకోవాలని కోరారు. రాబోయే రోజుల్లో ఇంకా డిపాజిట్లు పెరిగేవిధంగా ఖాతా దా రుల్లో విశ్వాసం నింపే విధంగా పనిచేసే పాలకవర్గాన్ని ఎన్నుకోవాలని అనుభవ మున్న కాంగ్రెస్ నాయకులు పోటీలో ఉన్నారని గెలిచిన పాలకవర్గానికి ప్రభుత్వం నుండి పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని పేర్కొన్నారు. అర్బన్ బ్యాంక్ ఎంతోమంది ఖాతాదారుల కు సేవలు అందించడమే కాకుండా లోన్ల ద్వారా మధ్యతరగతి కుటుంబాలను ఆదుకునేందుకు ఉపయోగపడుతుందని ఇప్పుడున్న 9 వేల మంది సభ్యులు పది కిలోమీటర్ల పరిధిలో గుర్తింపు కార్డు సమర్పించిన వారేనని వారందరూ ఎక్కువ సంఖ్యలో ఓటు హక్కు వినియోగించుకోవాలని నరేందర్ రెడ్డి కోరారు. చర్ల పద్మ, దండి రవీం దర్, బొబ్బిలి విక్టర్,ఎండి చంద్,షబానా మహమ్మద్, జ్యోతిరెడ్డి, హసీనా, అస్థాపురం రమేష్ పాల్గొన్నారు.

# రిటైర్మెంట్ ఉద్యోగుల బెనిఫిట్స్ వెంటనే ఇవ్వాలి

**డిటిఎఫ్ కరీంనగర్**

**జిల్లా అధ్యక్షుడు ఆవాల నరహరి**




**జమ్మికుంట, అక్టోబర్ 31 (నినాదం):** ఇల్లందకుంట మండలం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల సిరిసేడులో ఎస్.జీ.టీగా పని చేస్తున్న కట్కూరి సమ్మిరెడ్డి ఉద్యోగ విరమణ అభినందన సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు ఆవాల నరహరి మాట్లాడుతూ. ఉద్యోగులకు రావల్సిన జీపీఎఫ్, జీఎల్ఐసి , మెడికల్ రీయింబర్స్మెంట్, ఎర్న్డ్ లీవ్స్‌కు సంబంధించిన అనేక బిల్లులు ఉన్నాయని ఈ పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రిటైర్మెంట్ అయిన ఉద్యోగులకు వయసు రీత్యా అనేక ఆరోగ్య సమస్యలు , కుటుంబ సమస్యలు , ఆర్థిక సమస్యలు ఉంటాయని ఇలాంటి సందర్భంలో ప్రభుత్వం రిటైర్మెంట్ ఉద్యోగులకు రావాల్సిన బెనిఫిట్స్ అన్నీ పెండింగ్ పెడుతోందని ఇది చాలా అమానవీయమని ఇది సరైనది కాదని రిటైర్డ్ అయిన ఉద్యోగులు అనేక ఇబ్బందులు పడుతున్నారనీ కొందరైతే ఆర్థిక బాధలు తట్టుకోలేక మరణించారని ఆ మరణాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని అన్నారు. 317, %+one% ద్వారా ఇతర జిల్లాలకే కేవలం డిస్లోకేటెడ్ అయిన వారికి మాత్రమే తాత్కాలిక డిప్యుటేషన్ అవకాశం ఇస్తున్నారని అలా కాకుండా 317 జీవో ద్వారా విభజన జిల్లాలకు కేటాయించబడిన వారందరికి కూడా డిప్యూటేషన్ అవకాశం కల్పించాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏబూషి శ్రీనివాస్ మండల విద్యాశాఖాధికారి రాములు నాయక్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మాలతి, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జగదీశ్వర్, అమ్మ ఆదర్శ కమిటీ చైర్‌పర్సన్ రజని ఆలేటి రమ , డీటీఎఫ్ నాయకులు సంపత్ , వేణు , వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు ప్రభాకర్ రెడ్డి , మర్రి అవినాష్ , కె.గోపి , డి. సాంబయ్య, పవన్ ప్రసాద్ మండలంలోని ఉపాధ్యాయులు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొని సమ్మిరెడ్డి సేవలు కొనియాడారు. సమ్మిరెడ్డి ఉద్యోగ విరమణ అనంతర జీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాల తనిఖీ



**జగిత్యాల ప్రతినిధి అక్టోబర్ 32 (నినాదం):** కొడిమ్యాల, మల్యాల మండల కేంద్రాలతో పాటు నాచుపెల్లి, పూడూరు గ్రామాల్లోని ప్యాక్స్, ఏఎంసి, ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం అదనపు కలెక్టర్ బి.ఎస్ లత పరిశీలించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలో తూకపు యంత్రాలు తేమయంత్రాలు ప్యాడి క్లీనర్స్ టార్పలెన్లు సరిపోయినన్ని అందుబాటులో ఉన్నాయా అని తనిఖీ చేశారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సదుపాయాలను సమకూర్చాలని సూచించారు. రైతులతో అదనపు కలెక్టర్ మాట్లా డుతూ ప్రభుత్వం పంటకు మద్దతు ధర ఏ గ్రేడ్ రకానికి 2389 బి గ్రేడ్ రకానికి 2369 కల్పి స్తుందని రైతులు తమ పంటను ప్రభుత్వ కొను గోలు కేంద్రాలకే ఇవ్వాలని తెలిపారు. ధాన్యా న్ని శుభ్రపరిచి తగిన తేమ శాతం కలిగిన తర్వాత మాత్రమే తూకానికి ఇవ్వాలన్నారు. వరి కొనుగోలు ప్రక్రియలు రైతులకు ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా టోల్ ఫ్రీ నంబర్ 18004258187 ను సంప్రదించాలని తెలిపారు.

# సర్దార్ వల్లభాయ్ పటేల్ స్ఫూర్తిని కొనసాగించాలి

**కలెక్టర్ ఆదర్శ్ సురభి విజ్ఞప్తి**

**ఐకమత్యంతో దేశాభివృద్ధికి భాగస్వాములు కావాలి**

**ఎస్పీ రావుల గిరిధర్ పిలుపు**





**వనపర్తి ప్రతినిధి, అక్టోబర్ 31 (నినాదం):** స్వతంత్ర భారత దేశంలో 562 సంస్థానాలను విలీనం చేసి అఖండ భారత దేశ నిర్మాణంలో కృషి చేసిన సర్దార్ వల్లభాయ్ పటేల్ స్ఫూర్తిని కొనసాగిస్తూ దేశాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి వెల్లడించారు. యువత కుల మతాలకు అతీతంగా ఐక్యంగా ఉండి దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ పిలుపునిచ్చారు. మాజీ ఉప ప్రధాని, భారత దేశ హోం శాఖ మంత్రి స్వర్గీయ సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి, అమర వీరుల సంస్మరణ వారోత్సవాల ముగింపు సందర్భంగా శుక్రవారం వనపర్తి పట్టణంలోని బాలుర జూనియర్ కళాశాల మైదానం నుండి ఆర్డీఓ కార్యాలయ చౌరస్తా నుంచి పాలిటెక్నిక్ మైదానం వరకు సాగిన సమైక్యత దినోత్సవం 2కిలో మీటర్ల పరుగును జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, జిల్లా ఎస్పీ రావుల గిరిధర్, జిల్లా అటవీ శాఖ అధికారి కె. అరవింద్ ప్రసాద్ రెడ్డి జెండా ఊపి రన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన నాటికి అనేక సంస్థానాలలో రాజులు స్వయం పాలన కొనసాగిస్తున్నారని, అందులో హైదరాబాద్ సంస్థానం సైతం ఒకటని గుర్తు చేశారు. భారత దేశం 4 ట్రిలియన్ డాలర్ల జిడిపి సాధించి అభివృద్ధి పథంలో కొనసాగుతుందని, 2047 నాటికి తెలంగాణ రాష్ట్రం 2 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ సాధించేందుకు కృషి చేస్తుందన్నారు. యువత భిన్నత్వంలో ఏకత్వం సాధించి దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని సూచించారు. యువత ఎక్కడ ఉన్నా ఏ దేశంలో ఉన్న దేశానికి మంచి పేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు. జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ మాట్లాడుతూ భారత దేశానికి హోం శాఖ మంత్రి గా పని చేసిన సర్దార్ వల్లభాయ్ పటేల్ 562 సంస్థానాలను భారత దేశంలో విలీనం చేసి ఐక్యత సాధించారని గుర్తు చేశారు. ప్రజలు ఎవరికి వారు ప్రత్యేకం కాదని, దేశాభివృద్ధికి ప్రతి ఒక్కరు కలిసికట్టుగా ఐక్యతతో ఉండి విజయం సాధించాలని, ఐక్యత లేకుండా విజయాన్ని సాధించలేమని చెప్పారు. ఆస్ట్రేలియా తో భారత మహిళా క్రికెట్ జట్టు సాధించిన చిరస్మరణీయమైన విజయాన్ని ఉదహరించారు. ఐక్యత వల్ల మాత్రమే విజయం సాధ్యమవుతుందని తెలిపారు. ప్రజలు సామాజిక బాధ్యతలు గుర్తెరగాలని, పారిశుధ్యం, పచ్చదనం విషయంలో తమ వంతు బాధ్యత వహించాలని సూచించారు. అనంతరం 2కె రన్ విజయవంతంగా పూర్తి చేసిన ప్రతి ఒక్కరికి కలెక్టర్, ఎస్పీ అభినందనలు తెలిపారు. అడిషనల్ ఎస్పీ ఎ.ఆర్.వీరారెడ్డి, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య, డీఎస్పీ వెంకటేశ్వర రావు, వనపర్తి మార్కెట్ కమిటి చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, యువజన క్రీడల అధికారి సుధీర్ రెడ్డి, జిల్లా అధికారులు, పోలీస్ అధికారులు, స్వచ్ఛంద సంస్థల సభ్యులు, క్రీడాకారులు, విద్యార్థులు, యువత రన్ లో పాల్గొన్నారు.

## ఆసుపత్రులు స్కానింగ్ సెంటర్లు యాక్టుకు లోబడి ఉండాలి

**కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశం**



**వనపర్తి ప్రతినిధి, అక్టోబర్ 31 (నినాదం):** ప్రైవేట్ ఆసుపత్రులు, పరీక్ష కేంద్రాలు, స్కానింగ్ సెంటర్లు క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ -2010కు లోబడి ఉండాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శుక్రవారం ఐడిఓసి కాన్ఫరెన్స్ హాల్లో ప్రయివేట్ హాస్పిటల్ రిజిస్ట్రేషన్ జిల్లా స్థాయి కమిటీని ఏర్పాటు చేశారు. 2 ఆసుపత్రులు, 4 క్లినిక్ లు, 2 డయాగ్నొస్టిక్ సెంటర్ లు దరఖాస్తు చేసుకోగా కలెక్టర్ ఆధ్వర్యంలో కమిటీ పరిశీలన చేసింది. రెన్యూవల్ కోసం దరఖాస్తు చేసుకున్న సృష్టి హాస్పిటల్ వనపర్తి, మహాలక్ష్మి పాలీ క్లినిక్ వనపర్తి లకు ఆమోదం తెలిపింది. కొత్తగా ఏర్పాటు కోసం దరఖాస్తు చేసుకున్న రాజు పాలీ క్లినిక్, రమేష్ పాలీ క్లినిక్ లకు కమిటీ ఆమోదం తెలిపింది. శ్రీవాసవి ఆయుర్వేద క్లినిక్, శ్రీనివాస డయాగ్నోస్టిక్, ఓంకార్ డయాగ్నోస్టిక్, పల్స్ ఆసుపత్రికి సంబంధించి బయో మెడికల్ వేస్టేజ్ ధృవీకరణ పత్రం గడువు సమీపిస్తున్న నేపథ్యంలో పెండింగ్ లో పెట్టింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆసుపత్రులు నిబంధనలకు తూచ తప్పకుండ పాటించాలని, సకాలంలో రెన్యువల్ కు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. ఆసుపత్రులు, క్లినిక్ లలో రేట్ ఛార్ట్స్ తప్పక ఏర్పాటు చేయాలని ఆదేశించారు. జిల్లా వైద్య ఆరోగ్య అధికారి శ్రీనివాసులు, డిఎస్పీ ఉమా మహేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యాన్ని మిల్లులకు పంపించాలి

**కలెక్టర్ ఇలా త్రిపాఠి**



**నల్లగొండ ప్రతినిధి అక్టోబర్ 31 (నినాదం):** వర్షాలు తగ్గినందున కొనుగోలు కేంద్రాలలో ఉన్న ధాన్యాన్ని ఆరబెట్టుకుని వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు పంపించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు .శుక్రవారం ఆమె నల్గొండ జిల్లా, అనుముల (హలియా) మండలం, రామడుగు లో ఐకెపి ద్వారా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రంలో ఉన్న ధాన్యం కుప్పలను పరిశీలించిన అనంతరం రైతులతో మాట్లాడారు. ప్రస్తుతం వర్షం తగ్గినందున ధాన్యాన్ని ఆరబెట్టుకోవాలని, 17% తేమ వచ్చిన వెంటనే కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. రెండు, మూడు రోజుల తర్వాత తిరిగి వర్షాలు వచ్చే అవకాశం ఉన్నందున త్వరితగతిన ధాన్యాన్ని ఆరబెట్టి కొనుగోలు ప్రక్రియను పూర్తి చేయాల్సిన అవసరం ఉందని ఆమె తెలిపారు. కలెక్టర్ వెంట మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ ,డిఆర్డిఓ శేఖర్ రెడ్డి ఉన్నారు.

## సమైక్య భారత నిర్మాత సర్దార్ వల్లభాయ్ పటేల్



**సూర్యాపేట ప్రతినిధి అక్టోబర్ 31 ( నినాదం) :** సమైక్య భారత నిర్మాత సర్దార్ వల్లభాయ్ పటేల్ అని శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కెప్టెన్ డా. వెంకటేశులు అన్నారు. శుక్రవారం సర్దార్ పటేల్ 150వ జయంతి వేడుకలను పురస్కరించుకుని జాతీయ ఐక్యత దినోత్సవం లో భాగంగా కళాశాల విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధునిక ప్రజాస్వామ్య భారతదేశానికి పునాదులు వేయడానికి అవిశ్రాంత కృషి చేశారని కొనియాడారు. దేశ సమైక్యత కోసం దృఢంగా నిలబడిన ఆయన గొప్పతనాన్ని దేశ ప్రజలు మర్చిపోలేరని తెలిపారు. అనంతరం వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు .ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎన్ఎస్ఆర్ శాస్త్రి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్లు, అధ్యాపకులు ,ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## భారతదేశపు ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్

**భూపాలపల్లిలో రన్ ఫర్ యూనిటీ**

**కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరె**




**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో అక్టోబర్ 31, (నినాదం):** సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతిని పురస్కరించుకొని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ గ్రౌండ్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు రన్ ఫర్ యూనిటీ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ దేశ ఐక్యత, సమగ్రత కోసం సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన కృషి చరిత్రలో చిరస్మరణీయమైనదని అన్నారు. ఆయన ఆలోచనలు స్ఫూర్తి నేటి యువతకు మార్గదర్శకమని, రన్ ఫర్ యూనిటీ వంటి కార్యక్రమాల ద్వారా జాతి ఐక్యత పట్ల ప్రజల్లో చైతన్యం పెరుగుతుందని సూచించారు. భారతదేశ ప్రజలందరూ ఒకే కుటుంబ సభ్యులుగా భావించి జాతి ఐక్యతకు పునరాంకితం అవడం ద్వారానే స్వాతంత్ర సమరయోధులకు నిజమైన నివాళి అర్పించినట్టు అవుతుందని వివరించారు.

**భారతదేశపు ఉక్కుమనిషి**

సర్దార్ వల్లభాయ్ పటేల్ భారత దేశపు ఉక్కుమనిషి అని జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతిని జాతీయ ఐక్యత దినోత్సవం గా జరుపుకోవడం మనందరికీ గౌరవమని ఆయన దార్శికతతో, సంకల్పంతో సుమారు 565 సంస్థానాలను భారతదేశంలో విలీనం చేసి దేశ ఐక్యతకు పునాదిగా నిలిచారని తెలిపారు. యువతరం ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని దేశాభివృద్ధిలో పాలుపంచుకోవాలని సమైక్యత భావాన్ని పెంపొందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ నరేష్ కుమార్, డీఎస్పీ సంపత్ రావు, సీఐ లు, ఆర్ఐలు, పోలీసు సిబ్బంది, విద్యార్థులు, యువతి యువకులు పాల్గొన్నారు.

## రైతులను ఆదుకునేందుకు జిల్లా యంత్రాంగం చర్యలు చేపడుతుంది

**భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మ**



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో అక్టోబర్ 31, (నినాదం):** తుఫాన్ కారణంగా తడిసిన ధాన్యం కొనుగోలు దెబ్బతిన్న పంటలకు పరిహారం అందించేందుకు జిల్లా యంత్రాంగం అన్ని చర్యలు చేపడుతున్నట్లు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శుక్రవారం టేకుమట్ల మండలం కుందనపల్లిలో తుఫాన్ ప్రభావం వల్ల దెబ్బతిన్న పంట పొలాలు తడిసిన ధాన్యాన్ని ఆయన ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రైతులతో ముఖాముఖి మాట్లాడుతూ తడిసిన, మొలకెత్తిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రైతులు అధైర్యపడవద్దని స్పష్టం చేశారు. తడిసిన ధాన్యం పారా బాయిల్డ్ మిల్లులకు తరలిస్తామని అన్నారు. దెబ్బతిన్న పంటలపై వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి వాస్తవ నివేదిక సమీకరించాలని ఆదేశించారు. ఆ నివేదికలను పరిహారం చెల్లింపుకై రాష్ట్ర ప్రభుత్వానికి పంపిస్తామని వివరించారు. కుందనపల్లిలో రైతుల సౌకర్యార్థం ఐకెపి ద్వారా శాశ్వత ధాన్యం కొలిగాను కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని, తుఫాన్ వల్ల వాగులు వంకలు పొంగిపొర్లుతున్న నేపథ్యంలో కుందన పల్లి వాగును దాటే ప్రయత్నం చేయవద్దని సూచించారు. ప్రజల భద్రతకు సంబంధించి అధికారులు అప్రమత్తంగా ఉండాలని అత్యవసర పరిస్థితుల్లో వెంటనే సహాయక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ విజయలక్ష్మి, ఎంపీడీవో అనిత, వ్యవసాయ అధికారి కళ్యాణి పలువురు పాల్గొన్నారు.

## పంట నష్టపోయిన రైతులకు పరిహారం ఇవ్వాలి

**రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా**



**మిర్యాలగూడ అక్టోబర్ 31( నినాదం):** అకాల వర్షంతో పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి లసిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యం లో శుక్రవారం నల్గొండ జిల్లా మిర్యాలగూడ సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట రైతులు ధర్నా నిర్వహించారు. నేలకొరిగిన గింజలు రాలిపోయిన వరి పేరతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ వ్యాప్తంగా తుఫాను కారణంగా లక్షలాది ఎకరాలు పంట నష్టం వాటిలిందని నల్గొండ జిల్లాలో సుమారు లక్ష ఎకరాలకు పైగా పంటలు నీటిపాలు అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల కోసం అంతా కాదని ఇలాంటి పరిస్థితుల్లో రైతులకు భరోసా ఇవ్వాల్సిన ప్రభుత్వాలు పట్టించుకోకుండా జూబ్లీహిల్స్ ఎన్నికలపై దృష్టి పెట్టడం సరైనది కాదన్నారు. ప్రకృతి వైపరీత్యాల పంటలు నష్టపోతే పంటల బీమా పథకం కింద రైతులకు ఆదుకోవాల్సి ఉంటుందని కానీ ప్రభుత్వాలు పంటల బీమా పథకాన్ని అమలు చేయడం లేదని ఆరోపిచారు దాని ఫలితంగా ప్రకృతి వల్ల పంటల దెబ్బతింటే రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారని చెప్పారు. తక్షణమే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పంట నష్టపోయిన వివరాలను సేకరించి రైతులకు ఎకరానికి 30 వేలు చొప్పున నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. పంటల బీమా పథకాన్ని అమలు చేసి ఆపదలో రైతులను ఆదుకోవాలని అన్నారు. ఐకెపీ కేంద్రాలలో తడిసిపోయిన ధాన్యాన్ని ప్రభుత్వమే మద్దతు ఇచ్చి కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. తక్షణమే ప్రభుత్వాలు రైతులకు అండగా నిలవాలని ఆ విధంగా ప్రకటన చేయాలని కోరారు. లేనిపక్షంలో రైతులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయంలోని డి ఏ ఓ శ్రీనివాస్ శర్మకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శి రాగిరెడ్డి మంగారెడ్డి, కల్లు గీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చౌగాని సీతారాములు, బావాండ్ల పాండు, జిల్లా నాయకులు వినోద్ నాయక్, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు పోలేబోయిన వరలక్ష్మి, నాయకులు పాల్వాయి రాంరెడ్డి, గోవింద్ రెడ్డి, గాయం వీరా రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కోన్ రెడ్డి వెంకట్ రెడ్డి, దయానంద్, అరుణ, కోటి రెడ్డి, చౌగాని వెంకన్న, కృష్ణయ్య, రామకృష్ణ, సూర్యం,లతీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి కార్యకర్త కుటుంబానికి ఆర్థికసాయం



**కోదాడ(నినాదం):** అనంతగిరి మండలం వెంకట్రామపురం గ్రామానికి చెందిన బిజెపి కార్యకర్త సూదుల రామస్వామి అకాల మరణం చెందారు. రామస్వామి పార్టీకి చేసిన సేవలను గుర్తించి ఆ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ మల్లెబోయిన అంజి యాదవ్ వారి కుటుంబానికి 5000 రూపాయల ఆర్థిక సహాయం అందించారు. అంజి యాదవ్ సోదరుడు వెంకటేష్ బాబు చేతుల మీదగా శుక్రవారం వారి కుటుంబ సభ్యులకు నగదును అందజేశారు. రామస్వామి మృతి బాధాకరమని, వారి కుటుంబానికి అన్ని విధాలుగా అంజి యాదవ్ అండగా ఉంటారని వెంకటేష్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు చింతకుంట్ల సతీష్, జిల్లా నాయకులు వంగవీటి శ్రీనివాసరావు, కట్టుకోజు నాగేంద్ర చారి, నాయకులు లింగారెడ్డి, పోతునూరు లింగయ్య, కంటూ వీరబాబు, బిజీగా రాంబాబు, సూదుల కరుణాకర్, కొరివి వీరబాబు ఉన్నారు.

## దేశ ఐక్యతకు ప్రతీక సర్దార్ వల్లభాయ్ పటేల్

**కోదాడలో ఘనంగా రన్ ఫర్ యూనిట్ కార్యక్రమం**




**కోదాడ (నినాదం):** జాతీయ సమైక్యతకు పాటుపడిన మహోన్నత వ్యక్తి ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ అని సూర్యా పేట అడిషనల్ ఎస్పీ రవీందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం కోదాడ పట్టణ పోలీసుల ఆధ్వర్యం లో నిర్వహించిన రన్ ఫర్ యూనిటీ ర్యాలీ నీ ఆయన ప్రారంభించి మాట్లాడారు. యువత లో జాతీయ భావాలు, దేశ భక్తి నీ పెంపొందించేందుకు జిల్లా పోలీసు శాఖ ఈ కార్యక్రమం చేపట్టిందన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశ ఐక్యతకు బలమైన స్ఫూర్తినిచ్చారన్నారు. ఆయన ఆలోచనలతోనే దేశ సమగ్రత సాధ్యమైందన్నారు. పటేల్ ఇచ్చిన స్ఫూర్తితో యువత ముందుకు సాగాలన్నారు. యువత పెడదోవ పట్టకుండా ఉన్నత లక్ష్యాలను సాధించి పటేల్ ఆశయాలను సాధించాలన్నారు. కాగా యువకులు, విద్యార్థులు భారీగా ర్యాలీ లో పాల్గొన్నారు. ఏక్ భారత్ శ్రేష్ట్ భారత్ అనే నినాదాలతో పట్టణం మారు మోగింది. విద్యార్థులు "జై హింద్", "వందే మాతరం" నినాదాలతో పటేల్ స్ఫూర్తిని ప్రతిధ్వనింపజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సూర్యనారాయణ, పట్టణ సీఐ శివశంకర్, ఎంఈఓ సలీం షరీఫ్, మున్సిపల్ కమిషనర్ రమాదేవి, ఎస్సైలు హనుమాన్ నాయక్, పులి వెంకటేశ్వర్లు, ట్రాఫిక్ ఎస్ఐ అంజిరెడ్డి, సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## తుఫాన్ ప్రభావంతో రైతులకు తీవ్రమైన నష్టాలు

**పంట నష్టపరిహారం తక్షణం అందించాలి**

**బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బానోత్ సారంగపాణి**



**నల్లబెల్లి అక్టోబర్ 31(నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలో మొంతా తుఫాన్ ఉధృతికి పరిధిలోని అనేక గ్రామాల్లో విస్తృతంగా పంటలు నష్టపోయాయి. ముఖ్యంగా మక్కజొన్న, పత్తి, వరి పంటలు పూర్తిగా ధ్వంసమై, రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయారు. ఈ నేపథ్యంలో రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బానోత్ సారంగపాణి తీవ్రంగా విమర్శించారు. శుక్రవారం ఆయనతో పాటు సీనియర్ నాయకుడు చెట్టుపెల్లి మురళీధర్, ఇతర బీఆర్ఎస్ నాయకులు మండలంలోని పలు గ్రామాల్లో పంట నష్టాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా రైతుల ఆవేదనను విన్న నష్టాన్ని ప్రత్యక్షంగా గమనించారు. బానోత్ సారంగపాణి మాట్లాడుతూ,మొంతా తుఫాన్ కారణంగా పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. రైతులు ఇంతటి నష్టాన్ని భరించే స్థితిలో లేరు. ప్రభుత్వం తక్షణమే స్పందించి ప్రతి రైతుకు నష్టపరిహారం అందించాలి. పంటల అంచనా ప్రక్రియను వేగవంతం చేసి, విత్తనాలు, ఎరువులు తదితర సాయం కూడా అందించాలి డిమాండ్ చేశారు. అలాగే, గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం కాలంలో మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి చొరవతో తుఫాన్ బాధిత రైతులకు పంట నష్టపరిహారం తక్షణమే అందించబడిందని గుర్తుచేశారు. ఇప్పటి ప్రభుత్వం మాత్రం కాలయాపన చేస్తూ రైతులను కష్టాల్లో నెట్టేస్తోంది అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు, మాజీ ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## అంటరానితనం నిర్మూలించడం అందరి బాధ్యత

**డిప్యూటీ కలెక్టర్ నవీన్**




**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో అక్టోబర్ 31, (నినాదం):** అంటరానితనాన్ని నిర్మూలించడం అందరి బాధ్యత అని జయశంకర్ భూపాలపల్లి డిప్యూటీ కలెక్టర్ (శిక్షణ) నవీన్ అన్నారు. భూపాలపల్లి తహసిల్దార్ ఆదేశాల మేరకు పౌరహక్కుల దినోత్సవం పురస్కరించుకొని మండలంలోని జంగేడు పరిధిలోని బేడ్డలోని పల్లి గ్రామంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల వివక్ష చూపడాన్ని నిర్మూలించడం అందరి బాధ్యత అని, అంటరానితనం సామాజిక రుగ్మతులను పారద్రోలడానికి సమసమాజ స్థాపనకై ప్రతి పౌరుడు కృషి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఆర్ ఐ రామస్వామి, జిపిఓ లు బండి శ్రీనివాస్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## సమైక్యతను చాటేందుకే 2రన్

**డీఎస్పీ రాజశేఖర్ రాజు**



**మిర్యాలగూడ, అక్టోబర్ 31,(నినాదం):** ప్రజల్లో ఐకమత్యాన్ని చాటేందుకు ఏక్తా దివస్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మిర్యాలగూడ డిఎస్పి కె రాజశేఖర్ రాజు అన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా శుక్రవారం పోలీస్ సబ్ డివిజన్ పరిధిలో పలుచోట్ల 2కె రన్ నిర్వహించారు. మిర్యాలగూడ పట్టణంలో పోలీసుల ఆధ్వర్యంలో చేపట్టిన2కె రన్ ను డిఎస్పీ జెండా ఊపి ప్రారంభించారు. రూరల్ పోలీసుల ఆధ్వర్యంలో అవంతిపురం లో, వాడపల్లి పోలీసుల ఆధ్వర్యంలో దామరచర్ల మండల కేంద్రంలో 2కె రన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు యువత, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని ఐక్యతను చాటారు. ఈ కార్యక్రమంలో సిఐలు పి ఎన్ డి ప్రసాద్, సోమ నరసయ్య, నాగభూషణరావు, ఎస్సైలు రాంబాబు, లక్ష్మయ్య, సైదిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, సిబ్బంది ఉన్నారు.

## గాలికుంటు వ్యాధి టీకా పశువులకు రక్షణ

**జిల్లా పశు వైద్య సంరక్షణ అధికారి కుమారస్వామి**



**మహదేవపూర్ అక్టోబర్ 31, (నినాదం):** గాలికుంటు వ్యాధి టీగ పశువులకు ఎంతో రక్షణను కల్పిస్తుందని జిల్లా పశు వైద్య మరియు జంతు సంరక్షణ అధికారి డాక్టర్ కుమార్ స్వామి అన్నారు. శుక్రవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలో నిర్వహిస్తున్న గాలు కొంటి వ్యాధి టీకా కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాలికొంటూ టీకా పశువులను వైరల్ వ్యాధుల నుండి రక్షించడంలో రైతులకు ఆర్థిక నష్టాలను నివారించడంలో ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. రైతుల ఆదాయాన్ని పెంచడంలో అత్యంత ముఖ్యమైనదిగా ఈ టీకా పనిచేస్తుందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఎఫ్ఎండి రహిత పశుసంవర్ధక వ్యవస్థను ఏర్పాటు చేయడం రైతులకు అవగాహన పెంచడం ద్వారా గ్రామీణ పాల ఉత్పత్తి రంగాన్ని బలోపేత చేయడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ చల్లా తిరుపతిరెడ్డి, మహాదేవపూర్ వెటర్నరీ డాక్టర్ రాజబాబు, తో పాటు గోపాల మిత్రలు, వెటర్నరీ సిబ్బంది పాల్గొన్నారు.

## పంటలను పరిశీలించిన బిజెపి నాయకులు



**మహా ముత్తారం అక్టోబర్ 31, (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మా ముత్తారం మండలంలోమోథ తుఫాన్ వల్ల నష్టపోయిన పంట పొలాలను బిజెపి నాయకులు పరిశీలించారు. మండలంలోని స్తంభంపల్లి పిపి, మహా ముత్తారం, మీనాజీపేట గ్రామాలలో మోథ తుఫాన్ వల్ల నష్టపైన వరి, పత్తి చే లను పరిశీలించి బాధిత రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా బిజెపి పార్టీ మంథని మండల అధ్యక్షుడు మేడిపల్లి పూర్ణచందర్ మాట్లాడుతూ రైతులకు జరిగిన నష్టానికి పూర్తిస్థాయిలో అంచనా వేసి రైతులకు నష్టపరిహారం అందించి వారిని ఆదుకోవాలని కాంగ్రెస్ పార్టీని కోరుతున్నామని ఆయన అన్నారు. రైతులను విస్మరిస్తే బిజెపి కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శులు డాక్టర్ రఫీ, మానేటి శేఖర్, ఉపాధ్యక్షులు పసుల శివ, లింగం మల్ల సదువలి, యువ మోర్చా అధ్యక్షుడు నవీన్, నితిన్, కిషోర్, వంశీ, ఉదయ్ తో పాటు పలువురు బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## దేశ ఐక్యత స్ఫూర్తికి ప్రతీక వల్లబాయ్‌పటేల్

### మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్

### సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు



**సుల్తానాబాద్, అక్టోబర్ 31 (నినాదం):** దేశ ఐక్యత స్ఫూర్తికి ప్రతీకగా ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్నిలిచాడనిసుల్తానాబాద్ మున్సిపల్ కమిషనర్ తిప్ప రాజు రమేష్ కొనియాడారు. దేశ ఐక్యత సమగ్రత కోసం ప్రతి ఒక్కరు కృషి చే యాలని ఆయన పిలుపునిచ్చారు. శుక్రవారం సుల్తానాబాద్ మండల కేంద్రంలోని మున్సిపల్ కార్యా లయంలో ఉక్కుమనిషి సర్దార్ వల్లబాయ్ పటేల్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పటేల్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కమిషనర్ మాట్లా డుతూ, సర్దార్ వల్లభాయ్ పటేల్ మొదటి దేశ ప్ర ధాని, హోంమంత్రి గా భారతదేశానికి సేవలందించారని అన్నారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన అన్నారు. ఈ కా ర్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రతినిధి వలస నీలయ్యతో పాటుమాజీ కౌన్సిలర్ దున్నపోతుల రాజయ్య, మేనేజర్ అలీముద్దీన్, ఏఈ రాజకుమార్, బత్తిని కృష్ణ గౌడ్, ముత్యం వినోద్ గౌడ్, చంద్రయ్య సిబ్బం ది తదితరులు పాల్గొన్నారు.

## నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

### తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి

### నష్టపోయిన రైతుకు ఎకరానికి 40 వేలు చెల్లించాలి

### బీజేపీ జిల్లా అధ్యక్షుడు కర్ర సంజీవరెడ్డి



**సుల్తానాబాద్, అక్టోబర్ 31(నినాదం):** మొంథాతుఫాను కారణంగా పంట నష్టపోయిన రైతులను యుద్ధప్రతిపాదకన ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని పెద్ద పల్లి జిల్లా బిజెపి అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం సుల్తానా బాద్ బిజెపి మండల అధ్యక్షు డు కందుల శ్రీనివాస్ ఆధ్వ ర్యంలో సుల్తా నాబాద్ మండలం రేగడి మద్దికుంట గ్రామంలో ఐకేపీ సెంటర్ ను జి ల్లా అధ్యక్షుడు కర్రే సంజీవరెడ్డి, తో పాటు బిజెపి శ్రేణులు మీసఅర్జున్ రావు, గొట్టిముక్కుల సురేష్ రెడ్డి, నల్ల మనోహర్ రెడ్డిసందర్శించారు. అనంత రం వారు మాట్లాడుతూ అకాల వర్షానికి చేతికి అందిన పంట దెబ్బతిన్నదని అన్నారు. రైతులకు ఎకరానికి 40 వేల చొప్పున ప్రభుత్వం పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే వర్షంతో తడిచిన వరి ధాన్యాన్ని నాణ్యతా ప్రమాణాల పే రుతో కటింగ్ లేకుండా కొనుగోలు చేయాలన్నారు. పెద్దపల్లి నియోజకవర్గంలో అన్ని కొనుగోలు కేం ద్రాలను త్వరగా ప్రారంభించి ధాన్యం కొనుగోలు చేయాలని,ఓదెల,శ్రీరాంపూర్,పెద్దపల్లి మండలాల పరిధిలో పంట పొలాలను సందర్శించి నష్టపోయి న రైతుల వివరాలు సేకరించి నష్టపరిహారం ఇచ్చే వరకు రైతుల పక్షాన తాము పోరాటం కొనసాగిస్తా మని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జి ల్లా ఉపాధ్యక్షులు సౌదరి మహేందర్ యాదవ్, అ మరగాని ప్రదీప్ కుమార్, నాయకులు ఎర్రంశెట్టి మునిందర్, చాతరాజు రమేష్, పెర్క రమేష్, మా రం రమేష్, రామకృష్ణ,మల్కా భాగ్యలక్ష్మి, భూస రపు సంపత్, ఎర్రం సంతోష్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, శశి వర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి ఆర్చరీ పోటీలకు కేరళ మోడల్ విద్యార్థి

### అభినందించిన కరస్పాండెంట్ సిజ్జు ఎస్ నాయర్



**సుల్తానాబాద్, అక్టోబర్ 31 (నినాదం) :** రాష్ట్రస్థాయి ఆర్చరీ పోటీలకు కేరళ మోడల్ స్కూల్ విద్యార్థి ఎంపికైనట్లు కరస్పాండెంట్ సిజ్జు ఎస్ నాయర్ తెలిపారు. ఇటీవల సెంటినరీ కాలనీలో జిల్లా స్థాయి ఆర్చరీ పోటీల్లో పాల్గొని అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి పదవ తరగతి విద్యార్థి బొంగూరి అభిషేక్ ఎంపికై నవంబర్ నాలు గో తేదీ వరకు మహబూబాద్‌లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొననున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థిని కరస్పాండెంట్‌తో పాటు వైస్ ప్రిన్సిపాల్ స్మిత ఎస్ నాయర్ ఉపాధ్యాయులు కి రణ్ అభినందించారు.

# ఆకాంక్షిత బ్లాక్‌లో మౌలిక వసతుల కల్పనకు చర్యలు

### అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 31(నినాదం):** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా తిర్యాణి మండలంలో ఆకాంక్షిత బ్లాక్ లో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో ఆకాంక్షిత బ్లాక్ తిర్యాణి మండలంలో చేపట్టవలసిన మౌలిక వసతుల పనులపై విద్య, వైద్య-ఆరోగ్య, శిశు సంక్షేమ, వ్యవసాయ, గ్రామీణాభి వృద్ధి శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఆకాంక్షిత బ్లాక్ తిర్యాణి మండలం లో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అంగన్వాడి భవన నిర్మాణ పనులు త్వరగా పూర్తిచేసి వినియోగంలోకి తీసుకురావాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఆర్. ఓ. ప్లాంట్ ఏర్పాటు చేసి ఆసుపత్రికి వచ్చే ప్రజలకు శుద్ధమైన త్రాగునీటిని అందించాలన్నారు. రోగులతో వచ్చే సహాయకులకు వెయిటింగ్ గదులను నిర్మించాలని, రోగులకు వైద్య సేవలు అందించేందుకు అవసరమైన పరికరాలను సమకూర్చాలని తెలిపారు. విద్యార్థుల కొరకు పాఠశాలలలో కంప్యూటర్లు ఏర్పాటు చేయాలని, ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలలో ఉండే విద్యార్థులకు మౌలిక వసతుల కల్పన కొరకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని తెలిపారు. రైతులకు వ్యవసాయ సాగు కొరకు నీటి వసతుల కల్పన కొరకు ప్రణాళికలు సిద్ధం చేయాలని, స్వయం సహాయక సంఘాలు సమావేశం అయ్యేందుకు భవన నిర్మాణాల అంచనాలు రూపొందించాలని తెలిపారు. ఆకాంక్షిత కార్యక్రమంలో భాగంగా తిర్యాణి మండలాన్ని అన్ని రంగాలలో ముందుకు తీసుకువెళ్లేందుకు అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి ఆడెపు భాస్కర్, తిర్యాణి మండల అభివృద్ధి అధికారి మల్లేష్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ ఐక్యతా దినోత్సవ వేడుకలు



**మంథని టౌన్ అక్టోబర్ 31 (నినాదం):** స్వాతంత్ర సమరయోధుడు భారతదేశ తొలి ఉప ప్రధాని సర్దార్ వల్లభాయి పటేల్ జన్మదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం మంథని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కళాశాలలో ఇన్చార్జి ప్రిన్సిపాల్ పరిషయ్య అధ్యక్షతన జాతీయ ఐక్యతా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్చార్జి ప్రిన్సిపల్ పరిషయ్య మాట్లాడుతూ స్వాతంత్రానంతరం భారత దేశ ఐక్యతకు సంస్థానాలను విలీనం చేయడంలో వల్లభాయ్ పటేల్ కృషి మరువలేనిదని కొనియాడారు. చరిత్ర అధ్యాపకులు సతీష్ మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్, హైదరాబాద్, జునాగడ్ తో పాటుగా వందల సంఖ్యలో ఉన్న చిన్న పెద్ద సంస్థానాలను అనేక చర్యలతో, దృఢ సంకల్పంతో , చాకచక్యంగావల్లభాయ్ పటేల్ భారత దేశంలో విలీనం చేసి దేశ ఐక్యతకు కృషి చేసిన వల్లభాయ్ పటేల్ భారత దేశ ఉక్కుమనిషిగా ప్రసిద్ధి పొందారని ప్రశంసించారు. ఐక్యూఏసీ కోఆర్డినేటర్ కృష్ణ, అధ్యా పకులు అమర్నాథ్, ముకుందం, ఫర్జానా, మానస, దుర్గం కృష్ణ, శేఖర్, శ్రీధర్ , కళాశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో ఇందిరా గాంధీ వర్ధంతి



**ధర్మారం అక్టోబర్ 31 ( నినాదం):** మాజీ ప్రధాని భారతరత్న క్రీ . శే ఇందిరా గాంధీ వర్ధంతి నేడు కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో జరిగింది ఈ దేశాన్ని 16 సంవత్సరాలు నిర్విరామంగా ఏలిన మహోన్నతమైన మహనీయులు .గరీబి హటావో అని పేదలకు ఎన్నో సంక్షేమ పథకాలు పెట్టి తన జీవితాంతం పేదల అభివృద్ధి కి శక్తి వంచన లేకుండా సేవ చేసిన మహా మనస్సు ఉన్న ప్రధాని. ఈ దేశానికి ఎన్నో ప్రాజెక్టులు ఈ దేశం లోని లక్ష గ్రామాలలో పేదలకు గృహాలు ఉన్నాయి అంటే అది ఇందిరమ్మ తల్లి దయ వల్లనే ఇప్పటికీ ఎస్సీ ఎస్టీ లు ఇందిరమ్మ మా అమ్మ అని సంబోధించే వ్యక్తి ఈ దేశం లో ఇందిరా గాంధీ తప్ప మరెవరు లేరు ఇప్పటివరకు, ఎన్నో విశ్వ విద్యాలయాలు, పరిశ్రమలు, రైల్వే లు, ఎయిర్పోర్ట్స్, సీలింగ్ యాక్ట్ పెట్టి పేదలకు భూములు ఇచ్చి పేదల అభివృద్ధి దేశ అభివృద్ధి కి 24 గంటలు పని చేసిన గొప్ప మానవతావాది ,గొప్ప మానవత్వం గొప్ప సేవాభావం, గొప్ప మనస్సు ఉన్న మహానేత ప్రధాని ఇందిరా గాంధీఅని వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో. బొల్లి స్వామి ప్రదేశ్ కాంగ్రెస్ జిల్లా సేవా దల్ అధ్యక్షులు, గాగిరెడ్డి తిరుపతి రెడ్డి మండల శాఖ అధ్యక్షులు, కొత్త నర్సింహులు జిల్లా నాయకులు, ఇరుగురాల మహేష్ చొప్పదండి మల్లేశం, దేవి లావణ్య సోగల తిరుపతి యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఎదుల్ల అంజయ్య, చొప్పదండి సతీష్ , సంగెం రాజు కుమార్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## జాతీయ ఐక్యతకు నిదర్శనం 2కే రన్



**నిర్మల్ ప్రతినిధి, అక్టోబర్ 31 ( నినాదం) :** సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని దేశవ్యాప్తంగా జరుపుకునే "ఏక్తా దివస్" (నేషనల్ యూనిటీ డే) సందర్భంగా, నిర్మల్ జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో 2కే రన్ ను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా 2కే రన్ ను జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, జెండా ఊపి ప్రారంభించారు. ఈ 2కే రన్ నిర్మల్ రూరల్ పోలీస్ స్టేషన్ నుండి ప్రారంభమై జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం వరకు కొనసాగింది. అనంతరం జిల్లా ఎస్పీ మాట్లాడుతూదేశ సమైక్యత, ఐక్యత, సోదరభావం పట్ల ప్రతి భారతీయుడు కట్టుబడి ఉండాలని, సర్దార్ వల్లభాయ్ పటేల్ సేవలు, త్యాగాలు మన అందరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. ఆయన కృషి వల్లనే భారతదేశం ఒక ఏకైక దేశంగా ఆవిర్భవించిందని, ఆయన చూపిన మార్గంలో నడిస్తేనే నిజమైన జాతీయ ఐక్యత సాధ్యమవుతుందని సూచించారు. ఏక్తా దివస్ కార్యక్రమం ద్వారా ప్రజల్లో జాతీయ ఐక్యత, సామరస్యం, పరస్పర గౌరవభావం పెంపొందించడం నిర్మల్ జిల్లా పోలీస్ ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డా.జి. జానకి షర్మిలతో పాటు నిర్మల్ ఏఎస్పీ రాజేష్ మీన, ఎస్పీ, ఇన్స్పెక్టర్లు , ఆర్ ఐలు,ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, కానిస్టేబుళ్లు, మహిళా సిబ్బంది, పెద్ద ఎత్తున యువత పాల్గొన్నారు.

## సోయా కొనుగోళ్లకు అనుమతి పత్రాల జారీ



**నిర్మల్ ప్రతినిధి, (భైంసా )అక్టోబర్ 31. (నినాదం) :** రాష్ట్ర ప్రభుత్వం సోయా కొనుగో ళ్లకు సంబంధించిన అనుమతి పత్రలను శని వారం నుండి రైతులకు అందజేస్తారని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ తెలియజేశారు. పీఏసీ ఎస్ కేంద్రాలకు వెళ్లి రైతులు నిజ ధ్రువీకరణ పత్రాలు తీసుకోవాలన్నారు. రైతులు పట్టాపాస్ పుస్తకం తో పాటు రైతు బంధు బ్యాంక్ అకౌంట్, ఆధార్ కార్డు సరైన పత్రాలు పరిశీలించి కొను గోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బం దులు కలుగ కుండా అధికారులు అన్ని సౌకర్యాలు కల్పిస్తార న్నారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో తమ పంటను అమ్మి రైతులు మద్దతు ధర పొందాలని సూచించారు. సాయంత్రం వరకు అన్ని కేంద్రాల్లో గన్ని బ్యాగులను అందజేస్తామన్నారు.

## రన్ ఫర్ యూనిటీ కార్యక్రమంలో పాల్గొన్న బీజేఎల్పి నేత

### ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి



**నిర్మల్ ప్రతినిధి, అక్టోబర్ 31.(నినాదం):** ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ గారి 150 వ జయంతి సందర్భంగా హైదరాబాద్ లోని బషీర్ బాగ్ నుండి పబ్లిక్ గార్డెన్ రోడ్ వరకు నిర్వహించిన రన్ ఫర్ యూనిటీ (ఏక్తా ర్యాలీ) లో రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావ్ , కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు లక్ష్మణ్ రాష్ట్ర జాతీయ నాయకులతో బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశ ఐక్యత కొరకు చేసిన విశేష కృషిని గుర్తుచేసుకున్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీజేపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పటేల్ ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయుడు

### -ఎస్సై శ్రావణ్‌కుమార్



**సుల్తానాబాద్, అక్టోబర్ 31(నినాదం):** సర్దార్ వల్లభాయ్ పటేల్ ప్రతి ఒక్కరికి ఆదర్శప్రా యుడు అని, కులమత బేధాలు లేకుండా ప్రజలం దరూ జాతీయసమైక్యత కోసం కృషి చేయాలని సుల్తానాబాద్ ఎస్సై శ్రావణ్ కుమార్పిలుపునిచ్చా రు. శుక్రవారం సుల్తానాబాద్ మండల కేంద్రంలో ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జ యంతి ని పురస్కరించుకొని పోలీస్ శాఖ ఆధ్వ ర్యంలో 'రన్ ఫర్ యూనిటీ' కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో పోలీసులు, యువ త, వాకర్స్అసోసియేషన్ సభ్యులు ఉత్సాహం గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ, ఐక్యత స్ఫూర్తితో సమాజంలో శాంతి నెలకొల్పేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ప్రజలంద రూ జాతీయ సమైక్యత లో భాగస్వామ్యం కావా లని పిలుపునిచ్చారు.

# బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా పటేల్ జయంతి



**మంథని టౌన్ అక్టోబర్ 31 (నినాదం) :** మంథని పట్టణంలో బిజెపి పార్టీ కార్యాలయంలో మంథని పట్టణ అధ్యక్షుడు సబ్బని సంతోష్ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు శుక్రవారం స్వతంత్ర భారతదేశానికి మొదటి ఉప ప్రధాని, హోం శాఖ మంత్రి ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పటేల్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొండపాక సత్య ప్రకాష్ మాట్లాడుతూ దేశ సమైక్యత కోసం పాటుపడిన ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ అని అన్నారు. స్వాతంత్రం సిద్ధించిన మొదట్లో ఈ దేశం అనేక చిన్న రాజ్యాలుగా ఉండి అస్థిరత్వంతో అనైక్యతతో ఉండేవని ఇది దేశానికి ఎప్పటికైనా కీడు చేయగలదని పరాయి దేశస్థుల వల్ల మళ్ళీ ఈ దేశ ప్రజలకు బానిసత్వం కలగకూడదని భావించి 560 కి పైచిలుకు స్వతంత్ర రాజ్యాలను ఒప్పించి ఒక స్థిరమైన దేశాన్ని ఏర్పాటు చేశారని తెలిపారు. అంతే కాకుండా దేశ ప్రజలలో ఐకమత్యాన్ని పెంపొందించడానికి అనేక కార్యక్రమాలను దేశవ్యాప్తంగా నిర్వహించారన్నారు. ఐక్యత అనేది కేవలం నినాదాల ద్వారా రాదు త్యాగం సంకల్పం దృఢమైన విశ్వాసం ద్వారా సిద్ధిస్తుందని పటేల్ మనకు ఆచరణలో చూపించారన్నారు. ఆయన వారసత్వం కేవలం చరిత్ర కాదు మనం ప్రేమించే దేశం కోసం మనం నిర్మించుకోబోయే భవిష్యత్తుకు పునాది అని త్రివర్ణ పతాకం ఎగురుతున్నంతకాలం సర్దార్ పటేల్ ఆదర్శ జీవితం మనలో కొనసాగుతూనే ఉంటుందని అది ప్రతి భారతీయుడి హృదయంలో మనకు కనిపిస్తూనే ఉంటుందని ఆయన అన్నారు. ఆయన లేకపోతే హైదరాబాదులో భాగమైన మనం ఏ పాకిస్తాన్ ప్రాంతంలోనూ కనబడి ఉండేవాళ్ళమని ఆయన చూపిన ధైర్యం రాజకీయ చాణక్యం స్థిరమైన సంకల్పం వల్లనే దక్కన్ ప్రాంతానికి గుండెకాయ అయినా ఈ హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్ లో అవిభాజ్యం భాగంగా నిలిచిందని ఆయన అన్నారు. ఆపరేషన్ పోలోను నిర్వహించి హైదరాబాద్ సంస్థానాన్ని పాలిస్తూ ఇక్కడి ప్రజలను అనేక రకాలుగా చిత్రహింసలకు గురి చేస్తూ నియంత పరిపాలన చేస్తున్న నవాబు మెడలు వంచి భారత దేశంలో హైదరాబాద్ సంస్థానాన్ని విలీనం చేశారన్నారు. ఈ విధంగా ఆయన దేశం కోసం చేసిన సేవలను గుర్తు చేశారు. అసెంబ్లీ కో కన్వీనర్ నాంపల్లి రమేష్, సామల అశోక్ ,రేపాక శంకర్ ,షరీఫ్ ఉద్దీన్ , నార్మల్ కృష్ణ , వోడ్నాల శ్రీనివాస్, పార్వతి విష్ణు పాల్గొన్నారు.

### 3న గోదావరి మహా హారతిని

## విజయవంతం చేయండి



**మంథని టౌన్ అక్టోబర్ 31 (నినాదం):** మంథని క్షేత్రంలోని గోదావరి నది తీరాన ఈనెల 3 న సోమవారం సాయంత్రం 5 గంటలకు లోకకళ్యాణార్థం నిర్వహించే గోదావరి మహా హారతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మంథని గోదావరి హారతి ఉత్సవ సమితి రాష్ట్ర కార్యదర్శి క్యాతం వెంకటరమణ , ఉత్సవ కమిటీ సభ్యులు కోరారు. గోదావరి మహా హారతి కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాన్ని శుక్రవారం గోదావరి హారతి ఉత్సవ సమితి రాష్ట్ర కార్యదర్శి క్యాతం వెంకటరమణ, ఉత్సవ కమిటీ సభ్యులు పట్టణంలోని శ్రీ లక్ష్మీనారాయణ స్వామి దేవాలయ ప్రాంగణంలో ఆవిష్కరించారు. గోదావరి హారతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలోనిర్వహించనున్న ఈ కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వారు తెలిపారు. మంథని పరిసర ప్రాంతాల ప్రజలు భక్తులు , హిందూ బంధువులు అధిక సంఖ్యలో పాల్గొని గోదావరి మాత ఆశీస్సులు పొందాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కొత్త శ్రీనివాస్ గుప్తా, రావుల సతీష్ బత్తుల సత్యనారాయణ, మేడగొని రాజమౌళి గౌడ్, బోట్ల ఆంజనేయులు, గర్రెపల్లి వెంకటేశ్వర్లు, నామని నగేష్, బోయిని నారాయణ, నాంపల్లి రమేష్, మురళి, నారమల్ల కృష్ణ, వంగల తిరుమలేష్ , ఇసంపెల్లి కొమురయ్య,గుడ్ల గురువేష్, కొమరవెల్లి హరీష్ కుమ్మరి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణం కూల్చివేత



**మంథని అక్టోబర్ 31( నినాదం):** మంథని పట్టణంలో అక్రమ నిర్మాణాన్ని అధికారులు కూల్చివేసిన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. మంథని తాసి ల్దార్ ఆదేశాల మేరకు మున్సిపల్ అధికారులు పోలీసుల భారీ భద్రతల నడమ మాజీ కౌన్సిలర్ కుర్ర లింగయ్యకు చెందిన నిర్మాణాన్ని కూల్చివేశారు. నిర్మాణం ప్రభుత్వ స్థలంలోని సర్వే నెంబర్ 314 లో నిర్మించడం వల్ల కూల్చి వేసినట్లు అధికారులు తెలిపారు.

**గడువు తేదీ కంటే ముందే కూల్చివేత**

మంథని మున్సిపల్ పరిధిలో ఉన్న ప్రభుత్వం పట్టా ఇచ్చిన స్థలంలో మున్సిపల్ అనుమతి తీసుకొని నిర్మాణం చేసిన కుర్ర సారక్క భర్త కుర్ర లింగయ్య ఇంటి నిర్మాణం వివాదం హైకోర్టులో రిట్ పిటిషన్ నంబర్ 15306/2025 ప్రస్తుతం వరకు పెండింగ్ లో ఉండి, వచ్చే నెల 27 న కేసు ఉండగా ఇందులో మధ్యంతర ఉత్తర్వులు ఉండి నిన్న కేసు లిస్ట్ లో ఉన్న ఖాతరు చేయని జిల్లా అధికారులు ఈ నెల 22 న ఆదేశాలు ఇవ్వడం, దాని ఆధారంగా మంథని తహసీల్దార్ వారం రోజుల తర్వాత భారీ ప్రణాళిక తో మంథని పోలీసులకు, మున్సిపల్ కమిషనర్ కు ఒక లేఖ ఇచ్చి తెల్లవారు జామునే రెండు ప్రోక్లయినర్లు, ఇతర యంత్రాలు, పెద్ద ఎత్తున పోలీసులు పెట్టి అడ్డుగా వచ్చిన కుటుంబ సభ్యులను పోలీస్ స్టేషన్ లో అక్రమంగా నిర్బంధం చేసి, రెండు అంతస్తుల భవనం మొత్తాన్ని నేల మట్టం చేయడం జరిగిందని మంథని పట్టణానికి చెందిన హైకోర్టు న్యాయవాది ఇనుముల సత్యనారాయణ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

# నష్ట పోయిన ప్రతీ రైతును ప్రభుత్వం ఆదుకోవాలి

### తడిచిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి

### మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



**మంథని అక్టోబర్ 31( నినాదం):** నష్టపోయిన ప్రతి రైతు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ ధ్వజమెత్తారు. శుక్రవారం మంథని పట్టణంలో స్వర్గీయ గిట్ల జనార్దన్ రెడ్డి స్మారక వ్యవసాయ మార్కెట్ కమిటి లో దాదాపు 15 రోజుల క్రితం రైతులు ధాన్యాన్ని విక్రయం తీసుకు వచ్చినప్పటికి కొనుగోళ్ల ప్రక్రియ ప్రారంభం చేయకపోవడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోవాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. స్థానిక ఏఎంసీ మార్కెట్ యార్డులో తడిచిన వరి ధాన్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో ప్రత్యేకంగా మాట్లాడి జరిగిన నష్టాన్ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజల కష్టాలపై కనీస అవగాహన లేని వ్యక్తులకు ఓటు ద్వారా మనం అధికారం కట్టబెడితే ఇలాంటి నష్టాలనే చూడాల్సిన పరిస్థితులుంటాయి. మంథని నియోజకవర్గ ప్రజల ఓట్ల ద్వారా అధికారాన్ని చేజిక్కించుకున్న ఎమ్మెల్యే మంత్రిగా అధికారాన్ని అనుభవిస్తూ తను, తన కుటుంబ సభ్యుల లాభం కోసమే పని చేస్తున్నాడే తప్ప ఏనాడు ఈ ప్రాంత ప్రజల కష్టాలపై ఆలోచన చేసిన పాపాన పోలేదని, ప్రజల సమస్యలను గాలికి వదిలేసిన ఎమ్మెల్యే ఎవరైనా ఉన్నారంటే అది కేవలం మంథని ఎమ్మెల్యేకు మాత్రమే వర్తిస్తుందన్నారు. ఇందుకు నిలువెత్తు నిదర్శనం మంథని ఏఎంసీ మార్కెట్ యార్డేనన్నారు. రైతులు ఇక్కడ వరి ధాన్యం పోసి 15 రోజులు గడుస్తున్నా కొనుగోలు కేంద్రం ప్రారంభించలేదన్నారు. కనీసం రైతులకు వరి ధాన్యం తడవకుండా ఉండేలా టార్పాలిన్లు కూడ అందించక పోవడం బాధకరమన్నారు. కొంత మంది రైతులకు చిరిగి పోయి, చిల్లులున్న టార్పాలిన్లు అందించారని ఇది వరకు సమంజసమని ప్రశ్నించారు. ఇప్పటికైనా పాలకవర్గం సభ్యులు, అధికారులు స్పందించి వెంటనే వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని, తడిచిన ధాన్యాన్ని పూర్తిగా కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలన్నారు. లేని పక్షంలో తాము తీవ్ర ఆందోళన కార్యక్రమాలను చేసేందుకు కూడ వెనుకాడబోమని స్పష్టం చేశారు.

## శివాలయంలో కార్తీకమాస పూజలు

### -ఆలయ చైర్మన్ అల్లంకి సత్యనారాయణ



**సుల్తానాబాద్, అక్టోబర్ 31(నినాదం):** కార్తీక మాసం ను పురస్కరించుకొని శుక్రవారం శ్రీ గణేష్ రాజరాజేశ్వరి భక్త బృందం మహిళలు స్వా మి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిం దని ఆలయ చైర్మన్ అల్లంకి సత్యనారాయణ అ న్నారు. అనంతరం గోవు పూజ, శ్రీ కన్యకా పరమే శ్వరి అమ్మ వారికి వోడి బియ్యం సమర్పణ, ధాత్రి నారాయణ పూజ,తులసి, మారేడు మొక్కల పం పిణీ, కార్తీక జ్యోతులు వెలిగించి,మహిళలు పర స్పరం పసుపు కుంకుమలు అందించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ అల్లంకి సత్యనారాయణ- భాగ్యలక్ష్మి, అర్చకులు వల్లకొం డ మహేష్, రజిత, వల్లకొండకొండ రమేష్, శైలజ, అల్లంకి అరుణ్, మనీషా, డైరెక్టర్లు శివలీల, వనిత, సుమతి, రమాదేవి, మంజుల, భక్త బృందం పారు పల్లి గుణపతి, సామల హరికృష్ణ తదితరులు పా ల్గొన్నారు.

### తొలి మహిళా ప్రధానమంత్రి

## ఇందిరాగాంధీ 41 వర్ధంతి



**నిర్మల్ ప్రతినిధి, అక్టోబర్ 31 (నినాదం):** భారతదేశ తొలి మహిళా ప్రధాన మంత్రి, అజేయ నాయకురాలు ఇందిరా గాంధీ 41వ వర్ధంతి నిర్మల్ జిల్లా కేంద్రం లోని డీసీసీ క్యాంపు కార్యాలయంలో డీసిసి కూచాడి శ్రీహరి రావు ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీహరి రావు మాట్లాడుతూ "ఇందిరా గాంధీ భారత రాజకీయ చరిత్రలో ఒక అజరామరమైన నాయకురాలు. దేశం కోసం త్యాగం చేసిన ధైర్యవంతురాలు. దేశ సార్వభౌమత్వం కాపాడటంలో, పేదల అభ్యున్నతికి అమలు చేసిన గరీబీ హటావో పథకాలతో భారతీయ ప్రజల మనసుల్లో శాశ్వత స్థానం సంపాదించారు. ఆమె ఆలోచనలు, నాయకత్వం ఈ తరం యువతకు స్ఫూర్తి కావాలి" అని అన్నారు.

## స్త్రీనిధి రుణాలు సకాలంలో చెల్లించాలి



**సుల్తానాబాద్, అక్టోబర్ 31(నినాదం):** మహిళా సంఘాలు శ్రీనిధి రుణాలను సకాలంలో చెల్లిం చాలని మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్ ఆర్పిలకు ఆదేశించారు. రుణాలు సక్రమంగా చెల్లిస్తే మళ్లీ రుణం తీసుకోవడానికి అవకాశం ఉంటుందని ఆయన చెప్పారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో మెప్మా ఆర్పిలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, మున్సిపల్ పరిధిలోని సమైక్య సంఘ సభ్యులుఈ కేవైసీ అప్డేట్ చేసుకోవాలనిఅన్నారు. శ్రీనిధి,బ్యాంకు లింకేజీ రుణాలు తీసుకున్న తర్వాత దురదృష్టవశాత్తు సంఘసభ్యురాలు చనిపోతే పదిలక్షల భీమ వస్తుందని అన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కేవైసీ అప్డేట్ చేసుకుంటేనే ప్రమాద బీమా వర్తిస్తుందని అన్నారు. ప్రతినెల గ్రూపు లీడర్తో సమావేశం నిర్వహించి,ప్రతి మహిళా సభ్యులకు ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు చేపట్టాలని ఆర్పిలకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో శ్రీనిధి ఆర్ఎం దుర్గాప్రసాద్ ,శ్రీనిధి మేనేజర్ ప్రభాకర్, మెప్మా సి ఓ స్వరూప, మేనేజర్ అలిముద్దీన్, మెప్మా ఇంచా ర్జ్ క్రాంతికుమార్, మెప్మా ఆర్ పి లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసేవే లక్ష్యం

## పాతికేళ్లుగా చక్కటి వైద్య సేవలు

### తల్లి ఆశయ సాధనలో తనయుడు శ్రీకాంత్ రాజు

### సిల్వర్ జూబ్లీ పూర్తి చేసుకున్న లలిత దంత వైద్యశాల




తల్లి కోరిక మేరకు ఆమె ఆశయ సాధనలో ముందుకు సాగుతూ.. ప్రజాసేవలో చక్కటి వైద్యుడిగా డాక్టర్ ఏ శ్రీకాంత్ రాజు పాతికేళ్లు పూర్తి చేసుకున్నారు. జమ్మికుంట పట్టణంలో లలిత దంత వైద్యశాలను 2000 సంవత్సరం, నవంబర్ 1 న ప్రారంభించగా, నేటికి సిల్వర్ జూబ్లీ పూర్తి చేసుకుని.. ప్రజాసేవలో ముందుకు సాగుతుండటం విశేషం. జమ్మికుంట తొలి డాక్టర్ ఎర్రంరాజు నరసింహరాజు మనవడిగా తన తాత వారసత్వాన్ని, తల్లిదండ్రుల దీవెనలతో వైద్యుడిగా చక్కటి పేరును శ్రీకాంత్ రాజు సంపాదించుకున్నారు. ఇన్నేళ్ల పాటు జమ్మికుంట పరిసర ప్రాంత ప్రజలకు దంత వైద్యుడిగా చక్కటి సేవలందించిన శ్రీకాంత్ రాజు.. భవిష్యత్ లో మరింతగా ముందుకు సాగాలని, ప్రజా వైద్యుడిగా చక్కటి పేరు గడించాలని పలువురు ఆకాంక్షించారు.

జమ్మికుంట, అక్టోబర్31 (నినాదం) :



**ప్రజాసేవలో ఉన్నత పేరు సంపాదించడమే లక్ష్యం : శ్రీకాంత్ రాజు**

వైద్య సేవల ద్వారా ఉన్నత పేరు సంపాదించడమే తన లక్ష్యం అని డాక్టర్ శ్రీకాంత్ రాజు చెప్పారు. మెరుగైన వైద్య సేవలను ప్రతీ ఒక్కరికీ తక్కువ ఖర్చులో అందుబాటులోకి తీసుకొచ్చే లక్ష్యంగా తన వంతు గా కృషి చేస్తున్నట్టు తెలిపారు. ప్రజాసేవలో వైద్యుడిగా మరింత ముందుకు సాగేందుకు ప్రయత్నిస్తున్నట్టు వెల్లడించారు.

**నిత్యం అందుబాటులో..**

జమ్మికుంట పట్టణ, మండల, పరిసర ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేం దుకు లలిత దంత వైద్యశాలలో డాక్టర్ శ్రీకాంత్ రాజు నిత్యం అందుబాటులో ఉంటున్నారు. తండ్రి జగ్గంరాజు తల్లి లలిత ఆశీస్సులతో తాను వైద్యరంగంలో రాణిస్తున్నట్టు డాక్టర్ శ్రీకాంత్ రాజు పేర్కొన్నారు. బీడీఎస్, ఎంఎస్ పట్టా అందుకుని వైద్యుడిగా శ్రీకాంత్ రాజు ప్రజాసేవలో నిత్యం ఉంటున్నారు. రోగులకు మెరుగైన వైద్య సేవలం దించడమే ధ్యేయంగా ఆయన ముందుకెళ్తున్నారు.

**చక్కటి దంత వైద్య సేవలు..**

జమ్మికుంట పట్టణంలో లలిత దంత వైద్యశాలలో రూట్ కెనాల్ ట్రీట్‌మెంట్, దంతాల ఎత్తు వంకరలను సరి చేయడం, పండ్లను నీట్ గా క్లీన్ చేయడంతో పాటు కట్టుడు పండ్లు(ఇంప్లాంట్), మరకల తొలగింపు, మచ్చల తొలగింపునకు కాస్మోటిక్ చికిత్సవంటి అన్ని సేవలను అందిస్తున్నారు. సేవే ధ్యేయంగా గ్రామీణ ప్రాంత ప్రజలకు తక్కువ ఖర్చులో చక్కటి కార్పొరేట్ స్థాయి వైద్యం అందిస్తున్నట్టు డాక్టర్ శ్రీకాంత్ రాజు వెల్లడించారు. లలిత దంత వైద్యశాల పాతికేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించి.. ఉచితంగా మందులను పంపిణీ చేయనున్నట్టు వివరించారు.



# కాంగ్రెస్ పార్టీది ప్రజాపాలన కాదు.. ప్రజా విధ్వంస పాలన

**మైనార్టీలను మభ్యపెట్టానికే అజారుద్దీన్ కు మంత్రి పదవి**

**ప్రజల హృదయాలలో నిలిచిన నాయకుడు మాగంటి గోపీనాథ్**

**మాట.. ముచ్చటలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి**



వనపర్తి ప్రతినిధి, అక్టోబర్ 31 (నినాదం) : కాంగ్రెస్ పార్టీది ప్రజా పాలన కాదని.. ప్రజా విధ్వంస పాలన అని, పాలనా పరంగా కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం చెందిందని మాజీ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. శుక్రవారం జూబ్లిహిల్స్ ఉపఎన్నికల ప్రచారంలో భాగంగా రహ్మత్ నగర్ అమర్ టీ పయింట్ లో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట ముచ్చట కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల హృదయాలలో నిలిచిన నాయకుడు మాగంటి గోపీనాథ్ అని ఆయన అన్నారు. జూబ్లిహిల్స్ ఉపఎన్నికలో రోజురోజుకు దిగజారుతున్న కాంగ్రెస్ పార్టీ దుస్థితిని కాపాడుకోవటానికి, మైనారిటీలను మభ్యపెట్టడానికి మాజీ క్రికెటర్ అజారుద్దీన్ కు మంత్రి పదవి ఇచ్చారని తెలిపారు. ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తూ క్యాబినెట్ విస్తరించడం కాంగ్రెస్ పార్టీ అనైతికతకు నిదర్శనం అని అన్నారు. పాలనలో కాంగ్రెస్ పార్టీ విఫలమైందని, పరిశుభ్రత పడకేసింది, బస్తీ దవాఖానలకు సుస్తీ చేసిందని పేర్కొన్నారు. మంచినీటి కొరత ఏర్పడిందని, కరెంట్ కోతలకు దిక్కులేదని, ప్రజలు నానా అవస్థలు పడుతున్నారని దుయ్యబట్టారు. హైడ్రా తీసుకొచ్చి పేదవాళ్ల ఇండ్లను కూల్చి వాళ్ల ఉసురుపోసుకుంటుందని అన్నారు. మాట ముచ్చట కార్యక్రమంలో బాగంగా చాయ్ హోటల్ యాజమాని వాజీద్ తో నిరంజన్ రెడ్డి మాట్లాడారు. వాజీద్ తన ఆవేదన వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని వ్యాపారాలు కూలిపోయాయని, సామాన్యుని జీవితం దుర్భరంగా మారిందని అన్నారు. మాగంటి గోపీనాథ్ అందుబాటులో ఉండి అభివృద్ధి చేశారని, ఖచ్చితంగా మాగంటి సునీత గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. వనపర్తి నియోజకవర్గ నాయకులు మాగంటి సునీత గెలుపు కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని నిరంజన్ రెడ్డి అన్నారు.

# చిన్న కాళేశ్వరం పై నివేదికలు తయారు చేయండి

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో అక్టోబర్ 31, (నినాదం): చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు లో భూములు కోల్పోతున్న, ప్రభావిత గ్రామాల వివరాల నివేదికను వెంటనే సిద్ధం చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులకు ఆదేశించారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలో రెవెన్యూ, ఇరిగేషన్, మెగా కంపెనీ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెనాల్స్ నిర్మాణానికి మొత్తం ఎంతమంది రైతుల భూములు ప్రభావితమవుతున్నాయి, ఎన్ని ఎకరాల భూమి అవసరం అవుతుంది అనే అంశాలపై ఖచ్చితమైన నివేదిక సిద్ధం చేయాలని సూచించారు. గతవారం నిర్వహించిన సమీక్షలో ఇచ్చిన సూచనల మేరకు ఈ వారం నాటికి ఎంజాయ్ మెంట్ సర్వే పురోగతిని అడిగి తెలుసుకున్నారు. సర్వే వివరాలు ప్రభావిత గ్రామాలు సర్వే నెంబర్లు రైతుల వారీగా భూమి వివరాలు పంటల సాగుపై నివేదికల సిద్ధం చేయాలని ,రైతులకు న్యాయపరమైన పరిహారం అందించే ప్రక్రియ పారదర్శకంగా జరగాలని ఎవరికి అన్యాయం జరగకుండా తగు చర్యలు చేపట్టాలని అన్నారు. రైతులతో చర్చలు జరిపి భూసేకరణకు సంబంధించిన సమాచారం స్పష్టంగా వివరించాలని, నియమాలు మరియు పరిహార విధానంపై అవగాహన కల్పించాలని, భూ సేకరణ కారణంగా రెవిన్యూ రికార్డుల్లో వచ్చే మార్పులను ప్రతి మండల స్థాయిలో సమన్వయంతో నమోదు చేయాలని తెలిపారు. కెనాల్ నిర్మాణం ఎటువంటి ఆటంకాలు లేకుండా అత్యంత వేగంగా సాగేందుకు సంబంధిత శాఖలు పరస్పర సమన్వయంతో పని చేయాలని అధికారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఏటీసీ రమేష్, ఇరిగేషన్ ఇంజనీర్లు, మహదేవపూర్, కాటారం, మల్హార్, మహా ముత్తారం మండలాల తహసీల్దారులు మెగా కంపెనీ అధికారులు పాల్గొన్నారు.




# చదువులతో సమాజంలో మంచి గుర్తింపు వస్తుంది

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**



నల్లగొండ ప్రతినిధి అక్టోబర్ 31( నినాదం) : బాగా చదువుకోవడం ద్వారా సమాజంలో ఉన్నత స్థానాలను అధిరోహించవచ్చని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి విద్యార్థినిలకు సూచించారు. శుక్రవారం ఆమె నల్గొండ జిల్లా ,తిరుమలగిరి సాగర్ మండలంలోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాన్ని ఆకస్మికం గా తనిఖీ చేశారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల హాజరు రిజిస్టర్ ను, అదేవిధంగా ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్ ను పరిశీలించారు. ఫేస్ రికగ్నిషన్ ఆప్ (ఎఫ్ ఆర్ ఎస్) ద్వారా ఆన్లైన్లో అటెండెన్స్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులతో మాట్లాడుతూ రెగ్యులర్ గా పాఠశాలకు హాజరవుతూ సబ్జెక్టు విషయాల పట్ల ఎప్పటికప్పుడు అప్డేట్ గా ఉండాలని అన్నారు. పాఠశాల నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, పారిశుద్ధ్యం ,విద్యార్థినిల ఆరోగ్యం, భోజనం, తదితర అంశాల పట్ల ఏలాంటి సమస్యలు రాకుండా చూడాలని ప్రిన్సిపల్ ను ఆదేశించార. జిల్లా కలెక్టర్ 9 వ తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థినిలతో బయో సైన్స్ తోపాటు, వివిధ సబ్జెక్టులు, జనరల్ నాలెడ్జ్ పై ప్రశ్నలు అడిగారు. అంతేకాక పలు అంశాలపై అవగాహన కల్పించారు. బాగా చదువుకోవడం ద్వారా మంచి స్థానంలో ఉండొచ్చని, అంతేకాక విద్యార్థినిలు ఆర్థికంగా వారి కాళ్ళ పై వారు నిలబడవచ్చని, అప్పుడే ఆత్మవిశ్వాసం పెరుగుతుందని అన్నారు. అనారోగ్యానికి గురి కాకుండా మంచి ఆహారం తీసుకోవాలని, పరిశుభ్రత పాటించాలని చెప్పారు. జిల్లా కలెక్టర్ వెంట మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ ,జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి, కేజీబీవీ ప్రిన్సిపల్ కవిత, తదితరులు ఉన్నారు.

NINADAM CINEMA

## కొత్త అనుభూతిని పంచిన బాహుబలి.. ది ఎపిక్




'బాహుబలి' సినిమాల్లో కథ అందరికీ తెలిసిందే. ఈసారి కథ కంటే కూడా మహిష్మతి ప్రపంచాన్ని మరోసారి పెద్ద తెరపై చూడటానికీ, రెండు భాగాలు కలిపి చూసినప్పుడు పాత్రలు పంచే ఆ అనుభూతి ఎలా ఉంటుందో అస్వాదించడానికి వెళతారు ప్రేక్షకులు. అయితే కథ తెలిసినవాళ్లకయినా.. తెలియని వాళ్లకైనా సరే 'బాహుబలి : ది ఎపిక్' ఓ కొత్త సినిమా చూసిన అనుభూతిని పంచుతుంది. అందరినీ మరోసారి మాహిష్మతి ప్రపంచంలో లీనం చేసి, పాత్రలతో కలిసి ప్రయాణం చేయించారు దర్శకుడు రాజమౌళి. అలాగని ఇందులో కొత్త సన్నివేశాలేమీ జోడించలేదు. ఒకట్రెండు డైలాగులు తప్ప అదనంగా ఏమీ ఉండవు. రాజమౌళి తెరపై చూపించిన మాహిష్మతి రాజ్యాన్ని దాని పాలనకు సంబంధించిన రెండు పార్ట్‌లను కలిపి ఒక్కటిగా చూపారు. ఇప్పుడు ఆ రెండు భాగాల్ని కలిపి చూస్తున్నప్పుడు.. ఒకవైపు థ్రిల్ చేసే హీరోయిక్ హై మూమెంట్స్, మరోవైపు కథలోని భావోద్వేగాలు మనసుల్ని కట్టిపడేస్తూ ఎపిక్ అనుభవాన్ని పంచుతుంది. సినిమాని కొత్తగా ఎడిట్ చేసినా.. స్క్రీన్‌ప్లేలో మార్పులేమీ లేవు. తొలి భాగం సినిమాని ప్రథమార్ధంలోనూ, రెండో సినిమాని ద్వితీయార్ధంలోనూ చూపించారు. ప్రథమార్ధంలో పచ్చబొట్టేసినా పాటతోపాటు, శివుడు, అవంతిక పాత్రల మధ్య లవ్ ట్రాక్‌కి కోత పెట్టారు. ఆ ఎపిసోడ్ కథనంతా రాజమౌళి తన వాయిస్ ఓవర్‌తో చెప్పేశారు. ఆ తర్వాత కీలక సన్నివేశాల్ని చూపిస్తూ కథని వేగంగా చెప్పే ప్రయత్నం కనిపిస్తుంది. ప్రథమార్ధంలో యుద్ధం ఎపిసోడ్స్‌నీ కొంచెం కుదించి చూపించారు. దాంతో అవి పదునుగా అనిపిస్తాయి. కట్టప్ప బాహు బలిని ఎందుకు చంపాడో తెలుసుకునేందుకు ఇప్పుడు రెండేళ్లు ఎదురు చూడాల్సిన అవసరం లేదని సూచిస్తూ తొలి భాగాన్ని ముగించారు. 'బాహుబలి: ది కన్‌క్లూజన్' కథతో ద్వితీయార్ధాన్ని భావోద్వేగ భరితంగా చూపించి ప్రేక్షకులను మరోసారి కట్టిపడేశారు. ప్రతి ఎపిసోడ్ హైలెట్‌గా నిలుస్తుంది. రెండు భాగాల్లో తొంభై నిమిషాలకుపైగా సన్నివేశాలను తొలగించినా ఆ ప్రభావం సినిమాపై పెద్దగా కనిపించనివ్వకపోవడం విశేషం. ఒక సినిమాలో అమాంతం సన్నివే శాలు మారినప్పుడు సంగీతం పరంగానూ, విజువల్ కోణంలోనూ సమస్యలొ స్తుంటాయి. ఆ విషయాలపై ప్రత్యేకమైన జాగ్రత్తలు తీసుకుని రీవర్క్ చేసినట్టు అనిపిస్తుంది.

# పెద్ది కొరియోగ్రాఫర్‌గా జానీమాస్టర్




**రేప్ కేసు నిందితుడిని తీసుకోవడంపై రచ్చ**

మైనర్ బాలికపై అత్యాచారం ఆరోపణలు ఎదుర్కొని గతంలో జైలు జీవితం గడిపిన ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ రీఎంట్రీపై టాలీవుడ్‌లో పెద్ద దుమారం రేగుతోంది. ఆయన ప్రస్తుతం గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ నటిస్తున్న ప్రతిష్ఠాత్మక చిత్రం 'పెద్ది'కి కొరియోగ్రాఫర్‌గా పనిచేస్తుండగా అతడిని చిత్రబృందం నియమించడంపై నెట్టింట తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. మైనర్ బాలికపై లైంగిక దాడికి పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొని, పోక్సో చట్టం కింద అరెస్ట్ అయిన వ్యక్తికి మళ్లీ సినీ పరిశ్రమలో పెద్ద హీరో సినిమాలో పనిచేసే అవకాశం ఎలా ఇస్తారంటూ నెటిజన్లు, సినీ వర్గాలు తీవ్ర స్థాయిలో ప్రశ్నిస్తున్నాయి. సినిమా అనేది సమాజంపై బలంగా ప్రభావం చూపే మాధ్యమం. అటువంటి మాధ్యమంలో మహిళలపై నేరాలు చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొన్న వ్యక్తులను తిరిగి తీసుకోవడం ద్వారా టాలీవుడ్ ఎలాంటి సందేశం ఇవ్వదలుచుకుందని పెద్ది చిత్ర బృందంని పలువురు నిలదీస్తున్నారు. రామ్ చరణ్ వంటి అగ్ర హీరోలతో పాటు మైత్రీ మూవీ మేకర్స్ వంటి అగ్ర నిర్మాణ సంస్థలు నైతిక విలువలను మర్చిపోయి.. వివాదాస్పద వ్యక్తులకు పని కల్పించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నిస్తున్నారు. కేవలం ప్రతిభ ఉందనే కారణంతో తీవ్రమైన నేరారోపణలు ఎదుర్కొన్నవారిని ప్రోత్సహించడం సినీ పరిశ్రమ నైతికతను ప్రశ్నిస్తోందని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. 'పెద్ది' వంటి పాన్ ఇండియా ప్రాజెక్టులో జానీ మాస్టర్‌కు అవకాశం ఇవ్వడం, టాలీవుడ్ పరిశ్రమలో 'మీ టూ' ఉద్యమం స్ఫూర్తిని, మహిళా భద్రత పట్ల ఉన్న నిబద్ధతను నీరుగార్చిందని నెటిజన్లు సోషల్ మీడియా వేదికగా తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు.

# అఖండ-2 కోసం థమన్ మాస్ థీమ్




నందమూరి బాలకృష్ణ హీరోగా, బోయపాటి శ్రీను దర్శకత్వంలో తెరకెక్కుతున్న భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'అఖండ 2: తాండవం' చిత్రంపై భారీ అంచనాలు అంతకంతకు పెరుగుతూ ఉన్నాయి. ఇప్పటికే రిలీజ్ చేసిన టీజర్, గ్లింప్స్ చిత్రంపై భారీ హైప్ క్రియేట్ చేశాయి. ఇప్పటికే థమన్ 'అఖండ' సినిమా మ్యూజిక్‌తో ప్రేక్షకులను మంత్ర ముగ్ధులను చేసి ఇప్పుడు 'అఖండ 2' కోసం మరింత పవర్‌ఫుల్, డివైన్ టోన్ సృష్టిస్తున్నారు. ఈ నేపథ్యంలో పాటలు, సంగీతంపై దృష్టి పెట్టిన తమన్ శ్లోకాలు వల్లించడంలో ఉద్దండులైన వారిని రంగంలోకి దింపుతున్నాడు. ఇప్పటికే ఉత్తరాది నుంచి మిశ్రా బ్రదర్స్ ను తీసుకు రాగా తాజాగా సర్వేపల్లి సిస్టర్స్ ను తెర మీదకు తీసుకు వచ్చాడు. 'అఖండ 2: తాండవం' కోసం థమన్ అందిస్తున్న శక్తిమంతమైన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్‌ను మరింత అద్భుతంగా మార్చేందుకు సర్వేపల్లి సిస్టర్స్ గాత్రాన్ని పాటల కోసం వాడుతున్నట్లు చిత్రబృందం తెలిపింది. ప్రస్తుతం ఈ ఫొటో సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. బాలయ్య ఎంట్రీ సీన్స్ కోసం ప్రత్యేకమైన శివతాండవ రాగాల కలయికతో థమన్ ఒక ఆధ్యాత్మిక మాస్ థీమ్ రూపొందిస్తున్నారు. ఫ్యాన్స్ ఇప్పటికే థమన్ సోషల్ మీడియాలో షేర్ చేసిన చిన్న సౌండ్ స్నిప్ వల్ల ఎగ్జైట్ అవుతున్నారు. బోయపాటి, బాలయ్య కాంబినేషన్ మరోసారి రికార్డులు తిరగరాయ బోతుందన్న నమ్మకం అభిమానుల్లో స్పష్టంగా కనిపిస్తోంది. ప్రస్తుతం సినిమా షూటింగ్ చెన్నై పరిసరాల్లో జరుగుతుండగా, మ్యూజిక్ బ్యాక్‌గ్రౌండ్ వర్క్ సమాంతరంగా సాగుతోంది.

# దర్శకుడు ప్రశాంత్ వర్మతో డీల్ చేసుకోలే : డివివి సంస్థ



దర్శకుడు ప్రశాంత్ వర్మ కు తాము అడ్వాన్స్ ఇవ్వలేదని తెలుపుతూ ప్రముఖ నిర్మాణ సంస్థ డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్ పోస్ట్ పెట్టింది. ఇటీవల వరుస సినిమాలు ప్రకటించిన ప్రశాంత్ వర్మ.. వీటి కోసం కొన్ని నిర్మాణ సంస్థల నుంచి అడ్వాన్స్‌లు తీసుకున్నట్లు సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. ఆ నిర్మాణ సంస్థల జాబితాలో డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్ కూడా ఉండడంతో తాజాగా దీనిపై స్పందిస్తూ పోస్ట్ పెట్టింది. డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థ ఏ ప్రాజెక్ట్ కోసమూ అడ్వాన్స్ ఇవ్వలేదు. మాకు, దర్శకుడికి మధ్య వ్యాపారపరమైన ఒప్పందాలు జరగలేదు. ఏదైనా వార్తను ప్రచారం చేసేముందు అందులో నిజానిజాలు తెలుసుకోవాలని కోరుతున్నాం. ఇలాంటి వార్తలను నమ్మొద్దని విజ్ఞప్తి చేస్తున్నాం అని నోట్ విడుదల చేసింది. తన సినిమాటిక్ యూనివర్స్‌కు సంబంధించి ప్రస్తుతం చాలా స్క్రిప్ట్‌లు సిద్ధమవుతున్నాయని.. తొలి ఫేజ్‌లో ఆరుగురు సూపర్ హీరోల సినిమాలు తీస్తామని గతంలో ప్రశాంత్ వర్మ తెలిపారు. ఇందులో భాగంగా ఇప్పటికే 'మహాకాళీ' , 'అధీర'లను ప్రకటించారు. ప్రశాంత్‌వర్మ సినిమాటిక్ యూనివర్స్ నుంచి ప్రతి ఏడాది ఒక సినిమా విడుదలవుతుందని ఆయన తెలిపారు.

# వేడుకగా నారా రోహిత్ వివాహం

**హాజరైన నారా చంద్రబాబు దంపతులు**



టాలీవుడ్ యంగ్ హీరో నారా రోహిత్ ఓ ఇంటి వాడయ్యాడు. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య అతిరథ మహారథుల సమక్షంలో ప్రేయసి శిరీష మేడలో మూడు ముళ్ళు వేసాడు నారా రోహిత్. గతేడాది అక్టోబర్ లో నారా రోహిత్- శిరీష్ ల నిశ్చితార్థం జరిగింది. సరిగ్గా ఏడాది తర్వాత ఇప్పుడు పెళ్లి బంధంతో ఒక్కటి అయ్యారు. శిరీషా స్వస్థలం పల్నాడు జిల్లా రెంటచింతల. ఆస్ట్రేలియాలో ఉన్నత విద్యని అభ్యసించిన శిరీష నటన పై మక్కువతో టాలీవుడ్ లో అడుగుపెట్టింది. నారా రోహిత్ ప్రధాన పాత్రలో నటించిన ప్రతినిధి-2 సినిమాలో రోహిత్ ప్రియురాలిగా నటించింది. అదే సమయంలో వీరిద్దరూ ప్రేమలో పడ్డారు. అదే విషయాన్ని ఇంటి సభ్యులకు చెప్పారు. వారి అంగీకారంతో ఇప్పుడు వైవాహిక జీవితంలోకి అడుగుపెట్టారు. కాగా ఈ వేడుకకు అటు రాజకీయ, సినీ ప్రముఖులు హాజర్యయారు. రోహిత్ వివాహ వేడుకకు ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆయన సతీమణి భువనేశ్వరి దగ్గరుండి అన్ని కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే నారాలోకేష్ దంపతులు, నందమూరి బాలకృష్ణ దంపతులు నూతన జంటను ఆశీర్వదించారు. యంగ్ హీరోలు మంచు మనోజ్, బెల్లంకొండ శ్రీనివాస, శ్రీ విష్ణు ఈ వేడుకకు హాజరయి రోహిత్ దంపతులకు విషెష్ తెలిపారు. వీరితో పాటు తెలుగుదేశం పార్టీకి చెందిన పలువురు ఎమ్మెల్యేలు, ఎంపీలు ఈ వేడకలో పాల్గొని వధూవరులను దీవించారు.

# వివాహబంధంలోకి అడుగిడిన అభిషన్ జీవింత్

'టూరిస్ట్ ఫ్యామిలీ' చిత్రంతో దర్శకుడిగా తొలి అడుగులోనే బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్న అభిషన్ జీవింత్ . తాజాగా వివాహ బంధంలోకి అడుగుపెట్టారు. శుక్రవారం ఉదయం తన ప్రియురాలు అక్కీలతో కలిసి ఏడడగులు వేశాడు. 'టూరిస్ట్ ఫ్యామిలీ' ప్రీ-రిలీజ్ వేడుకలో అభిషన్ తన ప్రియురాలు అక్కీలపై ప్రేమను వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. అక్టోబర్ 31న నన్ను పెళ్లి చేసుకుంటావా? అంటూ ప్రపోజ్ చేసి అందరిని షాక్‌కి గురిచేశాడు. అయితే చెప్పిన డేట్ ప్రకారమే నేడు అక్కీలను వివాహం చేసుకున్నాడు అభిషన్. ఈ జంటకి పలువురు సినీ ప్రముఖులు, అభిమానులు సోషల్ మీడియా ద్వారా శుభాకాంక్షలు తెలుపుతున్నారు. మరోవైపు ఈ యువ దర్శకుడికి 'టూరిస్ట్ ఫ్యామిలీ' చిత్ర నిర్మాత మాగేశ్ రాజ్ పాసిలియన్ ఒక అద్భుతమైన బహుమతి ఇచ్చారు. తమ తొలి చిత్రానికి మెగా విజయాన్ని అందించినందుకు కృతజ్ఞతగా ఆయన అభిషన్‌కు లగ్జరీ బీఎండబ్ల్యూ కారును వెడ్డింగ్ గిఫ్ట్‌గా అందించారు. దర్శకుడిగా మెప్పించిన అభిషన్ ఇప్పుడు నటుడిగా మెప్పించేందుకు సిద్ధమవుతున్నారు. మలయాళ నటి అనస్వర రాజన్‌తో కలిసి హీరోగా నటిస్తున్న తన తదుపరి చిత్రం షూటింగ్ కూడా పూర్తయింది. రజనీకాంత్ కుమార్తె సౌందర్య రజనీకాంత్ నిర్మాణ సంస్థ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది.



ÓáPrinted, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 8333068787